

జోడు రమేష్ కుమార్
చీఫ్ బ్యూరో
+91 99592 92159

KADILIMCHE VAARTHA Telugu daily

# కదిలించే వార్త

తెలుగు దినపత్రిక


TV6 NATIONAL NEWS CHANNEL

సంపుటి : 05 సంచిక : 335 పేజిలు : 08, వెల రూ. 5రూ/ శుక్రవారం - 09 - మే - 2025

Ananthapuramu. Vijayawada. Tirupati. Visakhapatnam. tadepalligudem. Guntur. Kurnool. Nellore. Srikakulam. Rajamahendravaram. Kadapa. Ongole. Chittoor. Hyderabad. mahabubnagar. Warangal. Khammam. Nalgonda. Nizamaba


## ఆపరేషన్ సిందూర్" పై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రశంసలు

- ఆపరేషన్ కచ్చితత్వం ఊహాకందనిదని, అత్యంత ప్రశంసనీయమని వ్యాఖ్య
- తొమ్మిది ఉగ్రవాద శిబిరాలు ధ్వంసం, పలువురు ఉగ్రవాదులు హతం
- అమాయకులకు హాని కలగకుండా, తక్కువ నష్టంతో ఆపరేషన్ పూర్తి



2లో

## పాకిస్థాన్‌కు భారత్ షాక్ మీద షాక్



2

- పాక్ మీడియా కంటెంట్‌పై భారత్ నిషేధం
- ఓటీటీల్లో పాక్ సిరీస్‌లు బంద్
- జాతీయ భద్రతే ముఖ్యమన్న కేంద్రం
- పాక్ వెబ్ సిరీస్‌లపై నిషేధం
- భారత్‌లో పాక్ కంటెంట్‌పై వేటు

## కూటమి ప్రభుత్వంలో తొలి అంతర్జాతీయ సంస్థ

### ఎల్‌జీ కంపెనీకి లోకేశ్? శంకుస్థాపన



2

- కూటమి ప్రభుత్వంలో తొలి అంతర్జాతీయ కంపెనీ నిర్మాణానికి శంకుస్థాపన
- శ్రీసిటీలో ఎల్‌జీ కంపెనీ నిర్మాణానికి భూమిపూజ

అమరావతి : కూటమి ప్రభుత్వంలో తొలి అంతర్జాతీయ కంపెనీ నిర్మాణానికి అడుగుపడింది. తిరుపతి సమీపంలోని శ్రీ సిటీలో ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ సంస్థ ఏర్పాటు కోసం మంత్రి నారా లోకేశ్ భూమి పూజ చేశారు. 5 వేల కోట్ల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేయబోయే ఈ కంపెనీ వల్ల ఆంధ్రప్రదేశ్ గ్లోబల్ ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌గా అవతరిస్తుందని అన్నారు.

## రాసిపెట్టుకోండి... ఎవరినీ వదలం... మామూలుగా ఉండదు




- వైసీపీ కార్యకర్తలను వేధిస్తున్న పోలీసు అధికారులను వదిలిపెట్టబోమన్న జగన్
- పోలీసు అధికారుల పేర్లు రాసుకోవాలని పార్టీ శ్రేణులకు సూచన
- జగన్ 2.0లో కార్యకర్తలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తానని హామీ

అమరావతి వైసీపీ కార్యకర్తలను ఇబ్బందులకు గురిచేస్తున్న ఏ ఒక్కరినీ వదిలిపెట్టబోమని, అలాంటి పోలీసు అధికారుల పేర్లు రాసుకోవాలని పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీవ్ర స్వరంతో హెచ్చరించారు. పార్టీ కార్యకర్తలకు అండగా నిలుస్తానని, 'జగన్ 2.0'లో వారికి అత్యంత ప్రాధాన్యత కల్పిస్తానని ఆయన భరోసా ఇచ్చారు. వైసీపీ కేంద్ర కార్యాలయంలో అన్నమయ్య జిల్లా రాజంపేట మున్సిపాలిటీ, చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గం రామకుప్పం మండలం, శ్రీ సత్యసాయి జిల్లా మిగతా..2లో

## ఎల్జీ పరిశ్రమ రాకపె సీఎం స్పందన ఇదీ

- ఏపీకి ఎల్జీ నూతన ఉపకరణాల తయారీ కేంద్రం రావడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆనందం వ్యక్తం చేశారు.
- ఏపీకి ఎల్జీ రాకపై సోషల్ మీడియా వేదికగా స్పందించారు సీఎం.
- ఎల్జీ రాకతో ఏపీ అంతర్జాతీయ గ్లోబల్ హబ్‌గా మారబోతోందని
- 'ఆంధ్రప్రదేశ్‌లో ఎల్జీ నూతన ఉపకరణాల తయారీ కేంద్రం ఏర్పాటు ఎంతో ఆనందాన్ని ఇచ్చింది.



వివరాలు 2లో..





అమరావతి, మే 8: రాష్ట్రంలోని తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం శ్రీ సిటీలో ఎల్జీ ఎలక్ట్రానిక్స్ కంపెనీ ఏర్పాటుకు మంత్రి నారా లోకేష్ ఈరోజు (బుధవారం) భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎల్జీ ఎలక్ట్రానిక్స్ కంపెనీ ఏపీకి రావడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కంపెనీ ఏర్పాటుతో ఎన్నో ఉద్యోగావకాశాలు రానున్నాయని అన్నారు. ఎల్జీ రాకతో ఏపీ అంతర్జాతీయ గ్లోబల్ హబ్‌గా మారబోతోందని సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా సీఎం చంద్రబాబు పోస్టు చేశారు.

## ప్రభుత్వ పథకాలకు క్యాచీ పేర్లు ఉప ముఖ్యమంత్రి పవన్?

- ప్రజల్లో ధైర్యం నింపేలా కేంద్రం వ్యవహరించిందని మంత్రులు అభిప్రాయపడ్డారు.
- ప్రభుత్వ పథకాలకు క్యాచీగా ఉండే పేర్లు పెట్టాలని సూచించిన పవన్ కల్యాణ్
- ఉగ్రమూకలపై దాడికి సిందూర్ పేరు బాగుందని అభిప్రాయపడిన మంత్రివర్గం
- ప్రభుత్వ పథకాలకు క్యాచీగా ఉండే పేర్లు పెట్టాలని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సూచించారు.



2

అమరావతి : పహల్గాం ఉగ్రదాడికి ప్రతిచర్యగా భారతదేశం నిర్వహించిన ఆపరేషన్ సిందూర్‌ను రాష్ట్ర మంత్రివర్గం స్వాగతించింది. శత్రుదేశానికి, ఉగ్రమూకలకు ప్రధాని మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం గట్టి సమాధానం ఇచ్చిందని కొనియాడింది. ప్రజల్లో ధైర్యం నింపే చర్యలు తీసుకున్నారంటూ ఈ మేర కేంద్ర ప్రభుత్వానికి, భారత సైన్యానికి ధన్యవాదాలు తెలుపుతూ చేసిన తీర్మానానికి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ప్రభుత్వ పథకాలకు క్యాచీగా ఉండే పేర్లు పెట్టాలని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సూచించారు. భర్తని కళ్లెదుటే చంపి భార్య నుదుటి కుంకుమ చెరిపివేసిన ఘటన ఆధారంగా ఉగ్రమూకలపై దాడికి సిందూర్ పేరు పెట్టడం బాగుందని మంత్రివర్గం అభిప్రాయపడింది. ఆపరేషన్ సిందూర్ నిర్వహణపై ప్రధాని మోదీకి, భారత సైన్యానికి రాష్ట్ర మంత్రివర్గం కృతజ్ఞతలు తెలిపింది. ప్రజల్లో ధైర్యం నింపేలా కేంద్రం వ్యవహరించిందని మంత్రులు అభిప్రాయపడ్డారు.

## బెంగళూరు, చెన్నై, ఢిల్లీ పరిస్థితి హైదరాబాద్‌కు రావొద్దనే హైడ్రా తీసుకు వచ్చాం



2

- సికింద్రాబాద్ బుద్ధభవన్‌లో 'హైడ్రా' పోలీస్ స్టేషన్ ప్రారంభం
- ఇతర మెట్రో నగరాల సమస్యలు హైదరాబాద్‌కు రాకుండా చూడటమే లక్ష్యమన్న రేవంత్
- చెరువులు, నాలాల ఆక్రమణల నియంత్రణకు 'హైడ్రా' ఏర్పాటు
- ప్రభుత్వ, ప్రజా ఆస్తుల పరిరక్షణే 'హైడ్రా' ఉద్దేశం

హైదరాబాద్ : హైదరాబాద్ నగరం దేశంలోని ఇతర మహానగరాలు ఎదుర్కొంటున్న తీవ్ర సమస్యల బారిన పడకుండా చూడటమే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ దిశగా పటిష్ట చర్యలు చేపట్టేందుకే 'హైడ్రా'ను ఏర్పాటు

## హైడ్రా అంటే కొందరికి కడుపు మంట

### హైడ్రా అనేది పేదల ఇళ్లు కూల్చడానికి కాదని..

- హైడ్రా తొమ్మిదిన్నర నెలల్లో ప్రజలకు మరింత చేరువైందని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ వెల్లడించారు.
- ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపల్, పోలీస్ శాఖకు సంబంధించిన అధికారాలు..
- హైడ్రా పోలీస్ స్టేషన్ ద్వారా కల్పించారన్నారు. వివిధ సందర్భాల్లో ఈ అధికారాలు తమకు ఉపయోగపడతాయని తెలిపారు.





వివరాలు 2లో..

హైదరాబాద్, మే 08: హైడ్రా అంటే కొందరికి కడుపు మంట అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. అందుకే హైడ్రాపై కొందరు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. హైడ్రా అనేది పేదల ఇళ్లు కూల్చడానికి కాదని.. ఆక్రణదారులను అడ్డుకోవడానికేనని ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. గురువారం హైదరాబాద్‌లోని బుద్ధ భవన్‌లో తొలి హైడ్రా పోలీస్‌స్టేషన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..

## పాకిస్తాన్‌కి ఇండియన్ ఆర్మీ సరైన గుణపాఠం చెప్పింది



2

- భారత సైన్యానికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రశంసలు కురిపించారు.
- పాకిస్తాన్‌కు ఇండియన్ ఆర్మీ సరైన గుణపాఠం చెప్పారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.
- తాజాగా తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆపరేషన్ సిందూర్‌పై స్పందించారు.

# పాకిస్థాన్‌కు భారత్ షాక్ మీద షాక్

ఢిల్లీ: దేశ భద్రత దృష్ట్యా భారత ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. పాకిస్థాన్‌లో రూపొందిన మీడియా ప్రసారాలపై భారత్‌లో నిషేధం విధిస్తూ కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ ఒక ప్రకటన విడుదల చేసింది. జాతీయ భద్రతకు ప్రాధాన్యతనిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. ఓటీటీ వేదికలతో పాటు, ఇతర డిజిటల్ మీడియా మాధ్యమాల్లో ప్రసారమయ్యే పాకిస్థానీ వెబ్‌సిరీస్‌లు, సినిమా పాటలు, పాడ్‌కాస్ట్‌ల వంటి కంటెంట్‌ను తక్షణమే నిలిపివేయాలని కేంద్రం తన ఆదేశాల్లో పేర్కొంది. ఈ నిషేధాజ్ఞలు వెంటనే అమల్లోకి వస్తాయని, సంబంధిత వేదికలు దీన్ని కచ్చితంగా పాటించాలని సూచించింది. ఇకపై భారతీయ ప్రేక్షకులు పాకిస్థానీ కంటెంట్‌ను అధికారికంగా వీక్షించే వీలుండదు.

## ఆపరేషన్ సిందూర్” పై రక్షణ
# మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రశంసలు

ఢిల్లీ: భారత రక్షణ దళాలు నిర్వహించిన ‘ఆపరేషన్ సిందూర్’ విజయవంతం కావడం పట్ల కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ ఆపరేషన్ నిర్వహించిన తీరు, దాని కచ్చితత్వం ఊహకందనిదని, ఇది అత్యంత ప్రశంసనీయమైన విజయమని ఆయన కొనియాడారు. మన సైన్యం చూపిన ధైర్యసాహసాలకు వారిని అభినందిస్తున్నానని ఆయన అన్నారు. ‘ఆపరేషన్ సిందూర్’ గురించి రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ, “ఆపరేషన్ సిందూర్ అత్యంత కచ్చితత్వంతో నిర్వహించబడింది, ఇది ఊహకు కూడా అందని విషయం, చాలా ప్రశంసించదగినది” అని పేర్కొన్నారు. ఈ కీలకమైన ఆపరేషన్‌లో భాగంగా తొమ్మిది ఉగ్రవాద శిబిరాలను విజయవంతంగా ధ్వంసం చేసినట్లు వెల్లడించారు. అంతేకాకుండా, ఈ చర్యలో పెద్ద సంఖ్యలో ఉగ్రవాదులు హతమైనట్లు మంత్రి తెలిపారు. ఈ ఆపరేషన్ యొక్క విశిష్టతను వివరిస్తూ, ఏ ఒక్క అమాయకుడికీ ఎలాంటి హాని కలగకుండా, అత్యంత కనిష్ట స్థాయిలో అనుబంధ నష్టంతో దీనిని పూర్తి చేయడం జరిగిందని రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు. ఇటువంటి సంక్లిష్టమైన ఆపరేషన్లను అతి తక్కువ నష్టంతో పూర్తి చేయడం భారత దళాల సామర్థ్యానికి, వ్యూహాత్మక నైపుణ్యానికి నిదర్శనమని ఆయన అన్నారు. భద్రతా దళాల అంకితభావం, సాహసోపేతమైన చర్యల వల్లే ఇది సాధ్యమైందని తెలిపారు.

## ప్రభుత్వ పథకాలకు క్యాచీ పేర్లు
# – ఉప ముఖ్యమంత్రి పవన్?

ఆపరేషన్ సిందూర్?పై ధన్యవాదాల తీర్మానానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. ఆపరేషన్ సిందూర్ తదనంతర పరిణామాలు దృష్ట్యా విశాఖతో పాటు ఇతర తీర ప్రాంతాల్లో పూర్తి అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి సూచించారు. అమరావతి సచివాలయంలో మంత్రివర్గ సమావేశం ముగిసిన అనంతరం పలు తాజా పరిణామాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రులతో చర్చించారు. పేదలకు శాశ్వత ఇంటి హక్కు కల్పించేలా: మంగళగిరి నియోజకవర్గంలో నిర్వహించిన మన ఇల్లు - మన లోకేశ్ కార్యక్రమంపై మంత్రివర్గంలో చర్చ జరిగింది. పేదలకు శాశ్వత ఇంటి హక్కు కల్పించేలా రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలని సీఎం చంద్రబాబు సూచించారు. ఎప్పటి నుంచో స్థిర నివాసం ఏర్పాటు చేసుకున్న పేదలకు మంగళగిరి తరహాలో ఆస్తి హక్కు కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ముఖ్యమైన కార్యక్రమాల్లో తలెత్తుతున్న ప్రోటోకాల్ ఇబ్బందులుపై కూడా చర్చించారు. జాగ్రత్తగా చూసుకోవాలి: అధికారిక కార్యక్రమాల్లో మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలకు ప్రోటోకాల్ సమస్య తలెత్తకుండా చూసుకోవాలని సీఎం చంద్రబాబు తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటనల్లో సైతం మంత్రులకు తగినంత ప్రోటోకాల్ కల్పించకపోవటంపై అమాత్యుల్లో చర్చ జరిగింది. పోలవరం-బనకచర్ల అనుసంధానంపై మంత్రివర్గంలో సుదీర్ఘ చర్చ జరిగింది. జలహారతి కార్పొరేషన్ కింద ప్రాజెక్టును ప్రాధాన్యాంశంగా తీసుకుని త్వరితగతిన పూర్తి చేద్దామని సీఎం మంత్రులకు స్పష్టం చేశారు.

# హైడ్రా అంటే కొందరికి కడుపు మంట

చెరువులను ఆక్రమించిన వారు ఎంత పెద్దవారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఎవరేమనుకున్నా కూల్చివేతల విషయంలో మాత్రం హైడ్రా వెనక్కి తగ్గేది లేదని తెలిపారు. వర్షం వస్తే చెన్నై, ముంబై మహానగరాల పరిస్థితి ఏంటో చూస్తున్నామని ఆయన సోదాహరణగా వివరించారు. కాలుష్యంతో ఢిల్లీ విలవిల్లాడుతోంది.. ఈ పరిస్థితికి మానవ తప్పిదాలే కారణమని ఆయన పేర్కొన్నారు. మన పూర్వీకులు ఇచ్చిన చెరువులను కాపాడుకోవాలని ఈ సందర్భంగా ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. చెరువులు కనుమరుగైతే మన మనుగడ ఉండదని ఆందోళన వ్యక్తం చేశారు. 450 ఏళ్ల చరిత్ర ఉన్న హైదరాబాద్‌ను కాపాడుకునేందుకు.. హైడ్రా ఉపయోగపడుతుందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు. మంచి పరిపాలన అందించేందుకు గడిచిన 76 ఏళ్లలో.. రాజ్యాంగాన్ని 100 సార్లకుపైగా సవరించుకున్నామని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ గుర్తు చేశారు. నగరాభివృద్ధి కోసం గత సీఎంలు ఎన్నో చట్టాలు చేశారన్నారు. 1908లో హైదరాబాద్‌లో వచ్చిన వరదలు చూసి.. అప్పటి నిజాం నవాబు కన్నీరు సైతం పెట్టుకున్నారని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. అనంతరం హైడ్రా పోలీస్ స్టేషన్‌ను సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా హైడ్రా వెబ్‌సైట్‌ను ఆయన ప్రారంభించారు. అలాగే 122 హైడ్రా వాహనాలను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ.. హైడ్రా తొమ్మిదిన్నర నెలల్లో ప్రజలకు మరింత చేరువైందన్నారు. ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపల్, పోలీస్ శాఖకు సంబంధించిన అధికారాలు.. హైడ్రా పోలీస్ స్టేషన్ ద్వారా కల్పించారన్నారు. వివిధ సందర్భాల్లో ఈ అధికారాలు తమకు ఉపయోగపడతాయని తెలిపారు. సీఎం ఏ ఉద్దేశ్యంతో హైడ్రాను ప్రారంభించారో.. అదే ఉద్దేశ్యంతో ఈ సంస్థ పని చేస్తుందని వివరించారు. సామాజిక బాధ్యతతో హైడ్రా ముందుకు వెళ్తుందని చెప్పారు. అసెస్ట్ ప్రొటెక్షన్ మాత్రమే కాకుండా.. డిజాస్టర్ రెస్పాండ్స్ కూడా సరైన అధికారులతో హైడ్రా పని చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. సాంకేతిక పరిజ్ఞానం కూడా పెద్ద ఎత్తులో వాడుతూ ఎఫ్‌టీఎల్ పరిధి గుర్తిస్తున్నామన్నారు. హైడ్రా పోలీస్ స్టేషన్ ఏర్పాటు ద్వారా ల్యాండ్ గ్రేబింగ్, చీటింగ్, ఫోర్జరీ చేసే వారిపై చర్యలు తీసుకోనే అవకాశం దక్కిందన్నారు. ప్రజల ఆకాంక్ష మేరకు హైడ్రా ఇలాగే ముందుకు వెళ్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. హైడ్రా పోలీస్ స్టేషన్ ప్రారంబోత్సవ కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, జీహెచ్‌ఎంసీ మేయర్ జి. విజయలక్ష్మీతోపాటు పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## పాకిస్తాన్‌కి ఇండియన్ ఆర్మీ సరైన గుణపాఠం చెప్పింది

సూర్యాపేట : జమ్మూకశ్మీర్‌లో ఇటీవల భారత పర్యాటకులపై పాకిస్తాన్ ఉగ్రమూకలు దాడులు చేశారు. ఈ దాడిలో 26 మంది అన్యాయంగా చనిపోయారు. ఈ ఘటనను ప్రపంచవ్యాప్తంగా ఖండించారు. పాకిస్తాన్ చర్యలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమయంలోనే పాకిస్తాన్‌కు ధీటైన సమాధానం చెబుతామని ప్రధానమంత్రి నరేంద్‌మోదీ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు.చెప్పినట్లుగానే పాకిస్తాన్ ఉగ్రస్థావరాలపై ఇండియన్ ఆర్మీ ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. ఆపరేషన్ సిందూర్‌పై ప్రతిఒక్కరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో భారత బలగాలపై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. తాజాగా తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆపరేషన్ సిందూర్‌పై స్పందించారు. భారత త్రివిధ దళాలు ఆపరేషన్ సింధూర్ పాకిస్థాన్, ఆక్రమిత కశ్మీర్‌లోని తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై చేసిన దాడులు విజయవంతంగా పూర్తి చేసిందని అన్నారు. భారత సైన్యం సమర్ధవంతంగా శత్రువుల మీద దాడి చేసి భారత సైన్య లక్ష్యాలను పూర్తి చేసి పాకిస్తాన్‌కి సరైన గుణపాఠం చెప్పిందని అన్నారు. మాజీ సైనికుడిగా భారత్ సైన్యానికి మంత్రి ఉత్తమ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భారతసైన్యంపై ప్రశంసలు కురింపించారు. ఇవాళ(గురువారం)కోదాడ పట్టణంలో వెంకటేశ్వర మల్టీస్పెషాలిటీ హాస్పిటల్‌ను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మీడియాతో మాట్లాడారు. పట్టణంలో మెరుగైన వైద్యం సేవలు అందించాలని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. కాగా.. ఆపరేషన్ సిందూర్ విజయవంతం అవడంతో ఈరోజు(మే8) సాయంత్రం 6 గంటలకు ర్యాలీ నిర్వహించాలని భారత సైన్యానికి సంఘీభావంగా సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. సెక్రటేరియట్ నుంచి నెక్లెస్ రోడ్ వరకు ర్యాలీ చేపట్టనున్నారు. ఈ ర్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, ఇతర నేతలు పాల్గొననున్నారు. అయితే, ఆర్మీ సంఘీభావ ర్యాలీ భద్రతపై పోలీసులు సమీక్ష సమావేశం నిర్వహించారు. భద్రతను అడిషనల్ సీపీ విక్రమ్ సింగ్ మాన్ పర్యవేక్షిస్తున్నారు. సెక్రటేరియట్ నుంచి ఇందిరా గాంధీ విగ్రహం వరకు సంఘీభావ ర్యాలీ చేయనున్నారు. ఈ ర్యాలీలో సీఎం రేవంత్ రెడ్డి మంత్రులు, అధికారులు, పోలీసులు పాల్గొననున్నారు. సంఘీభావ ర్యాలీలో యువత పెద్ద ఎత్తున హాజరుకావాలని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు.

# ఎల్జీ పరిశ్రమ రాకపై సీఎం స్పందన ఇదీ




‘ఆంధ్రప్రదేశ్‌లో ఎల్జీ నూతన ఉపకరణాల తయారీ కేంద్రం ఏర్పాటు ఎంతో ఆనందాన్ని ఇచ్చింది. రూ.5800 కోట్ల పెట్టుబడి 2500పైగా ప్రత్యక్ష, పరోక్షంగా ఉద్యోగాలు శ్రీ సిటీలో రానున్నాయి. ఎల్జీ గ్లోబల్ దాని అనుబంధ సంస్థలు ఏపీని అంతర్జాతీయ తయారీ హబ్‌గా రూపొందిస్తున్నాయి. రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక కమిటీ తరపున నూటికి నూరు శాతం ప్రోత్సాహకం అందుకుంటూ రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధిలో నూతన అధ్యాయాన్ని లిఖించనుంది’ అంటూ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు.

### ఇండియా డ్రోన్ అటాక్స్.. లబోదిబోమంటూ పాక్ ప్రెస్ మీట్

కాగా.. తిరుపతిలో శ్రీసిటీలో మంత్రి లోకేష్ చేతుల మీదుగా ఎల్జీ పరిశ్రమకు భూమి పూజ జరిగింది. ప్రధాన యూనిట్‌తో పాటు రూ.839 కోట్ల వ్యయంతో మరో ఐదు అనుబంధ యూనిట్లను కూడా ఏర్పాటు చేయనున్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా రాబోయే ఆరేళ్లలో వివిధ దశల్లో సుమారు రూ.5001 కోట్ల పెట్టుబడులు పెట్టాలని, దాని ద్వారా 2000 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగ అవకాశాలు ఇవ్వాలని ఎల్జీ సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ యూనిట్లలో ప్రధానంగా ఫ్రిజ్‌లు, వాషింగ్ మెషీన్లు, ఎయిర్ కండిషనర్‌లతో పాటు ఇతర అత్యాధునిక ఎలక్ట్రానిక్ పరికరాలను ఉత్పత్తి చేయనుంది ఎల్జీ. భూమి పూజ అనంతరం మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. రూ.5,000 కోట్లతో ఏర్పాటు చేస్తున్న ఎల్జీ పరిశ్రమ.. ఏపీకి మరిన్ని పెట్టుబడులు పెట్టే నమ్మకాన్ని తెచ్చిందన్నారు. ఏపీ ఆర్థిక చరిత్రలో ఇది నిలిచిపోయే అంశమన్నారు. ఎల్జీ తమ సిస్టర్ సంస్థలను కూడా ఏర్పాటు చేసి ఏపీలో ఎల్జీ సిటీ ఏర్పడేలా చేయాలని ఆకాంక్షించారు. తిరుపతిలో అంతర్జాతీయ విమానయానం పెరిగేలా చేస్తామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంకటేశ్వర్, ఎమ్మెల్యేలు ఆదిమూలం, సుధీర్ రెడ్డి, గాలి భాను ప్రకాష్, థామస్ తదితరులు పాల్గొన్నారు.

# రాసి పెట్టుకోండి... ఎవరినీ వదలం... మామూలుగా ఉండదు

మొదటి పేజి తరువాయి

మడకశిర మున్సిపాలిటీ, పెనుకొండ నియోజకవర్గం రొద్దం మండలానికి చెందిన ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, మున్సిపల్ చైర్‌పర్సన్లు, వైస్ చైర్‌పర్సన్లు, కౌన్సిలర్లు, ఎంపీటీసీలతో పాటు ఆయా జిల్లాల ముఖ్య నేతలతో జగన్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ... కేవలం వైసీపీని ప్రేమించినందుకు, అభిమానించినందుకు కార్యకర్తలు అనేక బాధలు పడుతున్నారని, వారి ఆవేదనను తాను చూస్తున్నానని అన్నారు. “మీ బాధలు చూస్తున్నాను. హామీ ఇస్తున్నాను. ఎవ్వరినీ వదలం. ఎక్కడున్నా సరే, కార్యకర్తల్ని ఇబ్బంది పెడుతున్న పోలీసు అధికారుల పేర్లు రాసుకోండి. అధికారంలోకి వచ్చాక వారిని చట్టం ముందు నిలబెడదాం” అని జగన్ స్పష్టం చేశారు. ప్రస్తుతం చంద్రబాబు, కొందరు పోలీసులు దుర్మార్గాలకు పాల్పడుతున్నారని, వారు ఏదైతే విత్తనం వేస్తున్నారో, రేపు అదే మొలకెత్తుతుందని జగన్ వ్యాఖ్యానించారు. “ఈరోజు దౌర్జన్యాలు చేస్తున్న అధికారులు, పోలీసులు ఆనాడు ఎక్కడున్నా, రిటైరైనా, సప్త సముద్రాల అవతల ఉన్నా వదిలిపెట్టే ప్రసక్తే లేదు. అది మామూలుగా




ఉండదు” అని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. రాష్ట్రంలో నిరంకుశ పాలన సాగుతోందని, ప్రశ్నించకూడదనే ఉద్దేశంతో తప్పుడు కేసులు పెడుతున్నారని, తప్పుడు సాక్ష్యాలు సృష్టిస్తున్నారని జగన్ ఆరోపించారు. సంబంధం లేని వారిని కూడా కేసుల్లో ఇరికిస్తున్నారని, గతంలో ఇటువంటి రాజకీయాలు ఎప్పుడూ చూడలేదని ఆయన పేర్కొన్నారు. చంద్రబాబు ప్రజల్లో చులకన అయ్యారని, ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడంతో ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందని జగన్ విమర్శించారు. ఈ వ్యతిరేకత నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకే, ఎవరూ ప్రశ్నించకుండా ఉండేందుకు రాష్ట్రంలో భయానక వాతావరణం సృష్టిస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. ఎక్కడ ఏ సమస్య వచ్చినా, ప్రజల్లో వ్యతిరేకత కనిపించినా వెంటనే ప్రభుత్వం డైవర్షన్ రాజకీయాలకు పాల్పడుతోందని, ఒకరోజు తిరుపతి లడ్డూ వివాదం, మరోరోజు సినీ నటి కేసు అంటూ ప్రజల దృష్టిని పక్కదారి పట్టిస్తున్నారని జగన్ ఆరోపించారు. ప్రజల్లోకి వెళ్లే ధైర్యం టీడీపీ వారికి లేదని, ప్రజలు అడిగే ప్రశ్నలకు చంద్రబాబు సమాధానం చెప్పలేని స్థితిలో ఉన్నారని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసం చేయడంతో, పిల్లలు తమ రూ.15 వేలు, రైతులు రూ.26 వేలు, అవ్వలు రూ.48 వేలు, యువత రూ.36 వేలు ఏమయ్యాయని నిలదీస్తున్నారని, దీనికి సమాధానం చెప్పలేని దుస్థితిలో టీడీపీ ఉందని జగన్ ఎద్దేవా చేశారు. రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలను చంద్రబాబు ప్రభుత్వం నాశనం చేసి, నిర్వీర్యం చేసిందని ఆయన తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.

# కూటమి ప్రభుత్వంలో తొలి అంతర్జాతీయ సంస్థ

మొదటి పేజి తరువాయి

ఎల్‌జీ యూనిట్‌కు అన్ని విధాలుగా అండగా ఉంటామని చెప్పారు. రాష్ట్రాన్ని ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల తయారీ కేంద్రంగా మార్చేందుకు బాటలు వేస్తున్నామని మంత్రి నారా లోకేశ్ అన్నారు. రెండు రోజుల తిరుపతి జిల్లా పర్యటనలో భాగంగా సత్యవేడు నియోజకవర్గంలోని శ్రీసిటీలో అంతర్జాతీయస్థాయి గృహోపకరణాల తయారీ సంస్థ ఎల్?జీ ఎలక్ట్రానిక్స్ భూమిపూజ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఎల్?జీ పరిశ్రమ నిర్మాణాలకు శంకుస్థాపన మాత్రమే కాదని, రాష్ట్ర భవిష్యత్తు కోసం కొత్త పునాదులు వేస్తున్నామని లోకేశ్ తెలిపారు. రాష్ట్రంతోపాటు భారతదేశ పారిశ్రామిక వృద్ధి, సాంకేతిక పురోగతిలో ఈ కార్యక్రమం ఒక మైలురాయి అన్నారు. రూ.5 వేల కోట్ల వ్యయంతో ఏర్పాటు: 5 వేల కోట్ల రూపాయలకు పైగా పెట్టుబడితో ఎల్?జీ ఎలక్ట్రానిక్స్ ప్రపంచ స్థాయి తయారీ యూనిట్‌ను తీసుకురావడమే గాక, రాష్ట్రాన్ని పెట్టుబడుల గమ్యస్థానంగా మార్చడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. మేడ్ ఇన్ ఆంధ్ర నుంచి మేడ్ ఫర్ ది వరల్డ్ వరకు తమ జైత్రయాత్ర కొనసాగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల్లో ప్రధానమైనదిగా ఎల్?జీ యూనిట్ నిలుస్తుందన్నారు. పారిశ్రామిక రంగంలో వేగం, బలమైన మౌలిక సదుపాయాలు ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుపై సీఎం నిబద్ధతకు ఇది అద్దం పడుతోందన్నారు. తాము సులభతరమైన వ్యాపారానికి హామీ ఇవ్వడమేగాక స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలను అనుసరిస్తున్నామని ఆయన తెలిపారు. భారత ఎలక్ట్రానిక్




పవర్‌హౌస్‌గా ఏపీ: స్మార్ట్ ఫ్యాక్టరీ, స్మార్ట్ రాష్ట్రం, స్మార్ట్ దేశ సరికొత్త ప్రయాణం ప్రారంభమైందన్నారు. తాము కేవలం పరిశ్రమల నిర్మించడం లేదని, రాష్ట్ర భవిష్యత్తును నిర్మిస్తున్నామన్నారు. ఎల్?జీ ప్రధాన యూనిట్ దాదాపు 1,500 ప్రత్యక్ష ఉద్యోగాలను కల్పిస్తుందన్నారు. ఎల్?జీ కీలక భాగస్వాములైన ఎకోరియా, కురోడా ఎలక్ట్రిక్, హేంగ్ సంగ్ ఇండియా, క్యుంగ్‌సంగ్ ప్రెసిషన్ అండ్ టేసంగ్ ఎలక్ట్రానిక్స్ రాష్ట్ర పురోగతికి దోహదపడతాయన్నారు. ఎలక్ట్రానిక్స్ తయారీకి ప్రపంచస్థాయి కేంద్రంగా రాష్ట్రాన్ని మార్చాలనే తమ సంకల్పానికి ఎల్?జీ సంస్థ ఊతమిస్తోందని, శ్రీ సిటీ పారిశ్రామిక అభివృద్ధికి దిక్సూచిగా మారిందన్నారు. ఇలాంటి ప్రాజెక్టులతో తాము రాష్ట్ర భవిష్యత్తును నిర్మించడమే కాకుండా, స్మార్ట్ ఉద్యోగాలను సృష్టిస్తున్నామన్నారు. ఎల్?జీ ఎలక్ట్రానిక్స్?కు ధన్యవాదాలు: ఆంధ్రప్రదేశ్ ఆర్థిక చరిత్రలో ఒక సరికొత్త అధ్యాయాన్ని లిఖిస్తున్నామన్నారు. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి, అధునాతన ఆవిష్కరణలకు అవసరమైన వాతావరణాన్ని కల్పించడానికి తాము కట్టుబడి ఉన్నామన్నారు. ఉద్యోగాల కల్పనకు యువత తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. ఎల్?జీ యూనిట్ నిర్మాణానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని, ఇక్కడ అనుబంధ యూనిట్లతోపాటు ఎల్?జీ సిటీ నిర్మించాలని కోరారు. రాబోయే నాలుగేళ్లలో శ్రీ సిటీకి తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయంతో డైరెక్ట్ కనెక్టివిటీ కల్పిస్తామన్నారు. ఒక ప్రతిష్ఠాత్మకమైన యూనిట్ ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్?ను ఎంచుకున్న ఎల్?జీ ఎలక్ట్రానిక్స్?కు ధన్యవాదాలు తెలిపారు.

## బెంగళూరు, చెన్నై, ఢిల్లీ పరిస్థితి
# హైదరాబాద్‌కు రావొద్దనే హైడ్రా తీసుకు వచ్చాం

మొదటి పేజి తరువాయి

చేశామన్నారు. సికింద్రాబాద్‌లోని బుద్ధభవన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన హైడ్రా పోలీస్ స్టేషన్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, బెంగళూరులో తాగునీటి ఎద్దడి, ముంబై, చెన్నై నగరాల్లో వరద బీభత్సం, ఢిల్లీలో వాయు కాలుష్యం వంటి పరిస్థితులు చూస్తున్నామని, అలాంటి దుస్థితి హైదరాబాద్‌కు రాకుండా చూడటానికే ఎన్ని విమర్శలు ఎదురైనా ఆక్రమణలపై కఠినంగా వ్యవహరిస్తామని తేల్చి చెప్పారు. మన పూర్వీకులు అందించిన చెరువులను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని ముఖ్యమంత్రి అన్నారు. చెరువులు కనుమరుగైతే మానవ మనుగడకే ప్రమాదమని హెచ్చరించారు. 450 ఏళ్ల ఘన చరిత్ర కలిగిన హైదరాబాద్ నగరాన్ని పరిరక్షించడంలో హైడ్రా కీలక పాత్ర పోషిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. సుపరిపాలన కోసం రాజ్యాంగాన్ని అనేకసార్లు సవరించుకున్నట్లే, నగరాభివృద్ధికి గత ముఖ్యమంత్రులు ఎన్నో చట్టాలు చేశారని గుర్తుచేశారు. 1908లో హైదరాబాద్‌ను ముంచెత్తిన వరదలు నాటి నిజాం ప్రభుత్వాన్ని కదిలించాయని, దీంతో గొప్ప ఇంజనీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య సేవలను వినియోగించుకుని మూసీపై డ్రైనేజీ వ్యవస్థను నిర్మించారని తెలిపారు. పాతబస్తీ అంటే వెనుకబడిన ప్రాంతం కాదని, అది ‘ఒరిజినల్ సిటీ’ అని భావించి అభివృద్ధి చేస్తామని ప్రకటించారు.



హైడ్రా అంటే ఇళ్లు కూల్చే విభాగమని కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని, కానీ వాస్తవానికి ఇది ప్రభుత్వ, ప్రజా ఆస్తులను కాపాడే వ్యవస్థ అని స్పష్టం చేశారు. చిన్నపాటి వర్షానికే నగరంలోని కాలనీలు నీట మునుగుతున్నాయని, పేదల కాలనీలకు వెళ్లే మార్గాలను కొందరు పెద్దలు ఆక్రమిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కబ్జాకు గురైన చెరువులు, నాలాలు, కాలనీ రోడ్లను హైడ్రా పరిరక్షిస్తుందని తెలిపారు. వర్షాలకు రోడ్లపై కూలిన చెట్లను సైతం హైడ్రా సిబ్బంది నిమిషాల్లో తొలగిస్తున్నారని గుర్తుచేశారు. కొందరు లేక్‌వ్యూ పేరుతో చెరువుల సమీపంలో ఫామ్‌హౌస్‌లు, గెస్ట్‌హౌస్‌లు నిర్మించుకుని, వ్యర్థాలను, మురుగునీటిని నేరుగా చెరువుల్లోకి వదులుతున్నారని, ఇలాంటి అక్రమార్కులకే హైడ్రా అంటే భయమని అన్నారు. వరదనీరు ప్రవహించాల్సిన నాలాలపై అక్రమంగా ఇళ్లు, అపార్ట్‌మెంట్‌లు నిర్మించారని, మూసీ పక్కన నివసించే వారి కష్టాలు ఆక్రమణలకు పాల్పడే నేతలకు తెలియవని చురకలంటించారు. మూసీ నదిని ప్రక్షాళన చేసి, నగర ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందించాలన్నదే తమ సంకల్పమని సీఎం పునరుద్ఘాటించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతిపక్షాలపై విమర్శలు గుప్పించారు. “గంగా, యమునా నదులను ప్రక్షాళన చేస్తే తప్పులేదు గానీ, మేం మూసీని బాగుచేస్తామంటే తప్పా? మోదీ, యోగి చేస్తే గొప్ప, తెలంగాణ ప్రజలు తమ నగరాన్ని బాగుచేసుకుంటే తప్పా?” అని ప్రశ్నించారు. మూసీ ఆక్రమణలు తొలగిస్తే రియల్ ఎస్టేట్ దెబ్బతింటుందని కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. కంచ గచ్చిబౌలిలోని ఐఎంజీ భారత్ సంస్థ చేతిలో ఉన్న 400 ఎకరాల విలువైన ప్రభుత్వ భూమిని తమ ప్రభుత్వం కోర్టులో పోరాడి కాపాడిందని తెలిపారు. ఈ భూమి పదేళ్లుగా ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో ఉన్నా గత ప్రభుత్వం పట్టించుకోలేదని ఆరోపించారు. ఈ స్థలంలో కంపెనీలు వస్తే లక్షలాది ఉద్యోగాలు వచ్చేవని, కానీ నగరాభివృద్ధిని, ఉపాధి అవకాశాలను అడ్డుకున్నారని విమర్శించారు.

# మెరుపు దాడుల్లో ఈ ఇద్దరూ..!

పెళ్లైన భారతీయ మహిళలు కుంకుమను ఎంతో పవిత్రంగా భావిస్తారు. తమ ఐదో తనానికి చిహ్నంగా దీన్ని పాపిట్లో ధరిస్తారు. అయితే ఎంతోమంది మహిళలకు తమ ఐదో తనాన్ని దూరం చేసింది ఇటీవలే జరిగిన పహల్గాం ఉగ్రదాడి. దీనికి ప్రతీకారంగా, బాధితులకు న్యాయం చేకూర్చడమే ముఖ్యోద్దేశంగా భారత ప్రభుత్వం జరిపిన ప్రతిదాడే ‘ఆపరేషన్ సిందూర్’. పెళ్లైన భారతీయ మహిళలు కుంకుమను ఎంతో పవిత్రంగా భావిస్తారు. తమ ఐదో తనానికి చిహ్నంగా దీన్ని పాపిట్లో ధరిస్తారు. అయితే ఎంతోమంది మహిళలకు తమ ఐదో తనాన్ని దూరం చేసింది ఇటీవలే జరిగిన పహల్గాం ఉగ్రదాడి. దీనికి ప్రతీకారంగా, బాధితులకు న్యాయం చేకూర్చడమే ముఖ్యోద్దేశంగా భారత ప్రభుత్వం జరిపిన ప్రతిదాడే ‘ఆపరేషన్ సిందూర్’. తాజాగా త్రివిధ దళాలు ఉమ్మడిగా, చాకచక్యంగా నిర్వహించిన ఈ సర్జికల్ స్ట్రైక్ విజయవంతమైంది. ఈ నేపథ్యంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఇద్దరు మహిళా అధికారులు తమ బృందాలు జరిపిన దాడుల్ని కళ్లకు కట్టారు. తద్వారా ప్రపంచం దృష్టిని ఆకర్షించారు. ఇంతకీ ఎవరీ ఇద్దరు డేరింగ్ ఆఫీసర్స్? తెలుసుకుందాం రండి.. దాడికి ప్రతిదాడి, అన్యాయం జరిగిన వారికి న్యాయం చేకూర్చడమే ముఖ్యోద్దేశంగా భారత ప్రభుత్వం తాజాగా చేపట్టిన ‘ఆపరేషన్ సిందూర్’ విజయవంతమైంది. ఇటీవలే పాకిస్థాన్ ఉగ్రవాదులు పహల్గాంలోని బైసరన్ లోయను లక్ష్యంగా చేసుకొని దాడులకు పాల్పడ్డారు. అందులో పదుల సంఖ్యలో మహిళలు తమ భర్తలను కోల్పోయారు.. చిన్న వయసులోనే వితంతువులుగా మారారు. వారిలో కొందరు కొత్తగా పెళ్లైన వారూ ఉన్నారు. ఇలా మహిళలకు తామెంతో పవిత్రంగా భావించే సిందూరాన్ని దూరం చేసిందీ ఉగ్రదాడి. ఈ నేపథ్యంలోనే ఈ ప్రతీకార దాడికి ప్రధాని మోదీ ‘ఆపరేషన్ సిందూర్’ అని పేరు పెట్టారట!

### అందుకే ఈ ప్రతిదాడి!

పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాదుల స్థావరాల్నే లక్ష్యంగా చేసుకొని మన త్రివిధ దళాలు దాడులు చేశాయి. ఈ దాడుల్లో సుమారు 80 మంది ఉగ్రవాదులు హతమయ్యారు. ఈ ఆపరేషన్‌లో కీలక పాత్ర పోషించిన ఇండియన్ ఆర్మీ, నేవీకి చెందిన ఇద్దరు మహిళా అధికారులు దాడికి సంబంధించిన పలు కీలక విషయాల్ని తాజా మీడియా సమావేశంలో వెల్లడించారు. వారే భారత ఆర్మీ కల్నల్



సోఫియా ఖురేషీ, నేవీ వింగ్ కమాండర్-హెలికాప్టర్ పైలట్ వ్యోమికా సింగ్. ‘పహల్గాం బాధితులకు న్యాయం చేసేందుకే ఆపరేషన్ సిందూర్ నిర్వహించాం. అర్ధరాత్రి సుమారు 25 నిమిషాల పాటు 24 మిసైల్స్ పాక్ ఉగ్రస్థావరాల పైకి దూసుకెళ్లాయి. వాటిని పూర్తిగా ధ్వంసం చేశాయి.. తద్వారా మా ప్రయత్నం విజయవంతమైంది..’ అంటూ దాడికి సంబంధించిన పూర్తి వివరాల్ని వెల్లడించారీ ఇద్దరు ఆఫీసర్స్. ఇలా ఈ మీడియా సమావేశానికి నాయకత్వం వహించిన ఈ మహిళా ద్వయం ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. తమ మాటతీరుతోనే కాదు.. త్రివిధ దళాల్లో తమ ప్రతిభాపాటవాలతోనూ మహిళా శక్తిని చాటుతున్నారు సోఫియా, వ్యోమిక.

### శాంతి దూత.. సోఫియా!

‘యుద్ధం వినాశనానికి సంకేతం’ అన్న సందేశాన్నిస్తూ.. ప్రపంచవ్యాప్తంగా శాంతి భద్రతల్ని పరిరక్షించే ప్రయత్నం చేస్తున్నారు కల్నల్ సోఫియా ఖురేషీ. ప్రస్తుతం భారత సైన్యానికి చెందిన ‘%జశీతీజూం శీట ూఱస్త్రఅఝశ్రీం%’ దళంలో ఆఫీసర్‌గా ఉన్న ఆమె.. అందులోని ‘మిలిటరీ కమ్యూనికేషన్స్-సమాచార వ్యవస్థ’కు సంబంధించిన కార్యకలాపాల్ని పర్యవేక్షిస్తున్నారు. 2016లో తన 35 ఏళ్ల వయసులో పుణేలో భారత ఆర్మీ నిర్వహించిన ‘%జుఞవతీఱఅంవ ఖీశీతీఛవ% 18’ అనే కార్యక్రమంలో 40 మంది సైనికులున్న భారత బృందానికి నాయకత్వం వహించారు సోఫియా. ఇందులో 18 దేశాల ఆర్మీ సైన్యాలు పాల్గొనగా.. ఒక్క మన బృందాన్ని మినహాయించి మిగతా అన్ని బృందాలకు పురుషులే నాయకత్వం వహించారు. ఇలా ఈ మిలిటరీ కార్యక్రమంలో ఏకైక మహిళా నాయకురాలిగా బాధ్యతలు నిర్వర్తించి చరిత్ర సృష్టించారు సోఫియా. శాంతి పరిరక్షణ, మందుపాతరల తొలగింపు.. వంటి అంశాలపై ఈ కార్యక్రమం దృష్టి సారించింది. ఇదే కాదు.. 2006లో కాంగోలో నిర్వహించిన ‘ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షణ మిషన్’లోనూ భాగమైన ఆమె.. దాదాపు ఆరేళ్ల పాటు ప్రపంచవ్యాప్తంగా శాంతిభద్రతల్ని కాపాడే కార్యకలాపాల్లో పాలుపంచుకున్నారు. ఇలా తన మూడు దశాబ్దాల సుదీర్ఘ ఆర్మీ కెరీర్‌లో దేశాల మధ్య శాంతి నెలకొల్పేందుకే అవిరళ కృషి చేశారీ ఆర్మీ ఆఫీసర్. గుజరాత్‌కు చెందిన ఈ లేడీ ఆఫీసర్.. భారత సైన్యంలో పనిచేసిన తన తాతయ్యను చూసి రక్షణ రంగంలోకి రావాలనుకున్నారు. సోఫియా భర్త కూడా ఆర్మీ అధికారే! బయోకెమిస్ట్రీలో మాస్టర్స్ చేసిన ఆమె.. చదువు పూర్తి కాగానే సైన్యంలోకి అడుగుపెట్టారు.

### ఆకాశంలో ఎగరాలని..!

భారత రక్షణ రంగంలోకి అడుగుపెట్టాలని, తద్వారా దేశానికి సేవ చేయాలని చిన్నతనం నుంచే కలలు కంటారు కొందరమ్మాయిలు. వ్యోమికా సింగ్ ఇదే కోవకు చెందుతుంది. ప్రస్తుతం భారత వాయుసేనలో వింగ్ కమాండర్‌గా, హెలికాప్టర్ పైలట్‌గా సేవలందిస్తోన్న ఆమె.. పాఠశాల దశ నుంచే ఇండియన్ ఎయిర్‌ఫోర్స్‌లోకి రావాలని కలలు కంది. ఈ మక్కువతోనే తొలుత ఎన్‌సీసీలో చేరిన ఆమె.. ఇంజినీరింగ్ పూర్తిచేశాక ఇటువైపుగా అడుగులు వేసింది. తన కుటుంబం నుంచి త్రివిధ దళాల్లో చేరిన తొలి వ్యక్తి ఆమే! 2019, డిసెంబర్ 18న లో హెలికాప్టర్ పైలట్‌గా శాశ్వత కమిషన్ హోదా అందుకుందామె. ఇప్పటివరకు సుమారు 2,500 గంటల పాటు విమానం నడిపిన అనుభవం ఉన్న వ్యోమిక.. చేతక్, చీతా.. వంటి యుద్ధవిమానాల్ని నడపడంలోనూ దిట్ట. ఈ క్రమంలోనే ఈశాన్య రాష్ట్రాలు, జమ్మూకశ్మీర్‌లోని పలు సమస్యాత్మక ప్రాంతాల్లో నిర్వహించిన పలు ఆపరేషన్లలోనూ భాగమైంది వ్యోమిక. 2020లో అరుణాచల్ ప్రదేశ్‌లో నిర్వహించిన రెస్క్యూ ఆపరేషన్‌లో కీలక పాత్ర పోషించిన ఆమె.. మంచులో చిక్కుకుపోయిన వందలాది మంది ..

# సంపాదకీయం

## సుప్రీం అంతిమ అస్త్రం ఆర్టికల్ 142

సుప్రీంకోర్టు రాజ్యాంగంలోని ఆర్టికల్ 142 అనే మూడో కన్నును తరచూ తెరవవలసి వస్తున్నది. ముఖ్యంగా పాలకుల, రాజకీయ నాయకుల స్వార్థ క్రీడ నుంచి ప్రజాస్వామ్యాన్ని కాపాడటం కోసం దాని వినియోగించక తప్పడం లేదు. 2024 ఫిబ్రవరిలో చండీగఢ్ మేయర్ ఎన్నిక ఫలితాన్ని సుప్రీంకోర్టు రద్దు చేసింది. ఫలితంలో ఓడిపోయినట్టు ప్రకటించిన ఆప్ అభ్యర్థిని మేయర్ పదవికి ఎన్నికైనట్టు నిర్ధారించింది. అప్పుడు సుప్రీంకోర్టు ఇదే రాజ్యాంగ అధికరణను ప్రయోగించింది. మేయర్ ఎన్నికల నిర్వహణాధికారి అయిన బీజేపీ నాయకుడు అనిల్ మాసి తమ పార్టీకి అనుకూల పరిస్థితులు వచ్చేవరకు పోలింగ్ తేదీని వాయిదా వేస్తూ వచ్చారు. చివరికి కోర్టు జోక్యంతో 2024 జనవరి 30న జరిగిన ఎన్నికల్లో ఆప్, కాంగ్రెస్ ఉమ్మడి అభ్యర్థి ఒకవైపు, బీజేపీ అభ్యర్థి మరోవైపు బరిలో మిగిలారు. మొత్తం 36 మంది కౌన్సిలర్లలో 20 మంది ఆప్ అభ్యర్థికి, 16 మంది బీజేపీ అభ్యర్థికి ఓటు వేశారు. కానీ నిర్వహణాధికారి అనిల్ మాసి బీజేపీ అభ్యర్థి గెలిచినట్టు ప్రకటించారు. ఆప్ అభ్యర్థికి స్పష్టమైన మెజారిటీ ఉన్నప్పటికీ అతనికి పడిన ఓట్లలో ఎనిమిదింటిని చెల్లనివిగా చేసి బీజేపీ అభ్యర్థి గెలిచినట్టు ప్రకటించారు. ఇందుకోసం ఆ ఎనిమిది బ్యాలెట్ పత్రాలను తానే స్వయంగా పాడుచేసి వాటిని చెల్లని ఓట్లుగా ప్రకటించారు. ఆ విధంగా మెజారిటీ ఓటర్ల అభీష్టాన్ని కాలరాశారు. ఈ మోసాన్ని గమనించిన సుప్రీం కోర్టు ఆర్టికల్ 142 ద్వారా తనకు సంక్రమించిన విశేష అధికారాలను వినియోగించి బీజేపీ అభ్యర్థి ఎన్నికను రద్దు చేసింది. ఆప్ అభ్యర్థి గెలిచినట్టు తానే ప్రకటించింది. తమిళనాడు గవర్నర్ దీర్ఘ కాలంగా తన వద్ద ఉంచుకొని బూజు పట్టించిన బిల్లులకు పచ్చ జెండా ఊపిన తాజా తీర్పును కూడా సుప్రీంకోర్టు 142వ అధికరణ నుంచి తనకు సంక్రమించిన ఎదురులేని అధికారాలతోనే ఇచ్చింది. పెండింగ్‌లోని 10 తమిళనాడు బిల్లులూ ఆమోదం పొందినట్టు తానే ప్రకటించింది. న్యాయమూర్తులు జె.బి.పార్ధివాలా, ఆర్.మహదేవన్‌ల ధర్మాసనం ఈ తీర్పును ప్రకటించింది. రాష్ట్రపతిని సైతం నియమబద్ధం చేయడం ఈ తీర్పులోని విశేషం. తిప్పి పంపిన బిల్లులను శాసనసభ మళ్ళీ ఆమోదించి పంపితే చెప్పుకోదగిన మార్పులుంటే తప్ప వాటిపై గవర్నర్ ఆమోద ముద్ర వేసి తీరవలసిందే అని ధర్మాసనం స్పష్టం చేసింది. గవర్నర్లు తన పరిశీలనకు పంపిన బిల్లులను రాష్ట్రపతి మూడు మాసాలకు మించి తన వద్ద ఉంచుకోరాదనీ చెప్పింది. గవర్నర్లు తనకు పంపే బిల్లులను ముఖ్యంగా వాటి రాజ్యాంగబద్ధత మీద వారు ఆందోళన వ్యక్తం చేసినప్పుడు రాష్ట్రపతి వాటిని సుప్రీంకోర్టు అభిప్రాయానికి పంపవచ్చునని మహోన్నత న్యాయ స్థానం సూచించింది. రాష్ట్రపతికే గీత గీసిన ఈ తీర్పు సహజంగానే పాలక బీజేపీ అసంతృప్తికి, ఆగ్రహానికి కారణమైంది. ఆర్టికల్ 142 ప్రజాస్వామ్య శక్తుల మీద ప్రయోగానికి సుప్రీంకోర్టు చేతిలో 24 గంటలూ అమరిన అణు క్షిపణి అని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ విరుచుకుపడ్డారు. ఇద్దరు న్యాయమూర్తుల ధర్మాసనం రాష్ట్రపతినే ఆదేశించడమేమిటని హూంకరించారు. తమిళనాడు బిల్లులపై తీర్పు సందర్భంగా, వక్ఫ్ చట్టంలోని కొన్ని అంశాలపై సుప్రీంకోర్టు ఆందోళన వ్యక్తం చేసి, వాటిని నిలిపివేస్తామని చెప్పిన విషయంలోనూ బీజేపీ నేతలు అసహనాన్ని వెళ్ళగక్కుతున్నారు. శాసన, కార్యనిర్వాహక వ్యవస్థల పరిధుల్లో సుప్రీంకోర్టు జోక్యం చేసుకుంటున్నదనే నింద దూసుకొచ్చింది. సుప్రీంకోర్టు తన ముందుకు వచ్చిన కేసులో పరిపూర్ణమైన న్యాయం చేయడం కోసం 142 ఆర్టికల్ దానికి విశేష అధికారాలను కట్టబెట్టింది. అమలులో ఉన్న ఎటువంటి నియమాలను, పద్ధతులనైనా పక్కనబెట్టి నిర్ణయం తీసుకునే స్వేచ్ఛను ఇచ్చింది. చండీగఢ్ మేయర్ ఎన్నికల్లో సుప్రీంకోర్టు 142 ద్వారా బలంగా కాలు మోపి ఉండకపోతే ప్రజాస్వామ్యానికి ఎంత అన్యాయం జరిగి ఉండేదో! ఆ వ్యవహారంలో బీజేపీ పరీక్షల్లో కాపీ కొట్టి దొరికిపోయిన బడుద్ధాయి విద్యార్థిలా వ్యవహరించింది. ప్రజాస్వామ్య మూల స్తంభాన్ని పెరికివేసింది. ఆర్టికల్ 142 సకాలంలో కలుగజేసుకొని దానిని సరిజేసింది. ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల గవర్నర్లు ఆయా రాష్ట్రాల్లో ప్రజల తీర్పును అమలు కానీయకుండా సైంధవ పాత్ర పోషిస్తున్నారు. అక్కడి ప్రజల సంస్కృతులను విశ్వాసాలను అవహేళన చేస్తున్నారు. బిల్లులను సంవత్సరాల తరబడి ఆపి ఉంచడం ద్వారా రాజ్‌భవన్ పాలనను నడిపిస్తున్నారు. వాటిని అకారణంగా రాష్ట్రపతి పరిశీలనకు పంపడం ద్వారా దీర్ఘనిద్రలోకి నెట్టివేస్తున్నారు. ప్రజాస్వామ్యం గురించి దిక్కులు పిక్కటిల్లే స్వరంతో గొంతు చించుకునే కేంద్ర పాలకులు ఉపరాష్ట్రపతిని, తమ ఎంపీలను ప్రజాస్వామ్యం మీదికి ఉసిగొల్పుతున్నారే గాని గవర్నర్లను దారిలో పెట్టడం లేదు. అందుచేతనే సుప్రీంకోర్టు తరచూ 142 కత్తిని ఒరలోంచి తీసి ప్రజాస్వామ్యాన్ని కాపాడవలసి వస్తున్నది. ఈ ఆర్టికల్‌ను అణు క్షిపణితో పోల్చాడంటే ఉపరాష్ట్రపతి ఎంత ప్రజాస్వామ్య వ్యతిరేకో అర్థం చేసుకోవచ్చు.

## అదనుచూసి పదునైన పాఠం!




తీరికూర్చుని భారత్‌తో పెట్టుకుంటే ఏమవుతుందో జగడాలమారి పాకిస్తాన్‌కూ, దాని కీలుబొమ్మలైన ఉగ్రమూకలకూ తెలిసొచ్చి ఉండాలి. 2016 నాటి 'ఉరి' సర్జికల్ దాడులు, 2019 నాటి బాలాకోట్ వైమానిక దాడులకు అనేక రెట్లు అధికంగా మంగళవారం అర్ధరాత్రి దాటాక 'ఆపరేషన్ సిందూర్' సంకేతనామంతో మన త్రివిధ దళాలు పకడ్బందీ సమన్వయంతో పాకిస్తాన్‌లోనూ, ఆక్రమిత కశ్మీర్ లోనూ తొమ్మిది చోట్ల గంటసేపు సాగించిన క్షిపణి దాడులు పాక్ సైన్యాన్నీ, ఉగ్రమూకల్నీ గుక్క తిప్పుకోనీయకుండా చేశాయి. ఉగ్రవాదుల శిక్షణ కేంద్రాలూ, వారి ఆయుధ గిడ్డంగులూ, ఇతరేతర అవసరాలకు వినియోగిస్తున్న బహుళ అంతస్తుల భవంతులూ లక్ష్యంగా మొత్తం 24 చోట్ల సాగించిన దాడుల్లో 70 మంది వరకూ ఉగ్రవాదులు మరణించగా, మరో 60 మంది గాయపడ్డారని చెబు తున్నారు. ఉగ్రవాద ముఠాలైన జైషే మొహమ్మద్ (జేఈఎం), లష్కరే తోయిబా(ఎల్ఈటీ) ప్రధాన కార్యాలయాలు రెండూ కుప్పకూలాయని సమాచారం. జేఈఎం చీఫ్ మసూర్ అజర్ సోదరితోసహా అతగాడి కుటుంబానికి చెందిన పదిమంది హతమయ్యారని కూడా చెబుతున్నారు. జరిగిన నష్టాన్ని కప్పెట్టే ఎత్తుగడతో అయిదు భారత్ విమానాలను కూల్చామంటూ పాక్ స్వోత్కర్షలకు పోతోంది. సంప్రదాయానికి భిన్నంగా ఈసారి పాక్ లోలోపలివరకూ చొచ్చుకెళ్లి దాడులు సాగించిన తీరూ, ఒక్క క్షిపణి కూడా గురితప్పకుండా శత్రుమూకలపై చంద్రనిప్పులు కురిపించిన విధానం మన త్రివిధ దళాల పకడ్బందీ అంచనాలకూ, పదునైన వ్యూహచతురతకూ దర్పణాలు. పాక్ గడ్డపై గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న ఉగ్రశిబిరాల ఆనుపానుల్ని శత్రునేత్రానికి చిక్కని విధంగా గత పక్షం రోజులుగా మానవ రహిత విమానాలతో జల్లెడపట్టాకే ఈ దాడులు జరిగాయి. పహల్‌గామ్ సమీపంలో అకారణంగా, అన్యాయంగా నిరాయుధ భారత పౌరులను గురిచూసి కాల్చిచంపటానికి కిరాయిమూకల్ని పంపి కొన్నిరోజులుగా పాకిస్తాన్ మురుస్తోంది. దీనిపై నిలదీస్తే షరా మామూ లుగా సాక్ష్యాలడుగుతోంది. గత నెల 22న పహల్‌గామ్ సమీపంలో ఉగ్రవాద ముఠా 26 మందిని పొట్టనబెట్టుకున్నప్పటి నుంచీ భారత ప్రజ ప్రతీకారంతో రగిలిపోతోంది. కంటికి కన్ను సిద్ధాంతం పాటించి గట్టి దెబ్బతీయాల్సిందేనన్న అభిప్రాయం అలుముకుంది. ఈ నేపథ్యంలో మన దళాల దాడులు విజయవంతం కావటం అందరినీ సాంత్వన పరుస్తుందనటంలో సందేహం లేదు. అనుకోని పరిణామాలు తలెత్తితే అనుసరించాల్సిన పద్ధతులపై పౌరులకు అవగాహన కల్పించటానికి బుధవారం మాక్ డ్రిల్ జరగటం, అంతకుముందు రోజు రాత్రే మన త్రివిధ దళాలు దాడులు చేయటం గమనిస్తే వర్తమానం ఎంత జటిలంగా ఉన్నదో అర్థమవుతుంది. ఇది మనం కోరుకున్నది కాదు. మన ప్రమేయం లేకుండా వచ్చిపడిన విపత్తు. అకారణంగా మనపై రుద్దిన సంక్లిష్ట సమస్య. దీనికి దీటుగా స్పందించకపోతే ఉగ్రదాడులకు అంతూ పొంతూ ఉండదు. కనుకనే పహల్‌గామ్ మారణకాండ గురించి తెలియగానే ప్రధాని నరేంద్ర మోదీ సౌదీ పర్యటనను రద్దుచేసుకుని వెను దిరిగారు. ఆ వెంటనే మంత్రివర్గ సహచరులతో, త్రివిధ దళాల అధిపతులతో వరస సమాలోచనలు సాగించారు. ఎప్పుడు, ఎక్కడ ఎలా దాడులు సాగించాలో, తీవ్రత ఏ స్థాయిలో వుండాలో మీరే నిర్ణ యించండంటూ మన దళాలకు అధికారం ఇచ్చారు. పర్యవసానంగానే పాక్ ప్రాపకంతో చెలరేగి పోతున్న ఉగ్రముఠాలకు గట్టి సమాధానం వెళ్లింది. ఈ దాడులకు చాలాముందే ఇతరేతర నిర్ణ యాలు తీసుకున్నారు. సింధూ నదీజలాల ఒప్పందాన్ని తాత్కాలికంగా నిలిపేస్తున్నట్టు ప్రకటించ టంతోపాటు ఇండియా పలు చర్యలు తీసుకుంది. దీన్నంతటినీ గమనిస్తున్నవారికి మన దేశం సైనిక చర్యకు కూడా వెనకాడబోదని పక్షం రోజుల క్రితమే అర్థమైంది. యుద్ధం దేనికీ పరిష్కారం కాకపోవచ్చు. చర్చలే అంతిమంగా ఎంతటి జటిల సమస్యనైనా పరిష్కరిస్తాయన్న సిద్ధాంతం కూడా సరైనదే కావొచ్చు. కానీ పొరుగు పచ్చగావుంటే ఓర్వలేక నిష్కారణంగా దాడులకు దిగే నైజాన్ని శాంతిప్రవచనాలతో ఎదుర్కొనటం సాధ్యమేనా? ఒకపక్క పహల్‌గామ్ దాడులతో సంబంధం లేదంటూనే గత కొన్ని రోజులుగా అధీనరేఖ వద్దా, అంత ర్జాతీయ సరిహద్దు వద్దా పాక్ ఎలాంటి కవ్వింపూ లేకుండా కాల్పులకు దిగుతోంది. ఈ దాడుల కారణంగా ఒక్క బుధవారంనాడే పూంఛ్ జిల్లా గ్రామాల్లో 12 మంది పౌరులు బలయ్యారు. తన దుష్ట పన్నాగాలను కప్పిపుచ్చటానికి భద్రతామండలిలో పాకిస్తాన్ అమాయకత్వం నటిస్తూ భారత్ తీసుకుంటున్న వరస చర్యలకు వ్యతిరేకంగా తీర్మానం చేయించాలని విఫలయత్నం చేసింది. రేపో మాపో అది నేరుగా సైన్యాన్ని రంగంలోకి దించి ప్రతీకారం పేరిట చెలరేగే అవకాశాలున్నాయని చెబుతున్నారు. ఉగ్రముఠాల ద్వారా మారణహోమానికి పాల్పడటం కన్నా ఒకరకంగా ఇది మంచిదే. భారత్ బెదిరిపోయి సైనిక దాడుల ఆలోచన మానుకుంటుందన్న తప్పుడు ఆలోచనతో కొన్ని రోజులుగా అది అణుబాంబు బెదిరింపులకు కూడా తెగించింది. ఆ దుస్సాహసానికి పూనుకుంటే చేజేతులా స్వీయవినాశనాన్ని కొనితెచ్చుకున్నానని పాక్ పశ్చాత్తాపపడే రోజు ఎంతో దూరంలో ఉండదు. ఈ కష్టకాలంలో దేశ ప్రజానీకం కుల మత భేదాలు మరిచి కలిసికట్టుగా ఉండటం అత్యవసరం. ఇదే అదనుగా నాలుగు ఓట్ల కోసమో, మరికొన్ని సీట్ల కోసమో ప్రజల్లో వైషమ్యాలు సృష్టించాలని చూసే అవాంఛనీయ శక్తుల్ని అందరూ సకాలంలో పోల్చుకుని దూరం పెట్టడం, తగిన బుద్ధి చెప్పటం ఎంతో అవసరం. మనలోని సమష్టితత్వమే ఎంతటి విపత్తునైనా ఎదుర్కొనే ధైర్యాన్ని స్తుంది. విజయాన్ని మన చేతికందిస్తుంది.

## సింధూ జలాల ఒప్పందం.. ఒక చర్చ



పహల్గాంలో టెర్రరిస్టులు ఏప్రిల్ 22న దాడి జరిపి 26 మంది టూరిస్టుల ప్రాణాలు తీసి పలువురిని గాయపరిచిన మరునాడు, భారత ప్రభుత్వం 65 ఏండ్ల నాటి సింధూజలాల ఒప్పందాన్ని సస్పెండ్ చేస్తున్నట్టు ప్రకటించింది. పాకిస్థాన్‌తో 1960లో జరిగిన ఆ ఒప్పందం మేరకు నదీజలాలు ఆ దేశంలోకి ప్రవహించకుండా ఆపటం తన ఉద్దేశమని వివరించింది. ఇటువంటి పరిణామం ఇది మొదటిసారి కాదు, పాకిస్థాన్ మద్దతు గల టెర్రరిస్టులు 2016లో ఉడీ సెక్టార్‌లో 18 మంది భారత సైనికులను బలి తీసుకున్నప్పుడు కూడా ప్రధాని మోదీ ఇదే సింధూ ఒప్పందాన్ని దృష్టిలో ఉంచుకుంటూ, 'రక్తం, నీళ్లు కలిసి ఒకేసారి ప్రవహించజాలవ'ని వ్యాఖ్యానించారు.ప్రస్తుతం భారత ప్రభుత్వం ఉద్దేశంలో, (అ) సింధూ ఒప్పందం దేశానికి అనుకూలమైనది కాదు, (ఆ) టెర్రరిస్టులకు మద్దతునిచ్చే పాకిస్థాన్ ధూర్త ప్రవర్తనను అరికట్టేందుకు సింధూ జలాలను పాకిస్థాన్‌కు ఆపివేయవచ్చు, (ఇ) ఒప్పందాన్ని సస్పెండ్ చేసి నీటిని నిలిపినట్టయితే పాకిస్థాన్‌కు తీవ్రమైన నష్టాలు కలిగి, టెర్రరిజానికి మద్దతు మానివేయక తప్పని పరిస్థితి ఏర్పడుతుంది. పాకిస్థాన్ ప్రోత్సాహంతో సాగే టెర్రరిజాన్ని ఆపేందుకు ఇండియా తను చేయగలిగిందంతా చేయాలి. అయితే, ఈ సమస్యను ఎదుర్కొనేందుకు సింధూ ఒప్పందం నుంచి ఉపసంహరణ తగినంత ప్రభావం చూపగల పద్ధతేనా? సింధూ ఒప్పందంలోని ప్రధానాంశాలు ఏమిటో ముందుగా చూద్దాం. 1960లో ఒప్పందానికి ముందు 1947 నుంచి సుదీర్ఘమైన చర్చలు జరిగాయి. భారత ప్రభుత్వం స్పష్టమైన వైఖరి తీసుకోకుండా, దేశ ప్రయోజనాల పరిరక్షణకు గట్టి చర్చలు జరపకుండా, షరతులు విధించకుండా పాకిస్థాన్‌కు ఏదీ ఉదారంగా ఇవ్వలేదు. నదికి భారతదేశం ఎగువ ప్రాంతంలో ఉన్నందున, పలు నిబంధనల రూపంలో దాదాపు తాను కోరుకున్నదంతా సాధించుకోగలిగింది. నదీజలాల పంపిణీ కాకుండా సింధూ ఉప నదులను రెండు దేశాలు పంచుకోవాలన్నది ఇండియా వైఖరి. అందుకు పాకిస్థాన్‌ను ఒప్పించటానికి ముందు పలు చర్చోపచర్చలు, తాత్కాలిక ఒప్పందాలు జరిగాయి. అంతిమంగా సంతకాలు జరిగింది నదీజలాల పంపిణీపై కాదని, సింధూ ఉప నదుల పంపిణీ గురించి అన్నది గుర్తుంచుకోవాలి. తన వైపు నుంచి పాకిస్థాన్ మరొక వైఖరితో వ్యవహరించింది. పలువురు అంతర్జాతీయ నిపుణులను తన పక్షాన నియోగించి, జలాల పంపిణీ నదీ గర్భాలవారీగా జరగాలన్నది. అంతిమంగా, భారతదేశం 1954లో చేసిన ప్రతిపాదనలు ఖరారయ్యాయి. 1960 నాటి ఒప్పందానికి ప్రాతిపదిక అయ్యాయి. అందుకు పాకిస్థాన్ నాలుగేండ్ల తర్వాత ఆమోదం తెలిపింది. అప్పుడు టెన్నెస్సీ వ్యాలీ చైర్మన్‌గా ఉండిన అమెరికన్ నిపుణుడు డేవిడ్ లిలియెంథాల్ ద్వారా ప్రపంచ బ్యాంకుకు ప్రమేయం ఏర్పడింది. ఆ విధంగా సింధూ ఒప్పందానికి దీర్ఘమైన చరిత్ర ఉన్నది. అది ఏ విధంగా చూసినా ఉత్తమమైనదే. దీనంతటికి ప్రపంచ బ్యాంకు మధ్య వర్తిత్వం వహించి, ఒప్పంద పాఠం తయారీలో పాల్గొని, సంతకం చేసి, దాని అమలు విషయమై పాకిస్థాన్‌కు హామీ కూడా ఇచ్చింది. ఒప్పందంపై 1960 సెప్టెంబర్ 19న కరాచీలో నాటి భారత ప్రధాని పండిట్ నెహ్రూ, పాకిస్థాన్ సైనిక పాలకుడు అయూబ్‌ఖాన్ సంతకాలు చేశారు. ఆ ఒప్పందపు పీఠిక ఈ విధంగా ఉంది. 'సింధూ నదీ వ్యవస్థ నుంచి వీలైనంత ఎక్కువ ప్రయోజనాలను సంతృప్తికరమైన రీతిలో పొందాలనే కోరిక రెండు దేశాలకూ ఒకేరీతిన ఉన్నందున, సుహృద్భావపూర్వకంగా, జల వినియోగం కోసం రెండు దేశాలకూ గల హక్కులను, బాధ్యతలను గుర్తిస్తూ ఈ ఒప్పందం జరుగుతున్నది. నిజానికి సింధూ ఒప్పందాన్ని ఆ కాలంలో నదీజలాల వివాదాలకు సంబంధించి ఒక చెప్పుకోదగ్గ ఉదాహరణగా భావించారు. వాస్తవంగా కూడా అది పలు పరీక్షలను తట్టుకొని నిలిచింది. మొత్తం 85 పేజీల నిడివి గల ఆ పత్రంలో 12 ఆర్టికల్స్, అవిగాక అనుబంధాలు, ఇతర వివరణలున్నాయి. పేర్కొనకుండా మిగిలింది ఏమీ లేదు. వీటిలోని 8వ ఆర్టికల్ ప్రకారం 'శాశ్వత సింధూ కమిషన్' (పర్మినెంట్ ఇండస్ కమిషన్) ఏర్పాటవుతుంది. దాని పాత్ర ఒప్పందం అమలయ్యేట్టు చూడటం. ఆర్టికల్ 9 ప్రకారం, రెండు దేశాల మధ్య వివాదాల పరిష్కారం జరగాలి. వివాదం తీవ్రమైన పక్షంలో కోర్ట్ ఆఫ్ ఆర్బిట్రేషన్‌ను ఏర్పాటుచేయాలి. ఇండస్ కమిషన్ సమావేశాలు 2022 మే వరకు మొత్తం 118 సార్లు జరిగాయి. తర్వాత సమావేశాల నిర్వహణకు భారతదేశం అంగీకరించకపోవటంతో నిలిచిపోయాయి. ముందుగా సింధూ నది స్వరూపం గురించి రెండు మాటలు చెప్పుకోవాలంటే, దానికి అయిదు ఉప నదులున్నాయి. సట్లెజ్, బియాస్, రావి, జీలం, చినాబ్‌లతో పాటు ప్రధాన నదిని కలిపితే అది సింధూ నదీ వ్యవస్థ అవుతుంది. బ్రిటిష్ పాలన ముగిసి 1947లో దేశ విభజన జరిగే సమయానికి పంట కాలువల వ్యవస్థ ఎక్కువగా పశ్చిమ పంజాబ్‌లో అభివృద్ధి చెందింది. ఆ ప్రాంతం పాకిస్థాన్‌కు వెళ్లింది. ఆ విధంగా పాకిస్థాన్ పంట భూములు పూర్తిగా భారతదేశం నుంచి లభించే నీటిపై ఆధారపడ్డాయి. పైన ప్రస్తావించిన అమెరికన్ నిపుణుడు డేవిడ్ లిలియెంథాల్ ఈ పరిస్థితి గురించి 1951లోనే ఊహించి రాస్తూ 'పాకిస్థాన్ భూములను, ప్రజలను సజీవంగా ఉంచటానికి బదులు సర్వనాశనం చేయాలంటే భారతదేశం నీటి సరఫరాను శాశ్వతంగా ఆపివేసినందువల్ల జరిగే నష్టం ఏ సైన్యం, ఏ బాంబులు, ఏ ఫిరంగులు కూడా చేయలేవు' అన్నాడు. ఒప్పందంలో ప్రపంచబ్యాంకు పాత్ర వహించటానికి ముఖ్య కారకుడయ్యాడు. నీటి పంపిణీ నిరాటంకంగా సాగేందుకు అన్ని నదుల నుంచి కూడా నీటిని రెండు దేశాలకూ సరఫరా చేయాలని సూచించాడు. అది సమస్య తలెత్తకుండా పరిష్కారమైతే కావచ్చుగాని, అప్పటి ఇప్పటి రాజకీయ పరిస్థితుల దృష్ట్యా అందులో చాలా చిక్కులున్నాయి. అందువల్ల, ఆర్టికల్ 2, ఆర్టికల్ 3ని అనుసరించి, తూర్పు ఉప నదులైన సట్లెజ్, బియాస్, రావి ఉప నదులను భారతదేశానికి, పశ్చిమ ఉప నదులైన జీలం, చీనాబ్‌లతో పాటు సింధూ నదిని పాకిస్థాన్‌కు కేటాయించారు. అయితే, భారతదేశానికి అదనంగా కొన్ని లభించాయి. పశ్చిమ నదుల నుంచి మంచినీరు, గృహావసరాల నీరు, అప్పటికే సాగులో గల భూములకు నీరు, విద్యుచ్ఛక్తి ఉత్పత్తి కోసం నీటిని నిల్వ చేసే సదుపాయం (పాకిస్థాన్ నీటి ప్రవాహాన్ని భంగపరచకుండా) అందులో ఉన్నాయి. పోతే, రెండు దేశాలు ఇంకా ఏమి చేయవచ్చు, ఏమి చేయరాదనే వివరాలు ఒప్పందంలో ఉన్నాయి. వాస్తవ దృష్టితో చెప్పాలంటే ఒప్పందం ఎవరికీ అనుకూలం గాని, ప్రతికూలం గాని కాదు. మొత్తం మీద మంచి ఒప్పందమే గాక ఇరువురి ప్రయోజనాలకు సంతృప్తికరంగానే ఉపయోగపడిందని చెప్పాలి. వివాదాలు: పాకిస్థాన్ నదికి దిగువ దేశం అయినందున ఎక్కువ ఫిర్యాదులు వారినుంచే వచ్చాయి. భారతదేశం జలాశయాలను, జలవిద్యుత్తు కేంద్రాలను నిర్మించ ప్రయత్నించినప్పుడల్లా వారు ఫిర్యాదు చేశారు. ఆ కారణంగా పథకాలు ఆలస్యం కావటం, నిర్మాణ వ్యయం పెరగటం, భారతదేశంలో అసహనం తలెత్తటం వంటివి జరిగాయి. అయితే, అటువంటి వివాదాల పరిష్కారానికి ఒప్పందంలో వివరమైన పద్ధతులున్నాయి. ఉదాహరణకు చీనాబ్ నదిపై బాగ్లీహార్ వద్ద ఆనకట్ట నిర్మించటాన్ని పాకిస్థాన్ ఆక్షేపించింది. చీనాబ్ నది పాకిస్థాన్ వాటాలోనిది. ఆ ఫిర్యాదుపై 2005లో స్విట్జర్లాండ్‌కు చెందిన తటస్థ నిపుణుడు రేమండ్ లేఫిట్ ఇచ్చిన నివేదికలో సమస్య సామరస్యపూర్వకంగా పరిష్కారమైంది. ఒప్పందంలో నిర్దేశించినట్లు, ఏ

## మిగిలేది చివరి గింజే!

బుచ్చిబాబు 'చివరికి మిగిలేది..' అన్నట్టుగా, రేవంత్ సర్కార్ వ్యవహరిస్తున్న తీరు మాత్రం మిగిలేది 'చివరి గింజే' అని తేలుస్తున్నది. చివరిగింజ వరకు కొంటాం.. ఆఖరి గింజను కొన్న తర్వాతే అన్నీ ముగిసినట్టు ప్రకటిస్తామని ప్రభుత్వ పెద్దలంతా ఆర్భాటం చేస్తున్నారే గానీ, మార్కెట్‌కు వచ్చిన ధాన్యానికి దిక్కు లేదు. వడ్ల కుప్ప దగ్గర పడిగాపులు కాస్తున్న రైతన్నను పట్టించుకున్న నాథుడే లేడు. అకాల వర్షాలు పడుతున్నా నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్న ప్రభుత్వ తీరుతో ఆ చివరి గింజే మిగిలుతుందేమో అన్న అనుమానం వస్తున్నది. ఆరుగాలం పడ్డ కష్టమంతా కండ్లముందే కొట్టుకుపోతుంటే., పెండ్లాం పిల్లల గోస వరద రూపంలో కొట్టుకుపోతుంటే ఏడ్వటానికి కన్నీళ్లు లేని దుస్థితి. వడ్లు మడికట్టు దాటి, రోడ్డెక్కితే చాలు కొని తరలించేందుకు అన్నీ సమకూర్చుకున్నామని సర్కార్ పెద్దలు వరి కోతలకు ముందే విపరీతంగా మాటలతో కోటలు కట్టేశారు. అయితే ప్రభుత్వం మాటల్లో ఎంతటి ఆర్భాటం కనిపించిందో, ఆచరణలో మాత్రం అడుగు పడింది లేదు. ఈ విషయాన్ని రాష్ట్రవ్యాప్తంగా కుప్పలు తెప్పలుగా, వరదలో కొట్టుకుపోతున్న గింజలే తెలియజేస్తున్నాయి. మార్కెట్‌కో, కొనుగోలు కేంద్రానికో తరలిన ధాన్యం మాయిశ్చర్ రావడం లేదనో, మరేదో సరికాదనో.. కొనేటోళ్లంతా కుప్పను తొక్కుకుంటూ వెళ్తుంటే ఎవరిని ఏమనాలో తోచక, అలమటిస్తున్న కర్షకుడి తీరు దయనీయం. వానకాలం కోతలు, యాసంగి నార్లు పోసేయాళ్ల కాంగ్రెస్ సర్కార్ అన్నదాతకు ధాన్యం కొనుగోలు విషయం, సాగుకు చేయూతనిచ్చే



ముచ్చట్లు మస్తు చెప్పింది. ఎంతైనా పండించండి, సన్నాలకు 500 బోనస్ ఇస్తాం.. అని ఆశ పెట్టి మరీ వరి సాగుకు ప్రేరేపించారు. వడ్ల గింజ కూడా తరుగు పోవద్దని, అన్నదాత ఆనందంగా ఇంటికి చేరాలని సీఎం అండ్ టీం పబ్లిసిటీ, సాగుకు యంత్రాంగం కల్పించిన ప్రేరణతో యాసంగిలో రాష్ట్రవ్యాప్తంగా భారీగా నాట్లు పడ్డాయి. దొడ్డు వడ్లు, సన్నాలు కలుపుకొని సుమారు 1.21 కోట్ల టన్నుల దిగుబడి లక్ష్యమని ప్రభుత్వం అంచనాలు కూడా వేసుకున్నది. స్వయంగా సర్కార్ పెద్దలే హామీలిస్తుంటే తమకొచ్చిన ఇబ్బంది ఏమిటని రైతులంతా నాట్లేశారు. భారీగా దిగుబడి సాధించారు. ధాన్యాన్ని కేంద్రాలకు తరలిస్తుంటే సౌకర్యాలు కల్పించడంలో మాత్రం ఎక్కడి గొంగడి అక్కడే అన్నట్టుగా ఉన్నాయి. వచ్చే దిగుబడిలో ప్రైవేట్ వ్యాపారులు, మిల్లర్లు కలిపి సుమారు 50 లక్షల టన్నుల వరకు కొనుగోలు చేస్తే మిగిలిన ఆ 70 లక్షల టన్నుల వరకు కేంద్రాల ద్వారా సేకరిస్తామని అధికారులూ అంచనాలు కట్టారు. ఏప్రిల్ నెల నుంచి రేషన్ షాపుల్లో సన్నబియ్యం ఇస్తున్న సర్కార్ ధాన్యమంతా తామే ఉంచుకొని దొడ్డు బియ్యాన్ని మాత్రమే కేంద్రానికి ఇస్తామని భీష్మించుకున్నది. 35 లక్షల టన్నుల బియ్యం అంటే సుమారు 50 లక్షల టన్నుల ధాన్యం కొనుగోళ్లు చేయిస్తామని ఎఫ్‌సీఐ ప్రకటించినా ఆ మిగిలిన 70 లక్షల టన్నుల

## అవసరం మేరకు మాత్రమే

# ఎరువుల వినియోగించుకోవాలి







ఆత్మకూర్ /(కదిలించే వార్త) మే 08: రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం గురువారం హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం పెద్దాపురం గ్రామం లో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం జరిగింది .ఇందులో ప్రధానంగా తక్కువ యూరియా అనగా సిఫారసు మేరకు మాత్రమే వాడాలని తద్వారా సాగు ఖర్చును తగ్గించుకోవచ్చు అని సూచించారు. అవసరం మేరకు రసాయనాలను వాడుకోవాలని లేదంటే నేల నీరు కాలుష్యమై మానవాళికి వ్యాధులు సంక్రమిస్తాయని తెలియజేశారు నేల ఆరోగ్యాన్ని కాపాడాలంటే సిఫారసు మేరకు మాత్రమే రసాయనాలను వాడాలని సూచించారు. అదేవిధంగా ప్రతి రైతు కచ్చితంగా విత్తనాలు ఎరువులు పురుగు మందులు కొనుగోలు చేసేటప్పుడు రసీదు తీసుకోవాలని సూచించారు. తద్వారా రైతులకు పంట నష్టం అయితే రైతు నష్టపోకుండా నష్టపరిహారాన్ని పొందే అవకాశం ఉందని అదేవిధంగా సాగునీరు అత్యంత ముఖ్యమైనటువంటి పదార్థం దాని వృధా చేయకుండా ఉందాలని తద్వారా రాబోయే తరాలకు నీటి కొరతను అధిగమించవచ్చని రైతులు కచ్చితంగా పంట మార్పిడి చేయాలని తద్వారా నేల ఆరోగ్యాన్ని కాపాడుతూ ఆర్థికంగా రైతులు బలపడాలని సూచించారు అదేవిధంగా చెట్లను పెంచాలని తద్వారా వాయు కాలుష్యాన్ని తగ్గించవచ్చు అని సూచించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ సిహెచ్ రాములు,డాక్టర్ పి ప్రశాంత్ ,మండల వ్యవసాయ అధికారి పి.యాదగిరి వ్యవసాయ విస్తరణ అధికారి జి.ప్రవళిక, అదేవిధంగా వ్యవసాయ విద్యార్థులు ప్రియా, దీపిక మరియు రైతు సోదరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీఖాళీగా ఉన్న అద్దె గదుల బహిరంగ వేలం



పులివెందుల (కదిలించే వార్త) మే 08: పులివెందుల మున్సిపాలిటీకి సంబంధించి ఖాళీగా ఉన్న గదులకు మున్సిపల్ కమిషనర్ రాముడు బహిరంగ వేలం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీకి సంబంధించి దాదాపు 90 గదులకు వేలం పాట నిర్వహించారు. ఈ వేలంపాటలో ముగ్గురు మాత్రమే గదులను దక్కించుకున్నారు. మిగతా గదులకు వేలం పాట కు ఎవరు రాకపోవడంతో మరొకసారి వేలం నిర్వహిస్తామని కమిషనర్ తెలిపారు. మున్సిపల్ గదులలో మాంసపు దుకాణాలు, హోటల్స్,పేలుడు దుకాణం, మద్యం, గోడౌన్ వంటివి ఏర్పాటు చేయకూడదని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బండి రామకృష్ణారెడ్డి, ఉచిత మజ్జిగ చలివేంద్రం నిర్వాహకులు



పులివెందుల (కదిలించే వార్త) మే 08: తాను జీవించినన్నంతవరకు, తన సతీమణి స్మారకార్థం ప్రతియేటా, స్వంత ఖర్చులతో, తనకుటుంబసభ్యుల సహకారంతో నిరంతరాయంగా మజ్జిగ చలివేంద్రాన్ని కొనసాగిస్తానని,ఇక్కడ చల్లని మజ్జిగ త్రాగిన బాటసారులంతా మజ్జిగదాతా! సుఖీభవ! అని దీవిస్తూ వెళ్తుండడం తనకు ఉత్సాహస్తూ, వ్యయప్రయాసలు మరిచిపోయేలా, మరింత సేవాతత్పరత పెంపొందించుకొనేలా శక్తినిస్తోంది. తాను ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్ర నిర్వహణలో తనకు నెలరోజుల పాటు అన్ని విధాల సహాయ,సహకారాలు అందించిన తన కుటుంబసభ్యులు, హితులు, సన్నిహితులు, మిత్రులు, ప్రజలందరికీ ధన్యవాదాలు తెలుపుకున్నారు.


# సాయినాధునికి ప్రత్యేక పూజలు

## భక్తులకుఅన్నదాన కార్యక్రమం



పులివెందుల (కదిలించే వార్త) మే 08: పులివెందుల పట్టణంలోనిపాత్తపల్లె రోడ్డు సమీపంలో కొలువై ఉన్న మెట్టుమొదటి శిరిడి సాయిబాబా ఆలయంలో గురువారాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయాన్నే స్వామివారికి ఆలయ అర్చకులు మరళి స్వామి పంచామృత అభిషేకం సహస్రనామార్చన ప్రత్యేక అలంకరణ మంగళహారతులు తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనాన్ని కలిగించారు. అనంతరం ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య మాట్లాడుతూ ఎంతో పురాతనమైన ప్రసిద్ధిగాంచిన పులివెందులలో మెట్ట మొదట కొలువై ఉన్న శ్రీ శిరిడీ సాయిబాబా ఆలయంలో ప్రతి గురువారం భక్తుల సహాయ సహకారాలతో పెద్ద సంఖ్యలో అన్నదాన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, స్వామివారిపై ఎంతో నమ్మకముతో ఆలయానికి వచ్చి భక్తులు తమ ముక్కులు చెల్లించుకుని పూజలు నిర్వహించడం జరుగుతోందని తెలియజేశారు . అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాయి సేవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బీటెక్ విద్యార్థి ప్రాణం తీసిన ఈత సరదా.!



పులివెందుల (కదిలించే వార్త) మే 08: పులివెందుల మండలం రాయలపురం గ్రామ సమీపంలో బ్రిడ్జి వద్ద ఉన్న కుంటలో ఈతకు వెళ్లి బీటెక్ చదువుతున్న విద్యార్థి మృతి చెందిన సంఘటన గురువారం చోటు చేసుకోవడం జరిగింది.. వివరాల లోకి వెళితే పెద్ద రంగాపురం గ్రామానికి చెందిన విద్యార్థిగా స్థానికులు గుర్తించారు. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని బంధుమిత్రులు తెలిపారు.

## కత్తితో బెదిరించి... బంగారు చైన్ చోరీ



తొండూరు (కదిలించే వార్త) మే 08: తొండూరు మండలం మదురు-దొండ్లవాగు గ్రామాల మార్గ మధ్యలో గుర్తుతెలియని వ్యక్తి మహిళను కత్తితో బెదిరించి రెండు తులాల బంగారు చైన్ అపహరించాడు. బాధిత మహిళా తొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏఎన్ఎంగా పని చేస్తున్నారు. డ్యూటీ మీద మదురుకు వెళ్లే సమయంలో ఈ చోరీ జరిగినట్లు ఆమె తెలిపారు. వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేసి కేసు నమోదు చేస్తున్నట్లు తెలిపారు.

## ఆర్థిక సహాయం అందించిన పగడాల కాళీ ప్రసాద్

ఆత్మకూర్/ (కదిలించే వార్త) మే 08: ఆత్మకూరు మండలంలో హౌజ్ బుజుర్గ్ గ్రామానికి చెందిన షేక్ వలి(కమలాపూర్) మరియు నీరుకులపేట గ్రామానికి చెందిన మండల అయిలయ్య ఇటీవల వివిధ కారణాలతో మృతిచెందగా తెలుసుకొన్న బిజెపి రాష్ట్ర నాయకులు పరకాల నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యేపగడాల కాళీ ప్రసాద్ రావు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,మృతికి సంబంధించిన కారణాలు తెలుసుకొని వారి కుటుంబసభ్యులకు సంతాపం తెలియజేసి ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు నమిండ్ల రవి ,మాజీ అధ్యక్షులు బలంతుల రాజు, సీనియర్ నాయకులు బొల్లపల్లి రాజు గౌడ్, పిసాల సాంబయ్య, మాజీ ఎంపిటిసి మానగాని శంకర్ ,బూత్ అధ్యక్షులు ఎస్స.సర్వార్ హిమామ్ పాషా , కొలగాని సుధాకర్, బొల్లికొండ వెంకటేశ్వర్లు, మంగ మల్లికార్జున్, ముదిగిరి మొగిలి, కొలగాని రాజేందర్, మంగ బాలరాజు, ఉప్పుగల్ల సురేందర్ రెడ్డి, మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీసిటీలో ఎల్ జి భారీ పరిశ్రమకు మంత్రి లోకేష్ భూమిపూజ

– ఎపిని ఎలక్ట్రానిక్స్ పవర్ హౌస్ గా మార్చేందుకు బాటలు

– పారిశ్రామిక పురోగతికి చుక్కానిలా శ్రీసిటీ : మంత్రి లోకేష్




శ్రీసిటీ (కదిలించే వార్త) మే 08: ఉద్యోగాలు, ఆవిష్కరణల ద్వారా ఆంధ్రప్రదేశ్ ను ఎలక్ట్రానిక్ పవర్ హౌస్ గా మార్చేందుకు బాటలు వేస్తున్నామని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్స్, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ అన్నారు. దక్షిణ కొరియాకు చెందిన అంతర్జాతీయస్థాయి ఎలక్ట్రానిక్స్ గృహోపకరణాల తయారీ సంస్థ ఎల్ జి ఎలక్ట్రానిక్స్ శ్రీసిటీ యూనిట్ కు గురువారం ఉదయం లోకేష్ భూమిపూజ చేశారు. మంత్రికి శ్రీసిటీ చైర్మన్ శ్రీనిరాజు, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ.... మేము ఈరోజు ఎల్ జి యూనిట్ కు మాత్రమే కాదు - ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు కోసం కొత్త పునాదులు వేస్తున్నాం. ఇది మన రాష్ట్రంతోపాటు భారతదేశ పారిశ్రామిక వృద్ధి, సాంకేతిక పురోగతిలో ఒక మైలురాయి. ?5,000 కోట్లకు పైగా పెట్టుబడితో ఎలక్ట్రానిక్స్ ఆంధ్రప్రదేశ్‌కు ప్రపంచ స్థాయి




తయారీ యూనిట్‌ను తీసుకురావడమే గాక ఎపిని పెట్టుబడుల గమ్యస్థానంగా ప్రపంచ విశ్వాసాన్ని పునరుద్ఘాటిస్తోంది. మేడ్ ఇన్ ఆంధ్ర నుండి మేడ్ ఫర్ ది వరల్డ్ వరకు మా జైత్రయాత్ర కొనసాగుతుంది. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తొలి ప్రధాన విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల్లో ఒకటిగా ఎల్ జి శ్రీసిటీ యూనిట్ ఆవిష్కృతమైంది. పారిశ్రామిక రంగంలో ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుపై చంద్రబాబునాయుడు గారి నిబద్ధతకు ఇది అద్దం పడుతోంది. మేము సులభతరమైన వ్యాపారానికి హామీ ఇవ్వడమేగాక స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలను అనుసరిస్తున్నాం. శ్రీసిటీలో ఎలక్ట్రానిక్స్ అత్యాధునిక తయారీ కర్మాగారానికి శంకుస్థాపన కార్యక్రమం సందర్భంగా మీ ముందుకు రావడం గొప్ప గౌరవంగా భావిస్తున్నాను.

%హా+% మరియు దాని విక్రేత కంపెనీల నాయకత్వ బృందాలు, భాగస్వాములందరికీ హృదయపూర్వక స్వాగతం పలుకుతున్నాను. మేము కేవలం కర్మాగారాలను నిర్మించడం లేదు, రాష్ట్ర భవిష్యత్తును నిర్మిస్తున్నాం. %హా+% ఫ్యాక్టరీ అధునాతన గృహోపకరణాలైన రిఫ్రిజిరేటర్లు, ఎయిర్ కండిషనర్లు, వాషింగ్ మెషీన్లు స్మార్ట్, ఇంధన - సమర్థవంతమైన సాంకేతికతతో ఉత్పత్తులను అందిస్తుంది. ఒక స్మార్ట్ ఫ్యాక్టరీ, ఒక స్మార్ట్ రాష్ట్రం, ఒక స్మార్ట్ దేశం యొక్క సరికొత్త ప్రయాణం ఈరోజు ప్రారంభమవుతుంది. ఇది కేవలం తయారీ గురించి కాదుఇది జీవన భవిష్యత్తును రూపొందించడం గురించి. ఇది ఉద్యోగాలను సృష్టించడం, మన యువతకు సాధికారత కల్పించడం, జీవితాలను మార్చడం గురించి. ఎల్ జి, దాని అనుబంధ కంపెనీల ద్వారా భవిష్యత్తులో ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 10 వేల ఉద్యోగాలను సృష్టిస్తుంది. ఇది స్థానిక ఆర్థిక వ్యవస్థపై గణనీయమైన భారీ ప్రభావాన్ని చూపుతుంది. ఇది ఆంధ్రప్రదేశ్ యువతకు కలల సాకార క్షణం. సప్లయ్ చైన్ ను మరింత బలోపేతం చేయడమేగాక దిగుమతిపై ఆధారపడటాన్ని తగ్గించే హైటెక్ యూనిట్ అని ఆయన పేర్కొన్నారు.

### పారిశ్రామిక పురోగతికి చుక్కానిలా శ్రీసిటీ..

శ్రీ సిటీ పారిశ్రామిక పురోగతికి ఒక చుక్కానిలా మారింది. ఇలాంటి ప్రాజెక్టులతో మేము మేము ఎపి భవిష్యత్తును నిర్మిస్తున్నాం, స్మార్ట్ ఉద్యోగాలను సృష్టిస్తున్నాం, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక చరిత్రలో ఒక సరికొత్త అధ్యాయాన్ని లిఖిస్తున్నామని లోకేష్ అన్నారు. శ్రీసిటీ ఎల్ జి ప్లాంట్ ప్రారంభమైతే, దేశానికి అవసరం అయ్యే 70 శాతం ఏసీలు ఇక్కడ నుంచే సరఫరా అవుతాయి. ఎలక్ట్రానిక్స్ తయారీకి ప్రపంచస్థాయి కేంద్రంగా ఎపిని మార్చాలనే మా ఆశయాన్ని ఎల్ జి సంస్థ ముందుకు తీసుకెళ్తోంది. భూసేకరణ, నిర్మాణం నుండి పూర్తి స్థాయి ఉత్పత్తి వరకు - ఈ ప్రాజెక్టు ప్రతి దశలోనూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున తమ నిరంతర మద్దతు అందిస్తామని హామీ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ లో పారిశ్రామికాభివృద్ధికి, అధునాతన ఆవిష్కరణలకు అవసరమైన వాతావరణాన్ని కల్పించడానికి మేం కట్టుబడి ఉన్నామన్నారు. రాబోయే నాలుగేళ్లలో శ్రీసిటీకి తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయం తో డైరెక్ట్ కనెక్టివిటీ కల్పిస్తామని లోకేష్ పేర్కొన్నారు. భారత్ లోని రిపబ్లిక్ కొరియా రాయబారి లీ సియాంగ్ హూ మాట్లాడుతూ... గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారి సహకారంతో ఆంధ్రప్రదేశ్లో తమ దేశానికి చెందిన కియా కంపెనీ ఏర్పాటైంది, ఇప్పుడు ఎల్జి వస్తోంది. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు అన్నివిధాల సహాయ, సహకారాలు అందిస్తున్న చంద్రబాబు నాయుడు గారికి కృతజ్ఞతలు తెలియ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన పలువురు ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య జూనియర్ కళాశాల గుర్తింపు రద్దు చేయాలి..

## ఆర్ ఎస్ యు జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్..






కడప (కదిలించే వార్త) మే 08: కడప నగరంలోని కోటిరెడ్డి సర్కిల్ లో ఉన్న శ్రీ చైతన్య జూనియర్ కళాశాలపై చర్యలు తీసుకోవాలని రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం నాడు కడప నగరంలోని స్థానిక ఆర్ ఐ ఓ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం ఆర్ ఐ ఓ వెంకటసుబ్బయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ యు జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తూ ఒక అపార్ట్మెంట్లో శ్రీ చైతన్య జూనియర్ కళాశాల నిర్వహిస్తూ విద్యార్థులను విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తూ వేలాది రూపాయలు ఫీజులు రూపంలో వసూలు చేస్తున్నారు. ఆ కళాశాలకు సంబంధించి ఆ కళాశాల ప్రాంగణంలోనే ఒక పెద్ద ట్రాన్స్ఫారం ఉండడం వలన విద్యార్థుల ప్రాణాలు తో యాజమాన్యం చల్లగాటం ఆడుతుందని ఆయన అన్నారు. ఆ కళాశాల భవనంలోనే పెద్ద పెద్ద షాపింగ్ కాంప్లెక్స్ లు ఉండడంతో విద్యార్థులకు కళాశాలలోకి ప్రవేశించేటప్పుడు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆ కళాశాలకు పార్కింగ్ స్థలం దొరకకపోవడం వలన విద్యార్థులు రోడ్డుపైన ద్విచక్ర వాహనాలు వదిలి వెళ్తున్నారు. అందువల్ల ట్రాఫిక్ జామ్ అవుతుంది. శ్రీ చైతన్య జూనియర్ కళాశాలకు సంబంధించి ల్యాబ్ లు మరియు గ్రంథాలయం లేకుండానే కళాశాల ఏ విధంగా నిర్వహిస్తారో తెలియని పరిస్థితి. అక్కడ పని చేస్తున్నటువంటి మనోజ్ రెడ్డి అనే వ్యక్తి కేవలం విద్యార్థుల అడ్మిషన్స్ కోసమే అనేక మంది విద్యార్థులను విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేసి మాకు అన్ని సౌకర్యాలు ఉన్నాయని కల్లబొల్లి మాటలు చెప్పి విద్యార్థులు తల్లిదండ్రుల దగ్గర వేలాది రూపాయలు నిలువు దోపిడీ చేస్తున్నారు. ఆ కళాశాలకు సంబంధించి ఏదైనా అగ్నిప్రమాదం జరిగితే విద్యార్థులు భవనంలోంచి బయటకు వచ్చే అవకాశాలు కూడా చాలా తక్కువగా ఉన్నాయి. అప్పట్లో ఉన్న ఆర్ ఐ ఓ రమణ రాజు ఆ కళాశాల ప్రభుత్వ నిబంధనలు ప్రకారం నడవడం లేదని 16 లక్షల రూపాయలు ఫైన్ వేశారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. ప్రాక్టికల్స్ సమయంలో విద్యార్థుల దగ్గర మెటీరియల్ ఫీజు పేరుతో డీన్ విజయభాస్కర్ రెడ్డి విద్యార్థుల దగ్గర 700 రూపాయలు వసూలు చేశారని ఆరోపణలు కూడా అనేకంగా వస్తా ఉన్నాయి. కావున ఆ కళాశాలకు సంబంధించి అనుమతులను వెంటనే పరిశీలించి ఆ కళాశాలపై చట్టబద్ధమైన చర్యలు తీసుకునే విధంగా అధికారులు చేపట్టాలని రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ గా డిమాండ్ చేస్తున్నాము. లేనిపక్షంలో ఆ కళాశాలకు వ్యతిరేకంగా అనేక ఉద్యమాలకు శ్రీకారం చుడతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ నాయకులు గురు, సందీప్, మన్సూర్, కిరణ్, ప్రవీణ్, వంశీ, సుబ్బు పాల్గొన్నారు.

# ఉచిత మజ్జిగచలివేంద్రం ఏర్పాటు ద్వారా ప్రతీయేటా ప్రజాసేవలో బండి రామకృష్ణారెడ్డి కుటుంబంలి

పులివెందుల(కదిలించే వార్త) మే 08: వీరపునాయునిపల్లి మండలం అంకిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బండి రామకృష్ణారెడ్డి పులివెందుల లయోలా పాలిటెక్నిక్ కళాశాలలో అధ్యాపకుడిగా పనిచేసి, పదవివిరమణ పొందారు. అనంతరం పులివెందుల పట్టణంలో ముద్దనూరు రోడ్డులో బి కే ఆర్ ఎం డిగ్రీ కళాశాలను స్థాపించి విద్యార్థులకు ఉన్నత విద్యనందించారు. తరువాత పట్టణంలో పాలవిక్రయకేంద్రాన్ని ఏర్పాటు చేశారు.లి ఆయన సతీమణి బండినాగరత్నమ్మ కరోనాతో 2020 ఏప్రిల్ 9న అనారోగ్యంతో మరణించడం జరిగింది. నాగరత్నమ్మ సోదరుడు ప్రముఖ వైఎస్ఆర్సిపి నాయకుడు నల్లచెరువుపల్లెకు చెందిన రామిరెడ్డి జనార్దన్ రెడ్డి కూడా తన సోదరి మరణించిన కొద్దిరోజులకే కరోనాతో పోరాడి, తరలిరాని లోకాలకు తరలి వెళ్లడం జరిగింది. ఈ అన్నాచెల్లెళ్ల స్మారకార్థం ఏదైనా ఒక మంచి సేవాకార్యక్రమం చేపట్టాలని రామకృష్ణారెడ్డికి ఎప్పటినుండో తలంపు ఉండేది.40 డిగ్రీలపైగా సెంటిగ్రేడ్ ఉష్ణోగ్రతలు నమోదవుతున్న వేసవికాలంలో మెయిన్ బజార్లో తన పాలదుకాణం మీదుగా ఎంతోమంది బాటసారులు, వృద్ధులు, వికలాంగులు, వ్యాధిగ్రస్తులు, మహిళలు ఈరోడ్డులో ఉన్న ప్రభుత్వ వైద్యశాలకు, ప్రభుత్వకార్యాలయాలకు వెళుతూ, వేసవితాపానికి తట్టుకోలేక అపసోపాలు పడుతూ, కొంతమంది వృద్ధులు వడదెబ్బకు గురవడాన్ని చూసి చలించిపోయిన రామకృష్ణారెడ్డి తనఆత్మీయుల స్మారకార్థం ఏప్రిల్, మే నెలల్లో, ఒకనెలరోజులపాటు నిరంతరాయంగా ఉచిత మజ్జిగచలివేంద్రం ఏర్పాటు చేయాలని గొప్ప నిర్ణయం తీసుకున్నారు. ప్రతి ఏడాది తనసతీమణి వర్ధంతి రోజైన ఏప్రిల్ 9 నుండి మే 8 వరకు ఒక నెలరోజులపాటు నాణ్యమైన చల్లని మజ్జిగనందిస్తూ, స్వర్గలోకంలో ఉన్న అన్నాచెల్లెళ్ల ఆత్మశాంతించేలా 2021 ఏప్రిల్ 9 నుండి ఒకమహాయజ్ఞానికి శ్రీకారం చుట్టారు. ప్రతిరోజు 12 నుండి 14 వరకు పెద్దక్యాన్ల నిండా దాదాపు 500 లీటర్ల చల్లని మజ్జిగను రోజుకు 1000 నుండి 1500 మంది బాటసారులకు అందిస్తూ, రోజుకు పదివేలరూపాయల చొప్పున, నెలకు దాదాపు మూడులక్షల రూపాయల వరకు ఖర్చుపెడుతూ, వారిదాహార్తిని తీర్చడం సామాన్యమైన విషయం కాదు. బాటసారులకు చల్లని మజ్జిగన%శీ%దించడమే గాక, పులివెందుల పట్టణంలోని చిన్నన్న రూముల రోడ్డులో ఉన్న భవిత మానసిక వికలాంగుల పాఠశాలకు కూడా ప్రతిరోజు 5 లీటర్ల చొప్పున మజ్జిగను సరఫరా చేస్తూ, దివ్యాంగుల దాహార్తిని తీర్చడం విశేషం. పట్టణంలో ఎక్కువమంది చల్లని మంచినీటి చలివేంద్రాలు ఏర్పాటచేశారు. కానీ నెలరోజుల పాటు చల్లని మజ్జిగను నియోజకవర్గంలో ఎవరూ అందించలేదు. గతంలో ఒకస్వచ్ఛందసంస్థ మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినప్పటికీ, దాతల సాయంతో ఆకార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది. బండిరామకృష్ణారెడ్డి ఎవరివద్ద కూడా ఎటువంటి విరాళాలు సేకరించకుండా, ఎవరి భాగస్వామ్యాన్ని స్వీకరించకుండా, తానేస్వయంగా ప్రతియేడాది మూడు లక్షలకు పైగా వ్యయాన్ని భరిస్తూ, ఈ మహత్కార్యాన్ని చేపట్టడం చిన్నవిషయమయితే కాదు. ఆయన కుమారులు బండి ప్రదీప్ రెడ్డి, బండి కృష్ణ కిషోర్ రెడ్డి, మనవడు బండి వంశీకృష్ణారెడ్డి తదితరులు కూడా ఈసేవాకార్యక్రమంలో ముఖ్య భూమిక పోషిస్తుండడం విశేషం.

# 20 లక్షలతో సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేసిన

## - ఎమ్మెల్యే చైతన్య రెడ్డి



కడప (కదిలించే వార్త) మే 08: చింతకొమ్మాదిన్నె మండలం ఇందిరా నగర్ కార్పొరేషన్ పరిదిలో 20 లక్షలతో సీసీ రోడ్లు కు కమలాపురం శాసనసభ్యులు పుత్తా చైతన్య రెడ్డి శంకుస్థాపన చేశారు.అనంతరం ఎమ్మెల్యే చైతన్య రెడ్డి మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం ఇందిరా నగర్ అభివృద్ధి గాలికి వదిలేసింది ఇక్కడ అందరూ కొత్తవారు ఓట్లు రావు అని వారికీ అనుకూలంగా ఉన్న వారికే పనులు చేశారన్నారు. మేము ఆలా కాకుండా ఒక ప్రణాళిక రూపొందించి ఇందిరా నగర్ ను అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. ఇక్కడే కాకుండా ఇందిరా నగర్ లో మరో అయిదు చోట్ల సీసీ రోడ్లు, డ్రైనేజి, మంచి నీటి పైపు లైన్ పనులు త్వరలో మొదలు పెడతామని తెలిపారు.తధనంతరం ఇందిరా నగర ప్రజల సమస్యలు తెలుసుకోని సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారం చూపి కానివి త్వరగా పని చేసి వారికీ పరిష్కారం చూపించాలి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధికారులు పాల్గొన్నారు.

# పార్శిల్ కంటైనర్ కింద పడి ముగ్గురు వ్యక్తులు మృతి

## అలుముకున్న విషాద ఛాయలు





వేంపల్లె (కదిలించే వార్త) మే 08: పెండ్లిమర్రి మండలం కొత్తూరు వద్ద గురువారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు మృతి చెందారు. దీంతో వేంపల్లెలోని మృతుల కుటుంబాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి. వివరాల్లోకి వెళ్తే వేంపల్లె శ్రీరాంనగర్ గుట్టకు చెందిన బాలయ్య (50), రాజీవ్ నగర్ కాలనీకి చెందిన సిద్ద మల్లికార్జున (46), అన్నమయ్య జిల్లా మదనపల్లెకు చెందిన మల్లికార్జున(30) అనే ముగ్గురు వ్యక్తులు మోటర్ బైకులో పని నిమిత్తం నందిమండలంకు బయలు దేరారు. పార్శిల్ కు సంబంధించిన కంటైనర్ కూడ కడప వైపున వెళ్లుతుండగా అ కంటైనర్ వెనుక మోటర్ బైకులో వెళ్లుతున్న ముగ్గురు ప్రమాదవశాత్తు పెండ్లిమర్రి మండలం కొత్తూరు గ్రామం వద్దకు రాగానే పార్శిల్ కంటైనర్ వెనుక టైర్లు కింద పడ్డారు. దీంతో మోటర్ బైకులో ఉన్న వారు రోడ్డుపై పడడంతో తలకు బలమైన గాయం అయ్యి రాజీవ్ నగర్ కాలనీకి చెందిన సిద్ద మల్లికార్జున మృతి చెందగా మదనపల్లెకు చెందిన మట్లి మల్లికార్జున అనే మరో వ్యక్తి తలపై కంటైనర్ ఎక్కడంతో మెదడు బయటికి వచ్చి మృతి చెందాడు. శ్రీరాంనగర్ కు చెందిన బాలయ్య అనే వ్యక్తికి తీవ్ర గాయాలు కావడంతో వేంపల్లెలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేస్తుండగా మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. మదనపల్లెకు చెందిన మల్లికార్జున, శ్రీరాంనగర్ కు చెందిన బాలయ్యలు ఇరువురు బంధువులు కావడంతో మదనపల్లెకు చెందిన మల్లికార్జున వేంపల్లెలోని బాలయ్య ఇంటికి రావడం జరిగింది. అలాగే రాజీవ్ నగరక కు చెందిన సిద్ద మల్లికార్జున కూడా వీరికి స్నేహితుడు కావడంతో ముగ్గురు కలిసి మోటర్ బైకులో పని నిమిత్తం ఇంటి నుండి పెండ్లిమర్రి మండలంలోని నందిమండలంకు బయలుదేరి వెళ్లినట్లు తెలిపారు. రాజీవ్ కాలనీలోని సిద్ద మల్లికార్జున కు భార్యతో పాటు ముగ్గురు పిల్లలు ఉన్నట్లు బంధువులు తెలిపారు. బాలయ్య, మట్లి మల్లికార్జున ఇరువురు మగ్గం పని చేసుకొని జీవిస్తున్నారు. సిద్ధ మల్లికార్జున కూలి పని చేసుకుని జీవనం సాగిస్తున్నారు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని రోడ్డు ప్రమాదంపై దర్యాప్తు చేస్తున్నారు. ముగ్గురు వ్యక్తులు ఒకేసారి మృత్యువాత పడడంతో మూడు కుటుంబాల్లో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి.



## వైద్యారోగ్య శాఖ ఉద్యోగులందరి సర్టిఫికేట్లు పునఃపరిశీలన చేయాలి: ఏఐవైఎఫ్

ప్రైవేటు ఆసుపత్రుల మెడికల్ మాఫియాని అరికట్టాలి

ఏఐవైఎఫ్ డిమాండ్..




కడప (**కదిలించే వార్త**) **మే 08:** ప్రభుత్వ వైద్యశాలలో నకిలీ ఉద్యోగులను పసిగట్టి విధుల నుంచి తొలగించి అదేవిధంగా ప్రైవేటు ఆసుపత్రుల మెడికల్ మాఫియాని అరికట్టాలని అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ కడప జిల్లా అధ్యక్షులు పెద్దులపల్లి ప్రభాకర్ డిమాండ్ చేశారు. గురువారం మీ సందర్భముగా ఆయన మీడియాతో మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా జిల్లా వైద్యశాఖ అధికారి కార్యాలయంలోనే నకిలీ సర్టిఫికెట్లతో విధులు నిర్వహిస్తున్న సూపర్ వైజర్ ను నాలుగేళ్లుగా గుర్తించలేకపోవడం బాధాకరం. ఈ విధంగా జరగడం వలన నాలుగు సంవత్సరాలుగా ప్రభుత్వ సొమ్ము నకిలీ సూపర్ వైజర్ జీతాల రూపంలో ఇవ్వడంతో ప్రభుత్వ సొమ్ము బుగ్గిపాలు అయిందని ఆయన ఆరోపించారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా వేలల్లో ప్రైవేట్ హాస్పిటల్లు ఉన్నాయని ఇవే కాకుండా ఆర్.ఎం.పి డాక్టర్లు క్లినిక్ లు పెట్టుకొని వచ్చీ రాని చదువులతో ప్రజలను మోసం చేస్తున్నారని ప్రైవేటు ఆసుపత్రిలో అయితే ఒపి నుండి మొదలు పేషెంట్ డిశ్చార్జ్ అయ్యేవరకు హాస్పటల్ సిబ్బంది,డాక్టర్ ఫీజు, ల్యాబ్టెస్టులు, మెడిషన్ పేరుతో వేలల్లో డబ్బులు వసూలు చేస్తూ కనీసం రిసిప్ట్ కూడా ఇవ్వకుండా పేద ప్రజల రక్తాన్ని జలగల్ల పీల్చుకు తింటున్నారనీ ఆయన అన్నారు. జిల్లా కేంద్రంలో కొన్ని హాస్పిటల్లు ల్యాబ్ టెస్టుల్లో ఒక్కో టెస్టుకు ఒక్కో అమౌంట్ తో బోర్డులు పెట్టి మరి డబ్బులు డిమాండ్ చేస్తూ పేద ప్రజల రక్తాన్ని జలగలా ప్రైవేటు హాస్పిటల్ యాజమాన్యం పీల్చుకు తింటుందని ఆయన పేర్కొన్నారు. దీనికి కారణం జిల్లా వైద్య శాఖ అధికారి ప్రైవేటు ఆసుపత్రులపై పర్యవేక్షణ లేని కారణంగానే ఈ విధంగా ప్రైవేటు డాక్టర్లు చేస్తున్నారని, అదేవిధంగా సొంత కార్యాలయంలోనే నకిలీ సర్టిఫికెట్లతో ఉద్యోగం చేస్తుంటే గుర్తించలేని జిల్లా వైద్యాధికారి జిల్లాలో ప్రైవేట్ హాస్పిటల్ల దందాను ఏ విధంగా పసిగడతారని ఆయన ఎద్దేవా చేశారు. నకిలీ సర్టిఫికేట్ ఉద్యోగి విషయంలో జిల్లా వైద్య శాఖాధికారి నిర్లక్ష్యమే అని దీని పట్ల వైద్యాధికారి నీ భాద్యుని చేస్తూ అధికారిపై విచారణ చేసి రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి చర్యలు తీసుకోవాలని, జిల్లాలో వైద్యాధికారి కార్యాలయంలో రిమ్స్ లో జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో పనిచేస్తున్న సిబ్బంది యొక్క సర్టిఫికెట్లను పున పరిశీలన చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేకపోతే అఖిల భారత యువజన సమాఖ్య కడప జిల్లా సమితి జిల్లాలోని అన్ని ప్రజాసంఘాలను కలుపుకొని ప్రత్యక్ష ఆందోళనలకు దిగుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా సమితి సభ్యులు శివతేజ, అరుణ్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదుల స్థావరాలను ధ్వంసం చేయడం హర్షనీయం

వైయస్సార్సీపీ రాష్ట్ర నూర్ భాషా సంఘ అధ్యక్షుడు



పులివెందుల (**కదిలించే వార్త**) **మే 08:** పహా ల్గాం ఉగ్రవాదుల దాడికి ప్రతీకారంగా భారత ప్రభుత్వం నిర్వహించిన సిందూర్ ఆపరేషన్ ద్వారా పాకిస్తాన్లో తలదాచుకుంటున్న స్థావరాలను ధ్వంసం చేయడం హర్షనీయ మనివైయస్సార్సీపి రాష్ట్ర నూర్ భాషా సంఘం అధ్యక్షుడు ఓతూరు రసూల్ అన్నారు. గురువారంఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ ఆపరేషన్ ద్వారా దాదాపు 90 మంది ఉగ్ర వాదులను హతమార్చడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పాకిస్తాన్ పౌరులకు నష్టం కలగ కుండా కేవలం ఉగ్రవాదుల స్థావరాలనే లక్ష్యం గా చేసుకొని దాడి చేయడంలో భారత దేశ ఆర్మీ ఎంతో నైపుణ్యత ప్రదర్శిం చిందని అన్నారు. భారత్ దేశం అనవసరంగా ఏ దేశంపై కూడా దాడి చేయదని ఒకవేళ ఎవ రైనా భారతదేశంపై దాడికి ప్రయత్నం చేస్తేతగిన గుణపాఠం చెబుతుందని తెలిపారు. రాబోయే భావితరాలకు ఆదర్శప్రాయంగా భారతదేశం నిలుస్తోందని అన్నారు.

## ఛాయాపురంలో సీఎం రైతులకు ఏమి భరోసా ఇస్తార్

వైఎస్సార్ సీపీ విద్యార్థి విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు మంజునాథ్ రెడ్డి





కూడేరు (**కదిలించే వార్త**) **మే 08:** హంద్రీనీవా కాలువకు లైనింగ్ పనులు చేయిస్తూ కరువు జిల్లా రైతులకు సీఎం చంద్రబాబు అన్యాయం చేశారని వైయస్సార్ సిపి విద్యార్థి విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు మంజునాథ్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. కరువు రైతులకు ఆన్యాయం చేసి మళ్లీ వజ్రకరూరు మండలం చాయాపురానికి ముఖ్యమంత్రి చంద్రబాబు ఏ మొహం పెట్టుకొని వస్తాడని గురువారం కూడేరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ప్రశ్నించారు. జిల్లాకి సంబంధించిన టిడిపి ఎమ్మెల్యేలు, ఎంపీలు లైనింగ్ పనులను వ్యతిరేకి స్తున్నారన్నారు. సీఎం చంద్రబాబు కేవలం తన సొంత నియోజకవర్గ ప్రాంతానికి నీరు తీసుకుపోవాలన్న స్వార్థంతోనే లైనింగ్ పనులకు శ్రీకారం చుట్టారని మండిపడ్డారు. లైనింగ్ పనులు చేయడం వల్ల భూగర్భ జలాలు అడుగంటి రైతులు తీవ్రంగా రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని సీఎం చంద్రబాబు నాయుడు లైనింగ్ పనులు ఆపేందుకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవస్థానం ధర్మకర్త తలారి పరుశు రాముడు కు దేవరకొండ మండలం శ్రీ చెన్నకేశవ స్వామి ఉత్సవాలకు కరియోమల గ్రామస్తుల ఆహ్వానం



నరసాపురం (**కదిలించే వార్త**) **మే 08:** శ్రీశ్రీశ్రీ లక్ష్మీనారాయణ స్వామి రాతి దేవస్థానంలో స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి దేవరకొండ మండలం కరియోమల గ్రామస్తులు సర్పంచ్ శ్రీనివాసులు మరియు గ్రామ పెద్దలు రావటం శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దర్శించి అనంతరం ఈనెల మా కరివేముల గ్రామం నందు శ్రీ చెన్నకేశవ స్వామి తిరునాళ్లు 16.5.25 శ్రీ చెన్నకేశవ స్వామి కళ్యాణ మహోత్సవం గ్రామోత్సవము జరుగుతున్నది కావున శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఉత్సవ మూర్తులు కూడా మా దేవస్థానానికి రావాలని శ్రీ చెన్నకేశవ స్వామి తో





పాటుగా శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి కళ్యాణం కూడా జరిపించాలని ఆలయ కమిటీ గ్రామ పెద్దలు ఇక్కడకు రావడం శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయ ధర్మకర్తలు తలారి శకుంతలమ్మ పరశురాముడు కలవడం జరిగినది మాట్లాడుతూ తలారి పరుశురాముడు మాట్లాడుతూ కరియోమల గ్రామం నుండి వచ్చిన గ్రామస్తులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ శ్రీ చెన్నకేశవ స్వామి కళ్యాణం తో పాటు శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి కళ్యాణం కూడా నిర్వహించాలనే మీ మంచి సంకల్పానికి తప్పకుండా శ్రీ లక్ష్మీనారాయణ స్వాములు వారు మీ గ్రామా శాంతి ప్రజల సుఖశాంతుల కోసం వస్తారని తెలపడం జరిగినది ఈ కార్యక్రమంలో

# ఆశా వర్కర్స్ యూనియన్ 3వ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి

80 నుంచి రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఎస్.

వెంకటసుబ్బయ్య ఆశాలకు పిలుపు.

మే 20న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం

చేయండి కార్మికులకు

ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి కే.స్రవంతి పిలుపు..



కడప (**కదిలించే వార్త**) **మే 08:** ఆశా వర్కర్స్ యూనియన్ మూడవ రాష్ట్ర మహాసభలు ఆగస్టు 30 ,31 తేదీలలో కడపలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఏఐటీయూసీ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఎస్ . వెంకటసుబ్బయ్య తెలిపారు. రాష్ట్ర మహాసభలు జయప్రదాయాన్ని ఆకాంక్షిస్తూ ఆహ్వాన సంఘం సన్నాహక సమావేశం స్థానిక ప్రెస్ క్లబ్ లో రాష్ట్ర అధ్యక్షురాలు పి. సుభాషిణి అధ్యక్షతన జరిగినది. మహాసభలో గోడపత్రాలను ఆవిష్కరించి అనంతరం జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్. వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ గత 17 సంవత్సరాలుగా గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో గర్భవతులకు బాలింతలకు నవజాత శిశువులకు వైద్య సేవలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్న ఆశా కార్యకర్తలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని తెలిపారు. ఆశాలతో సంక్షేమ పథకాలను ప్రజలలోనికి తీసుకెళ్లడంలో ఆశాలు విశేషమైన కృషి చేస్తున్నారని అన్నారు. ఆశా కార్యకర్తలకు గుర్తింపు లేకుండా ఉన్నదని అన్నారు. ఆశా కార్యకర్తలను కార్మికులుగా గుర్తించాలని కనీస వేతనం 26,000 ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని మెడికల్ ఉద్యోగులుగా గుర్తించాలని సాధారణ సెలవులు మెటర్నటీ సెలవులు గ్రాడ్యుటి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని గత 16 సంవత్సరాలుగా పోరాటాలు చేయడం జరుగుతుందని అన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నాయని అన్నారు.గత ఎన్నికల్లో కేంద్రంలో బిజెపి కూటమి, రాష్ట్రంలో ఎన్డీఏ కూటమీ ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఆశా కార్యకర్తలు కరోనా కష్టకాలములో ప్రజలకు విశేషమైన సేవలు అందించారని ప్రభుత్వాలు కొనియాడాయి తప్ప వారి సమస్యలు పరిష్కరించలేదని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ప్రమాణ పనికి సమాన వేతనం ఇవ్వాలని కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించబోవు పి అర్జీల ప్రకారం 35వేల రూపాయలు వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆశాలపట్ల ప్రభుత్వాలు నిర్లక్ష్యంతో ఉన్న తరుణంలో ఈ మహాసభలు ఆశల సమస్యల పరిష్కార ఉద్యమ వేదికలుగా ఉంటాయని అన్నారు. రాష్ట్ర కార్యదర్శి కే స్రవంతి మాట్లాడుతూ స్కీం వర్కర్లైన ఆశా, అంగన్వాడీ, మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 20వ తేదీన దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశానంతరం ఆహ్వాన సంఘాన్ని ఏర్పాటు చేయడం జరిగినది. ఆగస్టు 30 31 తేదీలలో జరుగు రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఆఫీస్ బ్యానర్లు చాముండేశ్వరి, నాగవేణి, వేదవతి, ఏఐటీయూసి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుంటి. వేణుగోపాల్, ఎల్. నాగ సుబ్బారెడ్డి, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కే.సి. బాదుల్లా, ఏఐటియుసి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు మాదిరాజు గంగాధర్, ఏఐటీయూసీ జిల్లా నాయకులు పి. చంద్రశేఖర్, ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు యు. మరియమ్మ, కే. కల్పన, జిల్లా కోశాధికారి సి. అమ్ములు, ఎఐటియుసి నగర అధ్యక్షులు పిచ్చినేని సుబ్బరాయుడు యూనియన్ నగర అధ్యక్ష కార్యదర్శులు బి. శాంతమ్మ ,ఏ. ఎల్ .నరసమ్మ, జిల్లా ఉపాధ్యక్షులు అనసూయ శోభారాణి ,సుధారాణి, శ్రీదేవి మధ్యాహ్న భోజనం కార్మిక సంఘం జిల్లా అధ్యక్షురాలు కామాక్షమ్మ, మేరీ, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర కార్యదర్శి తారక రామారావు, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న 20 శాతం నిరుపేదలకు బలమైన

# సాంఘిక సంక్షేమ కార్యక్రమాల ద్వారా చేయూత

జిల్లాలో ఇప్పటివరకు 68,379 బంగారు

కుటుంబాలను గుర్తించాం

సమాజంలోని సంపన్న వర్గాలైన ఎన్ఆర్ఐలు,

పారిశ్రామికవేత్తలు, పైస్థాయి ఉద్యోగులు, స్వచ్ఛంద

సంస్థలు, ఉన్నత స్థాయిలో ఉన్న 10 శాతం వక్తులను

గుర్తించి వారి ద్వారా దిగువ ఉన్న 20 శాతం

కుటుంబాలకు సహాయం అందించేలా చర్యలు

ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడేప్పుడు

తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

ప్రెస్ కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్

డాక్టర్ వినోద్ కుమార్.వి,



అనంతపురం, (**కదిలించే వార్త**) **మే 08:** అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో గురువారం జీరో పావర్టీ పి4 బంగారు కుంటుంభం మార్గదర్శి కార్యక్రమం, అకాల వర్షాల వల్ల వచ్చే ఉరుములు, మెరుపుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం, దాతల, ప్రజల భాగస్వామ్యం - ప్రభుత్వ విధానమని, రాష్ట్రంలోని దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న 20 శాతం నిరుపేదలను, బలమైన సాంఘిక సంక్షేమ కార్యక్రమాల ద్వారా చేయూతనిచ్చి వారిని దారిద్ర్యం నుండి బయటపడేలా రాష్ట్ర ప్రభుత్వం ఒక క్రొత్త విధానానికి 'శ్రీకారం' చుట్టిందన్నారు. 'వికసిత్ భారత్' లో భాగంగా 'స్వర్ణాంధ్ర ఏ 2047' క్రింద రాష్ట్రాన్ని రూ.2.4 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్ది మన రాష్ట్ర తలసరి ఆదాయాన్ని %వి%43,000 లకు (సుమారు రు.50,00,000) పెంచడానికి మన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పథకాలను రచించిందని, 'స్వర్ణాంధ్ర ఏ 2047' దార్శనికతలో భాగంగా మన ముఖ్యమంత్రి 10 సూత్రాలను' రూపొందించడం జరిగినది, అందులో అతి ముఖ్యమైనది "పేదరిక నిర్మూలన" అని అన్నారు.స్వర్ణాంధ్ర ఏ 2047' లో భాగంగా అతి ముఖ్యమైన ఈ "పేదరిక నిర్మూలన" లక్ష్యాన్ని చేరుకోవడానికి కేవలం ప్రభుత్వమే కాకుండా సమాజం యొక్క సమిష్టి కృషి కూడా చాలా అవసరమన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ (%ూ%4 పాలసీ) అనే విధానాన్ని అమలులోకి తెచ్చిందని, దీని ద్వారా దాతల వనరులను, సేవలను ఒక భాగస్వామ్య విధానంలో వినియోగించుకొని తద్వారా వచ్చే ఉత్పాదకతను ప్రజలు ఉపయోగించుకొనేలా చేసి పేదరికాన్ని నిర్మూలించడానికి పథకాలు రచిస్తోందన్నారు. ఇందులో భాగంగా సమాజంలోని సంపన్న వర్గాలైన %చీ=×%లు, పారిశ్రామికవేత్తలు పైస్థాయి ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థలు, సమాజంలో ఉన్నత స్థాయిలో ఉన్న 10 శాతం వక్తులను గుర్తించి వారి ద్వారా సమాజంలో దిగువ ఉన్న 20 శాతం కుటుంబాలకు సహాయం అందించడం జరుగుతుందన్నారు. అంతిమంగా సంపన్న కుటుంబాలు సాంప్రదాయ దాతృత్వాన్ని అధిగమించి, గొప్ప నిబద్ధతతో వ్యవహరించి అణగారిన కుటుంబాన్ని తమ స్వంత కుటుంబముగా దత్తత తీసుకొని, వారి ఆర్థిక, ప్రణాళిక, విద్య మరియు కెరీర్ ఎంపికలపై సమాచారంతో కూడిన నిర్ణయాలు తీసుకోవడంలోను, కష్టాల్లో ఉన్న వారి పిల్లల విద్యకు నిధులు సమకూర్చడంలోను, సూక్ష్మ తరహా పరిశ్రమలు ప్రారంభించడానికి స్వయం సహాయక బృందాల సభ్యులకు ఆర్థిక లేదా వస్తుపరమైన రూపాలలో సహాయం అందించడంలోను, యువత దీర్ఘకాలిక ఆర్థిక స్థిరత్వానికి దారితీసే ఉద్యోగాలను పొందడంలోను, వృత్తిపరమైన నైపుణ్యత కలిగిన వారు ఉపాధి అవకాశాలను సులభతరం చేస్తూ సహాయపడంలోను, ప్రతి కుటుంబం ప్రభావవంతమైన ఫలితాలను సాదించడానికి విభిన్న మార్గాలను దాతృత్వ విలువలతో కూడిన %ూ%4 సహకరిస్తుందన్నారు. సంపన్న వర్గాలైన 10 శాతం మందిని మార్గదర్శులుగా, దిగువ ఉన్న 20 శాతం కుటుంబాలను బంగారు కుటుంబాలుగా నిర్వచించడం జరిగిందని, ప్రభుత్వం దగ్గర వున్న డాటా మరియు సర్వేల ఆధారంగా బంగారు కుటుంబాలను గుర్తించడం జరిగిందని, జిల్లాలో ఇప్పటివరకు 68,379 బంగారు కుటుంబాలను గుర్తించడం జరిగిందన్నారు .బంగారు కుటుంబాలను మార్గదర్శకులతో అనుసందానం చేయడనికిగాను ప్రత్యేకంగా అనే వెబ్ సైటును ప్రభుత్వము రూపొం దించిందని, బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవాలనుకునే మార్గదర్శకులు ఈ వెబ్ సైటులో రిజిస్టర్ చేసి, లాగిన్ అయ్యి, వారు దత్తత తీసుకోవాలనుకున్న జిల్లా, నియోజకవర్గము, మండలము మరియు గ్రామము సచివాలయమును ఎంపికచేసుకొని అందులోగల బంగారు కుటుంబాల జాబితా నుండి దత్తత తీసుకోవాలి అనుకుంటున్న బంగారు కుటుంబము లేదా కుటుంబాలను ఎంచుకోవచ్చన్నారు. జిల్లాలోని లు, పారిశ్రామికవేత్తలు సంపన్న కుటుంబాలు ముందుకు వచ్చి పేదలకు సహాయం చేయవలసిందిగా కోరుకుంటు న్నామన్నారు.వర్షాల వేళ ప్రజలంతా అత్యంత అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఏపీ విపత్తుల సంస్థ సూచనల మేరకు జిల్లాలో అకాల వర్షాలతోపాటు పలు చోట్ల పిడుగులు పడే అవకాశం ఉందని, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడేప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఏపీ విపత్తుల సంస్థ టెక్స్ట్ మెసేజ్ లు పంపుతున్నారని, ఆర్టిజిఎస్ నుంచి వస్తున్న సూచనలను తెలియజేస్తున్నామన్నారు. ఎవరు చనిపోకుండా ప్రతి ఒక్కరి ప్రాణాలను కాపాడాల్సిన బాధ్యత ఉందన్నారు. మెరుపులు మరియు ఉరుములు, తుఫానుల సమయంలో, అత్యంత కీలకమైన భద్రతా చర్యగా దృఢమైన భవనం లేదా పూర్తిగా మూసివున్న వాహనం లోపల ఆశ్రయం పొందాలన్నారు. చెట్లు, టవర్స్, పోల్స్, పొలాలు, బహిరంగ ప్రదేశాల్లో ఎవరూ ఉండరాదన్నారు. సురక్షితమైన భవనాల్లో ప్రతి ఒక్కరూ ఆశ్రయం పొందాలని, వర్షాల వేళ అందరూ తగిన జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. వాతావరణ సూచనలను గమనించి ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడుతున్నప్పుడు బయట పనులు, కార్యక్రమాలు వీలైనంత వరకు ఆపుకోవాలన్నారు. పొలాల్లో పనిచేసే రైతులు, బహిరంగ ప్రదేశాల్లో పనిచేసేవారు, పశుకాపరులు, గొర్రెల కాపరులు, సురక్షితమైన భవనాలలోకి వెళ్ళాలన్నారు. బహిరంగ ప్రదేశాలలో ఉన్నట్లయితే సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని, లేకుంటే రబ్బరు చెప్పులను ధరించి చెవులను మూసుకొని మోకాలిపై కూర్చోవాలన్నారు. ఇంట్లో ఉన్నట్లయితే కిటికీలు, తలుపులు మూసివేయాలని, ఉరుముల శబ్దం ఆగిపోయిన తర్వాత కూడా 30 నిమిషాల వరకు ఇంట్లోనే ఉండి రక్షణ పొందాలన్నారు. పిడుగు భాదితుడిని సత్వరమే దగ్గరలోని ఆరోగ్య కేంద్రానికి తరలించాలన్నారు. ఉరుములు, మెరుపులు సంభవించినప్పుడు చెట్ల క్రింద, చెట్ల సమీపంలో, టవర్లు, చెరువుల దగ్గర ఉండరాదన్నారు. బహిరంగ ప్రదేశాలలో ఉన్న షెడ్లు, ఇంటి పైన ఇతర చిన్న నిర్మాణాలలో ఉండరాదని, ఎలక్ట్రికల్/ ఎలక్ట్రానిక్ వస్తువులు, ఇతర పరికరాలు, చార్జ్ ఫోన్లు/మొబైల్స్ వినియోగించరాదన్నారు. పిడుగుల సమయంలో స్నానం చేయడం, చేతులను కడగటం, నీటిలో ఉండటం లాంటివి చేయరాదన్నారు. మోటరు సైకిళ్ళు, ట్రాక్టర్లు, వ్యవసాయ పనిముట్లు, ట్రాన్స్ ఫార్మర్స్ కు వ్రేలాడుతున్న విద్యుత్ తీగలకు మరియు ఇతర ఇనుప వస్తువులకు దూరంగా ఉండాలని సూచించారు. ఏప్రిల్ నెలలో 21వ తేదీన జరిగిన అకాల వర్షాలు వల్ల వ్యవసాయ రంగానికి సంబంధించి 15.90 కోట్ల రూపాయలు, హార్టికల్చర్ కు సంబంధించి 43 లక్షల రూపాయల నష్టం జరిగిందన్నారు. అలాగే మే మూడవ తేదీన వ్యవసాయ, ఉద్యాన పంటలకు సంబంధించిన నష్టాల గురించి నివేదికలు పంపించడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ఈ నెల 9వ తేదీన జిల్లా పర్యటనకు వస్తున్నారన్నారు. శుక్రవారం ఉదయం 11:25కి వజ్రకరూరు మండలం ఛాయాపురం వద్ద ఏర్పాటుచేసిన హెలిప్యాడ్ కు చేరుకుంటారని, తర్వాత హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ వెడల్పు పనులను తనిఖీ చేసి అధికారులతో సమావేశం అవుతారన్నారు. అనంతరం ప్రజావేదిక కార్యక్రమంలో పాల్గొంటారని, కార్యక్రమం అయిన తర్వాత హెలిప్యాడ్ చేరుకుని అక్కడ నుంచి పుట్టపర్తికి వెళ్లి అనంతరం బెంగళూరుకు వెళ్లడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన కోసం అన్ని రకాల చర్యలు చేపడుతున్నామన్నారు.ఈ ప్రెస్ కాన్ఫరెన్స్ లో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్, సిపిఓ అశోక్ కుమార్, కలెక్టరేట్ కో ఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ యుగేశ్వరిదేవి పాల్గొన్నారు.

## ఛాయాపురంలో రాష్ట్ర ముఖ్యమంత్రి

# పర్యటించే ప్రాంతాలలో కాన్వాయ్ రిహార్సల్

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,

ఐ.ఏ.ఎస్, జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఐ.పి.ఎస్

పర్యవేక్షణలో కొనసాగిన రిహార్సల్

అనంతపురం, (**కదిలించే వార్త**) **మే 08:** వజ్రకరూరు మండలం ఛాయాపురం పర్యటనకు విచ్చేస్తున్న గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి బందోబస్తు నేపథ్యంలో గురువారం కాన్వాయ్ రీహార్సల్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఐ.పి.ఎస్ పర్యవేక్షణలో కేటాయించిన ప్రదేశాలలో పోలీసు సిబ్బంది, అధికారులు ఉంటూ పటిష్ట బందోబస్తు నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటించే ప్రదేశాలు, ఆయా మార్గాల గుండా కాన్వాయ్ కొనసాగింది. హెలిప్యాడ్ వద్ద వి.వి.ఐ.పి దిగింది మొదలు తిరిగి బయలుదేరేంత వరకు పోలీసు అధికారులు, సిబ్బంది ఎలా బందోబస్తు, విధులు నిర్వర్తించాలో, భద్రత ఎలా చేపట్టాలో, కాన్వాయ్ ఎలా సాగాలో రిహార్సల్ చేశారు. జిల్లా కలెక్టర్, ఎస్పీలతో పాటు జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అదనపు ఎస్పీలు డి.వి.రమణమూర్తి, ఇలియాజ్ బాషా, పలువురు డీఎస్పీలు, సి.ఐలు, ఆర్ఐలు, ఎస్సైలు, ఆర్ఎస్ఐలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

### రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలి : జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్

ఈనెల 9వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా వజ్రకరూరు మండలం ఛాయాపురంలో హెలిప్యాడ్, హెచ్ఎన్ఎస్ఎస్





కాలువ వెడల్పు పనులు, ప్రజావేదిక సభకు సంబంధించిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనను



విజయవంతం చేయాలని ఆదేశించారు. అన్ని శాఖల జిల్లా అధికారులు, క్షేత్రస్థాయి అధికారులు సమన్వయంతో పనిచేసి ఎలాంటి లోటుపాట్లు లేకుండా ముఖ్యమంత్రి పర్యటనను జయప్రదం చేసేందుకు అన్ని రకాల చర్యలు చేపట్టాలన్నారు. తక్షణమే ఏర్పాట్లని పూర్తి చేసి సీఎం పర్యటనకు సర్వం సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓలు కేశవనాయుడు, ఆర్బిఎస్కె శ్రీనివాస్,



వసంతబాబు, హెచ్ఎన్ఎస్ఎస్ ఎస్ఈ రాజా స్వరూప్ కుమార్, సీఎంఓ అధికారులు, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్సీ అభ్యర్థుల వయోపరిమితి పెంచాలి

## హిందీ సేవాసదన్ వ్యవస్థాపకుడు, యూత్ ఎడ్యుకేషన్ ఎంప్లాయిమెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎస్.గైబువల్లి



విజయవాడ, (**కదిలించే వార్త**) **మే 08:** రాష్ట్రంలో డిఎస్సీ పరీక్ష రాసే అభ్యర్థుల కోసం గడువును 90 రోజులకు పెంచాలని హిందీ సేవాసదన్ వ్యవస్థాపకుడు, యూత్ ఎడ్యుకేషన్ ఎంప్లాయిమెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎస్.గైబువల్లి రాష్ట్రప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు. డిఎస్సీ అభ్యర్థుల మానసిక క్షోభను దూరం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర విద్యాశాఖామంత్రి నారా లోకేష్‌లకు ఈ మేరకు ఒక ప్రకటనలో విజ్ఞప్తిచేశారు. టెట్ నోటిఫికేషన్ విడుదల చేయడం, టెట్ ఫలితాలు వెల్లడించిన తరువాత ఎస్సీ వర్గీకరణతో డిఎస్సీ నోటిఫికేషన్‌ను ఆలస్యంగా ఇచ్చారని పేర్కొన్నారు. అయినా రాష్ట్రంలో డిఎస్సీ పరీక్షకు సన్నద్ధమవుతున్న లక్షల మంది అభ్యర్థులు ఆనందపడ్డారనీ, పరీక్షకు 45 రోజులు సమయం ఇవ్వడం, ఇంటర్, డిగ్రీలలో ఉత్తీర్ణత శాతం 50 శాతం ఇవ్వడం, గత ప్రభుత్వ నోటిఫికేషన్‌లో ఓసీ అభ్యర్థులకు 44 సంవత్సరాలు, ఇప్పటి నోటిఫికేషన్లో కూడ 44 సంవత్సరాలనే చూపిండం డిఎస్సీ అభ్యర్థులలో తీవ్ర నిరాశకు గురి చేసిందని వివరించారు. డిఎస్సీ నోటిఫికేషన్ తేదీ నుండి పరీక్ష సమయానికి 90 రోజుల గడువు ఇవ్వాలని, ఓసీ అభ్యర్థులకు 48 సంవత్సరాల వయస్సు సడలింపు ఇవ్వాలని, అన్ని కేటగిరీల అభ్యర్థులకు ఇంటర్, డిగ్రీ పరీక్షలలో 40 శాతం మార్కులకే అవకాశం ఇవ్వాలని కోరారు. డిఎస్సీ పరీక్షలో నోటిఫికేషన్లో ఇచ్చిన విధంగా నార్మలైజేషన్ లేకుండా ఒక సబ్జెక్టుకు ఒక జిల్లాలో ఒకేసారి ఆన్‌లైన్ పరీక్షలు నిర్వహించే విధంగా విద్యాశాఖాధికారులకు ఆదేశాలు జారీ చేసి లక్షల మంది డిఎస్సీ అభ్యర్థుల మానసిక క్షోభను దూరం చేయాలని కోరారు. ఈ విషయాలపై చంద్రబాబునాయుడు, నారా లోకేష్ వెంటనే స్పందించాలని కోరారు. ఈ సమస్యలు ప్రభుత్వం తీర్చలేనివి ఏమి కాదనీ, పాలనలో అపార అనుభవం వున్న చంద్రబాబు నాయుడు స్పందిస్తే వెంటనే పరిష్కారమవుతాయని పేర్కొన్నారు. డిఎస్సీ అనే బ్రాండ్‌కు చంద్రబాబు పేరు తెలుగు రాష్ట్రాలలో ఉపాధ్యాయులకు, ప్రజలకు, డిఎస్సీ అభ్యర్థులకు వుందని గుర్తుచేశారు.

# రైల్వే డిఆర్ఎం కి గృహప్రవేశ ఆహ్వాన పత్రిక

## తలారి పరుశురాముడు కుమారుడైన తలారి రామ్ చరణ్ తేజ గృహప్రవేశ ఆహ్వానం



గుంటకల్ (**కదిలించే వార్త**) **మే 08:** గుంటకల్ డి ఆర్ ఎం ఆఫీస్ నందు శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవస్థానం ధర్మకర్త టి పి ఆర్ ట్రస్ట్ అధినేత తలారి పరశురాముడు తన కుమారుడు ఇంటి గృహప్రవేశంనకు రావాలని తన కుమారుడు తలారి రామ్ చరణ్ తేజతో వెళ్లి నూతన ఇంటి గృహప్రవేశం ఈనెల 14.5.25 జరుగు ఆహ్వాన పత్రికను సౌత్ సెంట్రల్ రైల్వే డివిజన్ డి ఆర్ ఎం చంద్రశేఖర్ గుప్తా గారికి ఆహ్వానించడం జరిగినది అనంతరం డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్త మాట్లాడుతూ తప్పకుండా గృహప్రవేశంకు వస్తామని శ్రీశ్రీశ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవస్థానం చాలా సుందరంగా ఉంది అక్కడ ఎంతో ప్రశాంతత ఉంది అని అన్నారు ఈ కార్యక్రమంలో డిఆర్ఎం పిఏ మురళి ఇబ్రహీం మురళి సురేంద్ర తదితరులు పాల్గొన్నారు

# రేపే సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో మాతృమూర్తుల దినోత్సవం



అనంతపురం(**కదిలించే వార్త**) **మే 08:** అంతర్జాతీయ మాతృమూర్తుల దినోత్సవంను పురస్కరించుకొని సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో చిన్మయ మిషన్ అనంతపురం శాఖ వారి సహకారంతో సాయి సంస్కార కేంద్రాల విద్యార్థులకు ఈ నెల 9వ తేదిన తపోవనంలోని చిన్మయ జగదీశ్వరాలయం లో ఉదయం 9గం.ల నుండి 1గం.వరకు పంచమాతృక పూజ, మాతృ మూర్తులకు వారి పిల్లచే పాద పూజ, తదితర కార్యక్రమాలు నిర్వహిస్తామని సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయసాయి కుమార్ తెలిపారు. ఆసక్తి కలిగిన వారు పాల్గొన్నవలసిందిగా పూజ సామాగ్రి సాయి ట్రస్ట్ వారు సమకుర్చేదారని మరిన్ని వివరాలకు 9848345520,8712345520 కాల్ చేయవచ్చునని తెలిపారు అదేవిధంగా ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలనీ చిన్మయ జగదీశ్వరాలయం, చిన్మయ మిషన్ స్వామి అత్మవిధానంద కొరకు. ఈ కార్యక్రమంలో సాయి ట్రస్ట్ సభ్యులు నారాయణ నాయక్, రాఘవేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటన కోసం పటిష్టమైన ఏర్పాట్లు

## రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్



అనంతపురం,(**కదిలించే వార్త**) **మే 08:** రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన కోసం పటిష్టమైన ఏర్పాట్లు వేగవంతంగా చేపట్టాలని రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ ఆదేశించారు. గురువారం గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన సందర్భంగా ఉరవకొండ నియోజకవర్గం వజ్రకరూరు మండలం ఛాయాపురం గ్రామం వద్ద ఏర్పాటు చేస్తున్న హెలిప్యాడ్, హెచ్ఎన్ఎస్-ఎస్ కాలువ వెడల్పు పనులు, గ్రామ సభకు సంబంధించిన ఏర్పాట్లను రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పరిశీలించారు. ఏర్పాట్లు ఎంతవరకు పూర్తయ్యాయి, తీసుకోవాల్సిన





జాగ్రత్త చర్యల గురించి అధికారులతో మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ ఈనెల 9వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హంద్రీనీవా కాలువ వెడల్పు చేసే పనులన్నింటిని పరిశీలించడానికి వస్తున్న నేపథ్యంలో ఎలాంటి లోటుపాట్లు, ఇబ్బందులు లేకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేపట్టాలన్నారు. హెలిప్యాడ్, హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ, ప్రజావేదిక సభకు సంబంధించి ఏర్పాట్లను వెంటనే పూర్తి చేయాలన్నారు. సభకు హాజరయ్యే వారికి ఇబ్బందులు లేకుండా చూడాలని, వాహనాల పార్కింగ్ కు సంబంధించి అన్ని ఏర్పాట్లు జాగ్రత్తగా చేయాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేసినందుకు అన్ని రకాల ఏర్పాట్లు తక్షణమే పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిఎంఓ కార్యాలయం అధికారులు, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు మంచి అలవాట్లను అలవర్చుకోవాలి

## -గ్రంథాలయ అధికారి రాధా రాణి



కూడేరు (**కదిలించే వార్త**) **మే 08:** విద్యార్థులు చిన్నతనం నుంచే మంచి అలవాట్లను అలవర్చుకోవాలని కూడేరు గ్రంథాలయ అధికారిని రాధా రాణి సూచించారు .సమ్మర్ క్యాంపు లో భాగంగా గురువారం కూడేరులోని గ్రంథాలయంలో విద్యార్థులకు మంచి అలవాట్లు- సేవా గుణంపై అవగాహన కల్పించారు .ఈ సందర్భంగా గ్రంథాల అధికారి రాధా రాణి మాట్లాడారు .చదువు కన్నా సంస్కారం ముఖ్యమన్నారు. ఇతరుల పట్ల మర్యాదగా నడుచుకోవాలన్నారు. కష్టాల్లో ఉన్నవారి పట్ల జాలి దయ చూపాలన్నారు. సేవ గుణాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. తద్వారా మీ పట్ల ఇతరులకు మంచి అభిప్రాయం ఏర్పడుతుంది అని తెలియజేశారు. కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది వసంత ,ఆరుద్య గౌడ్ , పాఠకులు , పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా 'కుట్టు శిక్షణ'

**వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రి సవిత**

**మహిళలకు ఆర్థిక భరోసా కల్పించాలన్నదే లక్ష్యం**

**శిక్షణా కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు తప్పనిసరి**

**విమర్శలకు తావివ్వకుండా కేంద్రాల నిర్వహణ**

**కుట్టు శిక్షణా పథకం విజయవంతం బాధ్యత ఈడీలదే**

**తరుచూ శిక్షణా కేంద్రాలు విజిట్ చేయాల్సిందే : మంత్రి సవిత**



అమరావతి, (**కదిలించే వార్త**) **మే 08:** మహిళలకు ఆర్థిక భరోసా కల్పించాలన్న సదుద్దేశంతో ప్రారంభించిన కుట్టు శిక్షణ కేంద్రాలను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యుఎస్, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. శిక్షణా కేంద్రాలను ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు(ఈడీలు) తరుచూ సందర్శించాలని ఆదేశించారు. వంద శాతం మేర లబ్ధిదారులు శిక్షణకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. గురువారం అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో ఈడీలు, జిల్లా బీసీ సంక్షేమశాఖాధికారులతో సెక్రటరీ సత్యనారాయణ, డైరెక్టర్ మల్లికార్జునతో కలిసి మంత్రి సవిత వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ముందుగా డైరెక్టర్ మల్లికార్జున మాట్లాడుతూ, 175 నియోజక వర్గాల్లో 745 శిక్షణా కేంద్రాలు ప్రారంభమయ్యామన్నారు. త్వరలో మరిన్ని కేంద్రాలు ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్బంగా ఆయా శిక్షణా కేంద్రాల్లో తీసుకున్న చర్యలు, హాజరు గురించి మంత్రి సవిత అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి సవిత మాట్లాడుతూ, మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయలన్నది సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. ప్రతి ఇంటి నుంచి ఓ మహిళను పారిశ్రామిక వేత్తగా చేయాలన్న సంకల్పంతో సీఎం చంద్రబాబు పని చేస్తున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 1,02,832 మంది మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ అందజేస్తున్నామన్నారు. దీనిలో భాగంగా మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ అందజేయడంతోపాటు కుట్టు మిషన్ కూడా ఉచితంగా అందజేస్తున్నామన్నారు. సీఎం చంద్రబాబుగా ఆశయ సాధనలో భాగంగా ఈడీలు, ఇతర బీసీ సంక్షేమ శాఖాధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. కుట్టు శిక్షణా కేంద్రాల నిర్వహణతో పాటు ఈ విజయవంతం చేయడంలో ఈడీలదే కీలకపాత్ర అని మంత్రి సవిత స్పష్టం చేశారు. ఈడీలు ప్రతి రోజూ కేంద్రాలను విజిట్ చేయాలని, ఇందుకు సంబంధించిన ఫొటోలను ఎండీ కార్యాలయ వాట్సాప్ గ్రూప్ కు పంపాలని మంత్రి సవిత ఆదేశించారు. ప్రతి వారం కేంద్రాల ప్రగతి నివేదికను డైరెక్టర్ కు, జిల్లా కలెక్టర్లకు అందజేయాలన్నారు.

### విమర్శలకు తావివ్వొద్దు...

లబ్ధిదారులు వంద శాతం మేర శిక్షణ తరగతులకు హాజరయ్యేలా నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని మంత్రి సవిత స్పష్టం చేశారు. లబ్ధిదారుల హాజరును ఈడీలే ధ్రువీకరించాల్సి ఉంటుందన్నారు. ముఖ్యంగా కేంద్రాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యమివ్వాలన్నారు. కుట్టు శిక్షణా కార్యక్రమాన్ని ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని, ఎటువంటి ఆరోపణలకు తావివ్వకుండా శిక్షణా కేంద్రాలు నిర్వహించాలని మంత్రి సవిత స్పష్టంచేశారు. శిక్షణ పొందుతున్న లబ్ధిదారుల అభిప్రాయాలను వీడియోలుగా రూపొందించి, సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు. ప్రభుత్వం వినియోగించే ప్రతి రూపాయి సద్వినియోగం చేసే బాధ్యత ఈడీలు, ఇతర బీసీ సంక్షేమ శాఖాధికారులదేనన్నారు. బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్.సత్యనారాయణ మాట్లాడుతూ, శిక్షణకు అవసరమయ్యే కుట్టు మిషన్లు, కత్తెర్లు, వివిధ రకాల డిజైన్లు శిక్షణా కేంద్రాల్లో ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల ఈడీలు, అన్ని జిల్లాల బీసీ సంక్షేమ శాఖాధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

# 'హంద్రీనీవా సుజల స్రవంతి' పూర్తికి సీఎం చంద్రబాబు సంకల్పం

**ఫేజ్ - 1, 2 కింద 554 కి.మీ మేర కాలువ పనులకు రూ.3,873 కోట్లు కేటాయింపు**

**కాలువ వెడల్పుతో 3,850 క్యూసెక్కులకు పెరగనున్న నీటి సామర్థ్యం**

**5 నెలల కాలంలో లక్ష్యం మేర పనులు..వచ్చే నెలకల్లా మొదటి దశ పనులు పూర్తి చేయాలని లక్ష్యం**

**గత టీడీపీ హాయంలో హంద్రీనీవా ప్రాజెక్టు పై రూ.4 వేల కోట్లు పైగా ఖర్చు...కూటమి ప్రభుత్వంలో మళ్లీ శరవేగంగా పనులు**

**అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గం, చాయాపురంలో రేపు ప్రాజెక్టు పనుల పరిశీలించనున్న సీఎం చంద్రబాబు**

అమరావతి, (**కదిలించే వార్త**) **మే 08:** రాయలసీమ జీవనాడి హంద్రీనీవా సుజల స్రవంతి నిర్మాణం పనులు వేగవంతం చేసి... త్వరితగతిన ప్రాజెక్టును పూర్తి చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పట్టుదలగా ఉన్నారు. ఇందులో భాగంగా ప్రాజెక్టు నిర్మాణం పనులను స్వయంగా పర్యవేక్షించేందుకు ముఖ్యమంత్రి శుక్రవారం అనంతపురం జిల్లా, ఉరవకొండ నియోజకవర్గంలో పర్యటించనున్నారు. అక్కడ పనులను పరిశీలించి. అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారు. 2014లో టీడీపీ ప్రభుత్వ హయాంలో వేగంగా పనులు చేపట్టినా.2019 తర్వాత వచ్చిన ప్రభుత్వం ప్రాజెక్టుపై తీవ్ర నిర్లక్ష్యం చూపించింది. గత ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టును నాశనం చేసినట్టుగానే ను కూడా పక్కన పెట్టేసింది. కాలువ విస్తరణ, లైనింగ్‌కు సంబంధించి ఎలాంటి పనులు చేయలేదు. రాయలసీమ ప్రాంతానికి ఈ ప్రాజెక్టు ఎంత ప్రయోజనమో తెలిసి కూడా పట్టించుకోలేదు. 2024లో కు పట్టిన గ్రహణం తొలిగిపోయింది. కూటమి విజయంతో ఈ ప్రాజెక్టు పనులు మళ్లీ వేగం పుంజుకున్నాయి. దశాబ్దాల ఆకాంక్ష త్వరలోనే సాకారం కానుంది. కూటమి ప్రభుత్వం రాగానే మెయిన్ కాలువ, పుంగనూరు బ్రాంచ్ కాలువ లైనింగ్ - వెడల్పు పనులకు ముఖ్యమంత్రి పరిపాలనా అనుమతులిచ్చి పట్టాలెక్కించారు. 2025 జూన్ నాటికి ఫేజ్-పూర్తయ్యేలా ముఖ్యమంత్రి అధికారులకు ఇప్పటికే లక్ష్యాన్ని నిర్దేశించారు. దీనిలో భాగంగా కొద్దినెలలుగా పనులు అత్యంత వేగంగా జరుగుతున్నాయి.

### 2014 %-% 2019 మధ్య కాలంలో :

2014 నుంచి 2019 వరకు ఐదేళ్ల పాటు హంద్రీనీవా ప్రాజెక్టు పనులు శరవేగంగా జరిగాయి. ప్రాజెక్టు సామర్థ్యానికి తగ్గట్టు కాలువలు లేకపోవడంతో డిజైన్‌లో మార్పు చేసి మెయిన్ కాలువను వెడల్పు చేయాలని అప్పట్లో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతిపాదించారు. కాలువను వెడల్పు చేసే పనులు ఏప్రిల్ 2017లో చేపట్టారు. గొల్లపల్లి రిజర్వాయర్, మడకశిర బ్రాంచ్ కాలువ పనులు 2016-17లో పూర్తయ్యాయి. కియా పరిశ్రమలకు నాడు గొల్లపల్లి రిజర్వాయర్ నుంచే నీరివ్వడం జరిగింది. చెర్లోపల్లి, మారాల రిజర్వాయర్లు 2018-19లో పూర్తయ్యాయి. 2019లో మొదటిసారిగా కి నీరు విడుదల చేశారు.

### ఈ 5 నెలల్లో పనుల్లో పురోగతి :

మెయిన్ కాలువ, పుంగనూరు బ్రాంచ్ కాలువ లైనింగ్ పనులకు పరిపాలనా అనుమతులను కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మంజూరు చేసింది. మొదట కాలువలకు లైనింగ్ లేకుండా నిర్మించడంతో గరిష్ట ప్రవాహం కేవలం 2,200 క్యూసెక్కులు మాత్రమే ఉండేది. 3850 క్యూసెక్కుల సామర్థ్యం కలిగేలా... కాలువలను విస్తరించి, లైనింగ్ పనులు చేపట్టారు. 5 నెలల కాలంలో లక్ష్యం మేర పనులు జరిగాయి. వచ్చే నెలకల్లా మొదటి దశ పనులు పూర్తి చేయాలని లక్ష్యం గా పెట్టుకున్నారు. ఫేజ్-%××% కాలువల (పుంగనూరు,కుప్పం బ్రాంచ్‌లు) పనులు వేగంగా జరుగుతున్నాయి. పాడెర, మడకశిర, కుప్పం వంటి ప్రాంతాలకు నీరు చేరేలా ముఖ్యమంత్రి చర్యలు తీసుకున్నారు.

### మొత్తం రూ.3,873 కోట్లతో పనులు :

హంద్రీనీవా ప్రాజెక్టులో ఫేజ్ - 1, 2 కింద 554 కి.మీ. మేర కాలువ లైనింగ్, వెడల్పు పనులకు మొత్తం రూ.3,873 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేస్తోంది. ఫేజ్-1 కింద రూ.696 కోట్లతోనూ, ఫేజ్-2 కింద రూ.1,256 కోట్లతో (ప్రధాన కాలువ 216 - 400), పుంగనూరు (బ్రాంచ్ కాలువ 75) పనులు చేపట్టారు. పుంగనూరు బ్రాంచ్ కాలువ 207) పనులను రూ.480 కోట్లతో ఈ ఏడాది జనవరిలో ప్రారంభించారు. ఇప్పటివరకు 15 కిలోమీటర్ల మేర పనులు పూర్తయ్యాయి. రూ.197 కోట్లతో కుప్పం బ్రాంచ్ కాలువ పనులు ఈ ఏడాది ఫిబ్రవరిలో ప్రారంభించగా, ఇప్పటివరకు 40 కిలోమీటర్ల మేర పనులు పూర్తయ్యాయి. ఫేజ్ 2 పూర్తయితే మెయిన్ కెనాల్ నుంచి 2,520 క్యూసెక్కులు, నుంచి 840 క్యూసెక్కులు నీటి సరఫరాకు వీలవుతుంది. మెయిన్ కాలువకు సంబంధించి రూ.590 కోట్లతో 400 కి.మీ నుంచి 490 కి.మీ వరకు లైనింగ్ పనులకు, అలాగే రూ.291 కోట్లతో 490 కి.మీ నుంచి 554 కి.మీ వరకు లైనింగ్ పనులకు, నీవా కాలువకు సంబంధించి రూ.362 కోట్లతో 0 కి.మీ నుంచి 123 కి.మీ వరకు పనులు చేపట్టాలని ప్రతిపాదనలు సిద్ధం చేశారు.

### ప్రాజెక్టు లక్ష్యం :

ప్రాజెక్టు పూర్తయితే కింద కర్నూలు జిల్లాలో 77,094, నంద్యాల జిల్లాలో 2,906, అనంతపురం జిల్లాలో 1,18,000 ఎకరాలు... మొత్తం 1,98,000 ఎకరాలకు సాగునీరు అందుతుంది. కింద అనంతపురం జిల్లాలో 33,617, సత్యసాయి జిల్లాలో 1,93,383, కడప జిల్లాలో 37,500, చిత్తూరు జిల్లాలో 1,40,000 ఎకరాలు కలిపి మొత్తం 4,04,500 ఎకరాలకు సాగునీరు అందుతుంది. ఉమ్మడి కర్నూలు, అనంతపురం, కడప, చిత్తూరు జిల్లాల్లో 6,02,500 ఎకరాలకు సాగునీరు లభిస్తుంది. మొత్తం 81 మండలాల్లో 33 లక్షల మందికి త్రాగు నీటి సరఫరాకు అవకాశం లభిస్తుంది. ఈ ప్రాజెక్టు పనుల రేపు స్వయంగా పరిశీలించి ముఖ్యమంత్రి అధికారులకు దిశా నిర్ధేశం చేయనున్నారు.

# కళా జాత ద్వారా ఎయిడ్స్ నియంత్రణ పై అవగాహన కల్పించాలి

## జిల్లా ఎయిడ్స్ నివారణ అధికారిని డాక్టర్ అనుపమ జేమ్స్



అనంతపురం, (**కదిలించే వార్త**) **మే 08:** కళా జాత ద్వారా హెచ్ఐవి, ఎయిడ్స్ నియంత్రణ పై అవగాహన కల్పించాలని జిల్లా ఎయిడ్స్ నివారణ అధికారిని డాక్టర్ అనుపమ జేమ్స్ పేర్కొన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ మండలి వారి ఆదేశాల మేరకు జిల్లాలో హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన కలిగించేందుకు కళాజాత కార్యక్రమాన్ని గురువారం జిల్లా ఎయిడ్స్ నివారణ అధికారిని వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... జిల్లా వ్యాప్తంగా ఎంపిక చేసిన ప్రాంతాల్లో 20 రోజులు పాటు కళాబృందాలు రోజుకొక చోట వీధి నాటక కళారూపం ద్వారా ఈ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తాయన్నారు. జిల్లా వ్యాప్తంగా హెచ్ఐవి ప్రభావం ఉన్న 20 మండలాల్లో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సూపర్వైజర్ జివి రమణ, పి ఎం ఓ నాగన్న, మురళి, నారాయణ స్వామి, చైల్డ్ ఫండ్ ఇండియా రమేష్ యాదవ్, వారి సిబ్బంది, రిడ్స్ నరేష్, వారి సిబ్బంది, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర మంత్రిమండలి సమావేశంలో సహచర మంత్రులతో కలిసి పాల్గొన్న రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖామంత్రి సవితమ్మ



(**కదిలించే వార్త**) **మే 08:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో జరిగిన రాష్ట్ర మంత్రిమండలి సమావేశంలో సహచర మంత్రులతో కలిసి పాల్గొన్న రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖామంత్రి వర్యులు సవితమ్మ

# 90 లక్షల నిధులతో గోదాము శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



ఆత్మకూర్/ (**కదిలించే వార్త**) **మే 08:** గురువారం పిఎసిఎస్ పెంచికలపేట ఆధ్వర్యంలో నీరుకుల్ల గ్రామంలో రూ 90 లక్షల నిధులతో నిర్మించనున్న గోదాములకు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి భూమి పూజ,శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూకాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దఎత్తున సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని,సహకార సంఘాల ద్వారా రైతులకు మరిన్ని సేవలు అందించేందుకు కృషి చేస్తానని అన్నారు.సన్న రకం ధాన్యానికి రాష్ట్ర ప్రభుత్వం బోనస్ ఇస్తుండడంతో యాసంగి సీజన్‌లో కూడా సన్నరకం వరి సాగు పెరిగింది అని అన్నారు.రైతులకు వ్యవసాయమే ప్రధాన జీవనాధారమని, ఇలాంటి కీలకమైన రంగానికి సేవలందించడంలో పీఏసీఎస్‌లదే ముఖ్య పాత్ర అని అన్నారు.రైతులు ఆర్థికంగా చితికిపోకుండా సహకార సంఘాలు ఎంతో తోడ్పాటును అందిస్తున్నాయని అన్నారు.గత ప్రభుత్వాల హయాంలో సహకార సంఘాలు నిర్వీర్యమై ఉన్నాయని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సహకార సంఘాలను చైతన్యపరిచి అనేక రకాలుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. రైతులు పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న గోదాంలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్, డైరెక్టర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఈనెల 9వతేదీన వజ్రకరూరు మండలం ఛాయాపురంలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు పర్యటన వివరాలు

అనంతపురం, (**కదిలించే వార్త**) **మే 08:** ఈనెల 9వతేదీన ఉరవకొండ నియోజకవర్గం వజ్రకరూరు మండలం ఛాయాపురంలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు పర్యటించనున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన షెడ్యూల్ వివరాలు ఇలా ఉన్నాయి.ఈనెల 9వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రిగారు ఉదయం 09:30 గంటలకు గుంటూరు జిల్లా తాడేపల్లి మండలంలోని ఉండవల్లి గ్రామం నుంచి బయలుదేరి 10:05 గంటలకు విజయవాడ ఎయిర్ పోర్ట్ కు చేరుకుంటారు.10:10 గంటలకు విజయవాడ ఎయిర్ పోర్ట్ నుంచి ఫ్లైట్ లో బయలుదేరి 10:50 గంటలకు శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలోని ఎయిర్ పోర్ట్ కు చేరుకుంటారు.10:55 గంటలకు పుట్టపర్తి ఎయిర్ పోర్ట్ నుంచి హెలిక్యాప్టర్ లో బయలుదేరి 11:25 గంటలకు అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గం వజ్రకరూరు మండలం ఛాయాపురం గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ కు చేరుకుంటారు. 11:25 గంటల నుంచి 11:35 వరకు రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి ప్రజాప్రతినిధులు, అధికారులు, ఇతరులు స్వాగతం పలుకుతారు.11:35 గంటలకు హెలిప్యాడ్ నుంచి బయలుదేరి 11:40 గంటలకు ఛాయాపురం గ్రామపంచాయతీ వద్దనున్న హెచ్ఎన్ఎస్ఎస్ కెనాల్ కు చేరుకుని.. 11:40 గంటల నుంచి 12:10 వరకు హెచ్ఎన్ఎస్ఎస్ ప్రాజెక్టుని, కాలువ వెడల్పు పనులను పరిశీలించి, రాష్ట్ర ముఖ్యమంత్రి గారు అధికారులతో ఇంటరాక్షన్ అవుతారు.12:10 గంటలకు హెచ్ఎన్ఎస్ఎస్ కెనాల్ నుంచి బయలుదేరి 12:15 గంటలకు ప్రజావేదిక వద్దకు చేరుకుంటారు. 12:15 గంటల నుంచి 01:45 గంటల వరకు ఛాయాపురం గ్రామపంచాయతీ ప్రజలతో రాష్ట్ర ముఖ్యమంత్రి గారు ఇంటరాక్ట్ అవుతారు. 01:45 నుంచి 02:15 వరకు రిజర్వ్ టైమ్ కేటాయించారు.02:15 గంటలకు ప్రజావేదిక నుంచి బయలుదేరి 02:20 గంటలకు హెలిప్యాడ్ కు వెళతారు. 02:30 గంటలకు ఛాయాపురం హెలిప్యాడ్ నుంచి హెలిక్యాప్టర్ లో బయలుదేరి 03:00 గంటలకు శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలోని ఎయిర్ పోర్ట్ కు చేరుకుంటారు.అనంతరం 03:10 గంటలకు పుట్టపర్తి ఎయిర్ పోర్ట్ నుంచి ఫ్లైట్ లో బయలుదేరి రాష్ట్ర ముఖ్యమంత్రి గారు కర్ణాటకలోని బెంగళూరుకి వెళతారు.

# అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్ (ఏఎస్ఎల్) ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాల్లో పటిష్ట భద్రతలి

**ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టండి**

**జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్**

**ముఖ్యమంత్రి పర్యటించనున్న ప్రదేశాలలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలి**

**జిల్లా ఎస్పీ వి రత్న**



పుట్టపర్తి,(**కదిలించే వార్త**) **మే 08:** గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు జిల్లాలో పర్యటించే ప్రాంతాలలో అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్ (ఏఎస్ఎల్) ద్వారా పటిష్ట భద్రత చర్యలు చేపట్టారు. ఈనెల 09వ తేదీన గౌరవ ముఖ్యమంత్రి ఉరవకొండ నియోజకవర్గంలోని వజ్రకరూరు మండలం ఛాయాపురం గ్రామంలో హంద్రీనీవా సుజల స్రవంతి ( హెచ్ఎన్ఎస్ఎస్) కాలువ వెడల్పు పనులను పరిశీలించేందుకు విచ్చేయనున్నారు. ఈ నేపథ్యంలో విజయవాడ నుండి ప్రత్యేక విమానంలో ముఖ్యమంత్రివర్యులు పుట్టపర్తి విమానాశ్రయం కి చేరుకుంటారు ముందుస్త పర్యటన ఏర్పాట్లు భాగంగా ఈనేపథ్యంలో గురువారం పుట్టపర్తి విమానాశ్రయం నందు జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్, ఎస్పీ %ు%. రత్న, ఎస్.ఎస్.జి ఆఫీసర్స్ కలిసి అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్ (ఏఎస్ఎల్) నిర్వహించి అన్ని భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కాన్వాయ్ కి సంబంధించిన రూట్ ను పరిశీలించారు. శుక్రవారం ఉదయం విజయవాడ విమానాశ్రయం నుండి ఉదయం బయలుదేరి ఉదయం 10.50 పుట్టపర్తి విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి ప్రత్యేక హెలికాప్టర్లో ఉదయం 10.55 గంటల నుండి అనంతపురం జిల్లా, ఉరవకొండ నియోజకవర్గం బయలుదేరి వెళ్తారు, తిరిగి మధ్యాహ్నం 3.00 గంటలకు హెలికాప్టర్లో పుట్టపర్తి విమానాశ్రయానికి చేరుకుంటారు. కొంత సమయం విమానాశ్రయం లో విశ్రాంతి తీసుకొని మధ్యాహ్నం 3.10 నిమిషాలకు బెంగళూరు విమానాశ్రయానికి బయలుదేరి వెళ్తారు.



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. మార్కింగ్ ఇవ్వాలని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేపట్టాలని, అంబులెన్స్, మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలన్నారు.ఏఎస్ఎల్(అడ్వాన్సుడ్ సెక్యూరిటీ లైయిజన్) నిర్వహించి అధికారులు చేపట్టవలసిన ముందస్తు ఏర్పాట్లు, భద్రతా చర్యలపెై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటించనున్న ప్రదేశాలలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు ఉండాలన్నారు. సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆయా మండలాలలో భూ సేకరణకు సంబంధించిన పెండింగ్ పనులను సత్వరమే పూర్తి చేయాలి .

### జిల్లాకలెక్టర్ టి. ఎస్. చేతన్



(కదిలించే వార్త) మే 08: పుట్టపర్తి, మే 8 : జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో చేపట్టిన భూసేకరణకు సంబంధించి అన్ని పనులను సత్వరమే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ టి ఎస్ చేతన్ ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో ఎన్.హెచ్ 342 , ఎన్ హెచ్ 716 జి ,జాతీయ రహదారులు, వివిధ భూ సేకరణ సంబంధించిన పనుల పురోగతిపై సంబంధిత శాఖాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ తదితరులు పాల్గొన్నారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ కేటాయింపు ప్రతిపాదనలపైన వెంటనే క్షేత్రస్థాయి పరిశీలన చేసి నియమ నిబంధనల మేరకు నివేదికలను సంబంధిత రెవెన్యూ డివిజనల్ అధికారులు మరియు సంబంధిత అధికారులు కలెక్టర్ కార్యాలయానికి నివేదికల అందజేయాలని ఆదేశించారు %చీఎ% 342:ప్యాకేజీ 1,బుచ్చయ్యగారి పల్లి సమస్యను గ్రామపంచాయతీ ప్రజల సమక్షంలో అభిప్రాయ సేకరణ చేపట్టి సమస్యను పరిష్కరించాలని తెలిపారుప్యాకేజీ 2 ,క్రింద పెదబల్లి మరియు కప్పలబండ భూసేకరణకు సంబంధించి అంశాలు పెండింగ్‌లో ఉన్నాయి. ఎలాంటి పెండింగ్లో లేకుండాసత్వరమే పూర్తి చేయాలి అధికారులను ఆదేశించారు. ఏమైనా సమస్యలు ఉన్నచో భారత జాతీయ రహదారుల అథారిటీ వారు సంబంధిత తహసీల్దార్ లతో మరియు రెవెన్యూ డివిజన్ అధికారులతో సమన్వయ సహకారం చేసుకుంటూ వాటిని వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. కోడూరు పాఠశాల భవనంలో గదుల నిర్మాణం పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. నవంబర్ 1వ తేదీకి ముందు జాతీయ రహదారి నిర్మాణ పనులు పూర్తిచేయాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు పెనుగొండ ఆనంద్, పుట్టపర్తి సువర్ణ, కదిరి శర్మ, ఎన్ హెచ్ ఎ ఐ పిడి బి అశోక్ కుమార్, కే మల్లికార్జునరావు, బి నాగరాజు, ఎల్ సుజాత, గిడ్డయ్య, ల్యాండ్ అక్విజేషన్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రామసుబ్బయ్య, ఆర్ అండ్ బి ఎస్ సి ఈ సంజీవయ్య పాల్గొన్నారు.

## మాసాయిపేట ఆలయ నిర్మాణ విషయంలో మేయర్ సురేష్ బాబు పై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్న

### వైసిపి 26 డివిజన్ ఇంచార్జ్ త్యాగరాజు



కడప (కదిలించే వార్త) మే 08: కడప నగరం మాసాపేటలో ఆలయ నిర్మాణ విషయంలో నగర మేయర్ సురేష్‌బాబును ద్దేశించి టీడీపీ ఇన్‌ఛార్జి శంకర్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని వైసీపీ 26వ డివిజన్ ఇంచార్జి త్యాగరాజు తెలిపారు. గురువారం కడప నగరంలోని 26వ డివిజన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. 2022లో ఈ ప్రాంతంలోని ప్రజలందరికీ అనుకూలంగా ఉండాలన్న ఉద్దేశ్యంతో ఆలయాన్ని నిర్మించాలని ప్రతిపాదించింది వైసీపీయేనని శంకర్ తెలుసుకోవాలన్నారు. 2022లో రోడ్డు విస్తరణ సందర్భంగా ఆలయాన్ని తొలగించడం జరిగిందన్నారు. అయితే ఆ సమయంలో ఆక్రమణలు, ఆలయ నిర్మాణానికి సరైన స్థలం లేకపోవడం నిర్మాణంలో కాస్త ఆలస్యం జరిగిందన్నారు. ఈ ప్రాంతంలో శ్రీరామనవమి వేడుకలు జరిగితే వైసీపీ నాయకులు తప్ప ఏనాడూ టీడీపీ నాయకులు ఒక్క రూపాయి ఇచ్చిన పాపానపోలేదన్నారు. శ్రీరామనవమి వేడుకల నిర్వహణ విషయంగా పూర్తి వివరాలు తెలుసుకోవాలంటే స్థానికులతోపాటు కమిటీ సభ్యులను విచారిస్తే వాస్తవాలు తెలియవస్తాయన్నారు. వైసీపీ హయాంలో దేవాలయ స్థలాన్ని కాపాడుతూ వచ్చామని, అయినప్పటికీ ఆలయ వెనుక భాగంలో ఇప్పటికీ ఉన్న ఆక్రమణలు తొలగించి స్వామి వారి పట్ల భక్తిని చాటుకోవాలన్నారు. అంతేకాకుండా మాసాపేట ప్రాంతంలోని ఇంటి తొలగింపుపై దుష్ప్రచారం చేస్తున్న టీడీపీ నాయకులు మాసాపేట రూపురేఖలు మారిన విషయాన్ని గుర్తించాలన్నారు. టీడీపీ నేత శంకర్ కల్లబొల్లిమాటలను కార్మికులు నమ్మే స్థితిలో లేరన్నారు. దేవస్థాన విషయంలో పార్టీలకు అతీతంగా అందరూ కలిసికట్టుగా ముందుకు రావాల్సిన విషయాన్ని టీడీపీ నేత తెలుసుకోవాలన్నారు. అవసరమైతే ఆలయ నిర్మాణానికి ప్రభుత్వ నిధులు తీసుకు వచ్చేందుకు కృషి చేయాలే తప్ప తమపై దుష్ప్రచారాలనుర మానుకోవాలని వారు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైసిపి నేతలు పాల్గొన్నారు.

## రైస్ కార్డ్ సేవలు - ముఖ్యమైన సమాచారం

అనంతపురం (కదిలించే వార్త) మే 08: దరఖాస్తు చేసుకోవాలనుకునే వారు, క్రింద పేర్కొన్న అర్హత ప్రమాణాలు మరియు అవసరమైన డాక్యుమెంట్లు సిద్ధంగా ఉంచుకోవాలి:

1. కొత్త రైస్ కార్డ్ కోసం దరఖాస్తు అర్హత: - కుటుంబ వార్షిక ఆదాయం ?1.2 లక్షలకు లోపుగా ఉండాలి - ఆరు దశల ప్రమాణాలను కలిగి ఉండాలి - హౌస్ హోల్డ్ డేటాబేస్ నందు నమోదు అయ్యి ఉండాలి వారిలో ఎవరికి రైస్ కార్డ్ ఉండరాదు. అవసరమైన పత్రాలు: - కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులు

2. సభ్యుడు చేర్చడం

అర్హత: - వివాహం లేదా జననం ద్వారా కుటుంబంలో మార్పు అవసరమైన పత్రాలు: - వివాహం ద్వారా %-% వివాహ ధృవీకరణ పత్రం మరియు వివాహ సమయంలో తీసిన దంపతుల ఫోటో - జననం ద్వారా %-% జననం ధృవీకరణ పత్రం - చేర్చాల్సిన వ్యక్తి ఆధార్ కార్డు - ప్రస్తుతం ఉన్న రైస్ కార్డ్ - ప్రస్తుతం రైస్ కార్డ్ హోల్డర్ యొక్క ఆధార్ కార్డు

3. రైస్ కార్డ్ విభజన

అర్హత: - ఒకే కార్డులో రెండు కుటుంబాలు ఉన్నప్పుడు (కనీసం 4 సభ్యులు) అవసరమైన పత్రాలు: - సంబంధిత సభ్యుల ఆధార్ కార్డులు - వివాహ ధృవీకరణ పత్రం - ప్రస్తుతం ఉన్న రైస్ కార్డ్ - ప్రస్తుతం రైస్ కార్డ్ హోల్డర్ యొక్క ఆధార్ కార్డు

4. సభ్యుడిని తొలిగించడం

అర్హత: - సభ్యుడు మరణించినప్పుడు అవసరమైన పత్రాలు: - మరణ ధృవీకరణ పత్రం - సంబంధిత వ్యక్తి ఆధార్ కార్డు - ప్రస్తుతం ఉన్న రైస్ కార్డ్ - ప్రస్తుతం రైస్ కార్డ్ హోల్డర్ యొక్క ఆధార్ కార్డు

5. చిరునామా మార్పు అర్హత:

- ఆధార్ కార్డ్‌లో కొత్త చిరునామా నమోదై ఉండాలి అవసరమైన పత్రాలు: - సంబంధిత వ్యక్తి ఆధార్ కార్డు - ప్రస్తుతం ఉన్న రైస్ కార్డ్ 6. తప్పుగా ఉన్న ఆధార్ సీడింగ్ సవరణ అర్హత: - రైస్ కార్డ్‌లో సభ్యుడి ఆధార్ వివరాలు తప్పుగా ఉన్నప్పుడు అవసరమైన పత్రాలు: - సంబంధిత సభ్యుడి సరైన ఆధార్ కార్డు - ప్రస్తుతం ఉన్న రైస్ కార్డ్ - ప్రస్తుతం రైస్ కార్డ్ హోల్డర్ యొక్క ఆధార్ కార్డు పై సేవల కోసం దరఖాస్తులు సంబంధిత రుసుము మరియు అవసరమైన పత్రాలతో కలిసి మీ సచివాలయంలో సమర్పించండి.

## ఎం ఎల్ హెచ్ పి ల వ్యాఖ్యల పట్ల నిరసన..




కడప (కదిలించే వార్త) మే 08: వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ లో కీలకంగా పనిచేస్తూ , తల్లీ బిడ్డల ఆరోగ్యం కోసం అహర్నిశలు కష్టపడుతున్న ఏ ఎన్ ఎం లను సూపర్వైజర్లను కించపరిచేలా వ్యాఖ్యానించిన ఎం ఎల్ హెచ్ పీ లు వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ ఏ ఎన్ ఎం లు నిరసన తెలిపారు. ఈ మేరకు గురువారం బద్వేలు లోని సురేంద్రనగర్ అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యుడు శ్రీనివాసులుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎం ఎల్ హెచ్ పి లు వారి సమస్యలను ప్రభుత్వానికి తెలియజేసి పరిష్కరించుకోవాలని ,అందుకు మేము కూడా సహకరిస్తామన్నారు.అలా కాకుండా రెగ్యులర్ ఏ ఎన్ ఎం, సూపర్వైజర్ లపై అవగాహన లేకుండా నోరు పారేసుకోవడం మంచిది కాదన్నారు. వైద్య ఆరోగ్య శాఖలో ఏ ఎన్ ఎం ల పాత్ర చాలా కీలకమని అనేక సందర్భాల్లో ముఖ్యమంత్రులు కూడా గౌరవించారని, అది తెలుసుకోకుండా ఆఫ్ట్రాల్ ఏ ఎన్ ఎం లని ఎటువంటి పనులు చేతకావని ,కనీసం ఇంజక్షన్ కూడా వేయలేరంటూ అహంకారంగా మాట్లాడటం ఏంటని ప్రశ్నించారు. సూపర్వైజర్లను అనే స్థాయి వారికి లేదన్నారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులుగా వచ్చిన మీరు ప్రభుత్వంతో పోరాడి సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు..అలాగే మా రెగ్యులర్ సిబ్బంది మీద పెత్తనం చేయాలని చూస్తే ఒప్పుకునేది లేదన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో డాక్టర్లుగా చెప్పుకుంటూ , ఏ ఎన్ ఎం లు కేవలం పదో తరగతి మాత్రమే చదివారని మేము చాలా పెద్ద చదువులు చదివామని ప్రజల్లో చెప్పుకోవడం జరుగుతోందన్నారు.. కేవలం బీఎస్సీ నర్సింగ్ మాత్రమే చేశారన్న విషయం మరచిపోవద్దని గుర్తుచేశారు.. మరోసారి మా హెల్త్ రెగ్యులర్ స్టాఫ్ మీద నోరు జారితే మేము కూడా కఠినంగానే జవాబు ఇస్తామన్నారు.. ఏ ఎన్ ఎం స్టాయి నుండి అంచలంచెలుగా ప్రమోషన్ల తీసుకుని సూపర్వైజర్లుగా , సి హెచ్ ఓ లుగా ఉన్నామన్నారు..అనుభవంతో కూడిన ప్రమోషన్ల వస్తే మీరు బాధపడటం ఏంటని ప్రశ్నించారు..మరోసారి అవహేళనగా మాట్లాడితే ఊరుకునేది లేదని ఎం ఎల్ హెచ్ పీ లను హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉద్యోగుల సంఘం బద్వేలు తాలూకా జాయింట్ సెక్రటరీ సుధా ధీరావతి , ఏ ఎన్ ఎం లు నాగలక్ష్మీ, వసుంధర , లక్ష్మీ నారాయణమ్మ , సుబ్బనరసమ్మ ,శివకుమారి తదితరులు పాల్గొన్నారు..

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఆలయ చైర్మన్ బాణా నాగేశ్వర్ రెడ్డి



తాడిపత్రి (కదిలించే వార్త) మే 08: అనంతపురం జిల్లా తాడిపత్రి వాస్తవ్యులు మేడేపల్లి వారి ఆహ్వానం మేరకు అనంతపురం పట్టణంలోని కమ్మ భవన్ లో నూతన వధూవరులు పవిత్ర దిలీప్ కుమార్ల వివాహ రిసెప్షన్ కు హాజరై వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఆలయ చైర్మన్ బాణా నాగేశ్వర్ రెడ్డి.

## ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో కళాజాత బృందాల తో హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పై వీధి నాటకముల ద్వారా అవగాహన కార్యక్రమాలు



అనంతపురం (కదిలించే వార్త) మే 08:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశముల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో కళాజాత బృందాల తో హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పై వీధి నాటకముల ద్వారా అవగాహన కార్యక్రమాలు మే 8 నుండి 29 వరకు ( 20 రోజులు ) శ్రీ సత్య సాయి జిల్లాలో రెండు కళాజాత బృందాలతో హెచ్.ఐ.వి/ఎయిడ్స్, సుఖవ్యాధులు, రక్తదానం పై ప్రజల కు వీధి నాటకముల ద్వారా అవగాహన నిర్వహించడం జరుగుతుందని తెలియజేసారు. ఈ కార్యక్రమాన్ని డ్లతో డాక్టర్ తిప్పయ్య గారు, క్లస్టర్ ప్రోగ్రాం ఆఫీసర్ భాస్కర్ జెండా ఊపి ప్రారంభిచారు. ఈ కార్యక్రమం లో భాస్కర్ డాక్టర్ గాయత్రి , జన జాగృతి పి.యూ పెనుకొండ ప్రాజెక్ట్ మేనేజర్ ఆంజనేయులు , చైతన్య పి యూ ప్రాజెక్ట్ మేనేజర్ తిప్పేస్వామి, ఫోర్డ్ పి. యూ ప్రాజెక్ట్ మేనేజర్ అశ్వర్థ్ నారాయణ, యం. ఇ. ఏ అశోక్,ఏ. న్.యం హరిత,ఓ.ఆర్.డబ్ల్యూలు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు. తదుపరి కార్యక్రమం కొత్తచెరువు మండల కేంద్రం లోని ప్రధాన కూడలి నందు నిర్వహించడం జరిగింది.

## రెడ్ క్రాస్ ను బలోపేతం చేద్దాం....

### - ఎక్కడ ఏ విపత్తు సంభవించినా మేమున్నామంటూ స్వచ్ఛందంగా సేవలందించేది రెడ్ క్రాస్

### -రెడ్ క్రాస్ జిల్లా సెక్రెటరీ ఏ. సురేష్ కుమార్



కడప (కదిలించే వార్త) మే 08: ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కడప జిల్లా శాఖను అందరం సమన్వయంతో బలోపేతం చేద్దామని రెడ్ క్రాస్ జిల్లా సెక్రెటరీ, జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ ఏ. సురేష్ కుమార్ అన్నారు. ఈ మేరకు కడపలోని జిల్లా కార్యాలయంలో గురువారం ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా హాజరైన రెడ్ క్రాస్ సీనియర్ సభ్యులు జానమద్ది విజయభాస్కర్, శివారెడ్డి, డాక్టర్ శ్రీనివాసులు తదితరులతో కలిసి రెడ్ క్రాస్ వ్యవస్థాపకులు హెన్రీ డ్యునంట్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా సెక్రెటరీ మాట్లాడుతూ ఎక్కడో స్విట్జర్లాండ్ దేశంలో పుట్టిన హెన్రీ డ్యునంట్ ప్రస్తుతం చాలా దేశాల్లో వ్యవస్థను స్థాపించి ఎక్కడ ఏ విపత్తు సంభవించినా మేమున్నామంటూ స్వచ్ఛందంగా సేవలందించే విధంగా సంస్థను నెలకొల్పారన్నారు. అయితే ప్రస్తుతం ఆయన మన మధ్య లేకపోవడం బాధాకరమన్నారు. ఆయన గుర్తుగా జన్మదిన సందర్భంగా గురువారం ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం గా జరుపుకుంటున్నామన్నారు.ఇక జిల్లా బ్రాంచ్ విషయానికి వస్తే జిల్లా కలెక్టర్ గారు ప్రెసిడెంట్ గాను, డిస్టిక్ రెవెన్యూ ఆఫీసర్ స్పెషలాఫీసర్ గాను ఉన్నారని, వీరి సహకారంతో మనమందరం కలిసి జిల్లాలో మరిన్ని సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకొని సంస్థకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ముఖ్యంగా మొక్కలు నాటడం, ప్రథమ చికిత్స పైన శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం, రక్తదాన శిబిరాలు విరివిగా ఏర్పాటు చేసి పేదలకు అందించడం, ఉచిత మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయడం, జూనియర్ రెడ్ క్రాస్, యూత్ రెడ్ క్రాస్ లో విద్యార్థులను భాగస్వామ్యం చేసి వారి ద్వారా పలు కార్యక్రమాలను నిర్వహించాలని జిల్లా కోఆర్డినేటర్ కు పలు సూచనలు జారీ చేశారు. అనంతరం ఈ కార్యక్రమానికి హాజరైన పలువురు రెడ్ క్రాస్ సభ్యులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ యశస్విని, డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ సుధాకర్, సీనియర్ ల్యాబ్ టెక్నీషియన్ స్వరూపా రాణి, వైస్ పాట్రన్ జాలా ప్రభాకర్, సభ్యులు జేస్టాది వసంత్, విష్ణువర్ధన్, నాగ మల్లారెడ్డి, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో సుదర్శన చక్ర హోమం



కడప (కదిలించే వార్త) మే 08: కలియుగ అవతార మూర్తి జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి జీవసమాధి కాబడిన సుదినం సందర్భాన్ని పురస్కరించుకుని నగర మునిసిపల్ గ్రౌండ్ (శ్రీ అయ్యప్పస్వామి ఆలయం ప్రక్కన) వెలసిన శ్రీ గోవిందమాంబ సమేత శ్రీమద్విరాట్ వీరబ్రహ్మేం ఎ ద్రస్వాముల వారి ఆలయంలో గురువారం అత్యంత భక్తి శ్రద్ధలతో శ్రీ సుదర్శన చక్ర హోమం. నిర్వహించారు. ఆ ఆలయ కమిటీ అధ్యక్షులు ధనుంజయ అచారి ఆధ్వర్యంలో ఆలయంలో చేపట్టిన సుదర్శన చక్రహోమ కార్యక్రమ అధ్యంతం పవిత్రంగా సాగింది. అంతకుముందు తెల్లవారుజామున 5.30 స్వామివారికి సుప్రభాత సేవ మహా పంచామృతం పంచ కలశ స్థాపన పూజ నవగ్రహ శాంతిపూజ, తదుపరి 9 గంటలకు శ్రీ విశ్వకర్మ గాయత్రి శాంతి కర్మ పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి చేరుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు మధ్యాహ్నం భక్తులకు అన్న ప్రసాద వితరణ గావించారు.

## ఆర్టీటీని పేదలకు దూరం చేయడానికి కేంద్రం కుట్రలు చేస్తోంది

### నాల్గో రోజు రిలే దీక్షలో కన్వీనర్ సాకే హరి



అనంతపురం అర్బన్, (కదిలించే వార్త) మే 08: ఆర్టీటీని పేదలకు దూరం చేయాలనే కేంద్ర ప్రభుత్వం కుట్రలను ప్రజలు తిప్పి కొట్టాలని అఖిలపక్ష కమిటీ కన్వీనర్ సాకే హరి పిలుపునిచ్చారు. ఆర్టీటీ ఎఫ్ సీఆర్ఏ రెన్యువల్ చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో నాలుగో రోజు రిలే నిరాహార దీక్షలు కొనసాగాయి.ముఖ్య అతిథులుగా మాల ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సుగామంచి సురేష్ బాబు.న్యాయవాది గౌని నాగన్న,మాల సంక్షేమ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు కోట్ల గంగాధర్ విచ్చేసి మాట్లాడుతూ. ఆర్టీటీ ఉమ్మడి జిల్లాకు రావడం అదృష్టంగా భావించామని అయితే కేంద్ర ప్రభుత్వం పెడుతున్న ఇబ్బందులు చూస్తుంటే బాధ కలిగిస్తోందన్నారు.పేద ప్రజలను ఆదుకొని అభివృద్ధి పరచడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఆర్టీటీపై ఎందుకంత కక్ష అన్నారు. విదేశాల నుండి వస్తున్న నిధులను ఆపకుండా ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ జరిపి సేవలు పునరుద్ధరించేలా కేంద్రం చొరవ చూపాలన్నారు.ఆర్టీటీ చేసిన సేవలను ప్రజల్లోకి తీసుకెళ్లి అందరి భాగస్వామ్యంతో ఆర్టీటీని కాపాడుకోవాలన్నారు.అలాగే అఖిలపక్ష కమిటీ నాయకులు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి జిల్లా పర్యటనలో ఆర్టీటీపై కేంద్రం ప్రభుత్వం సరుతులను వెనక్కి తీసుకునే విధంగా మాట్లాడాలని కోరారు.ఆర్టీటీకి ఏర్పడిన అడ్డంకులను తొలగించుకోవడానికి ఎంతటి పోరాటాలకైనా సిద్ధపడతామన్నారు. కార్యక్రమంలో మాల మహానాడు అధ్యక్షులు ఓబులేసు.డిస్కవరీ అనిల్ కుమార్.ఫైట్ ఫర్ రైట్స్ అధ్యక్షులు కేపీ రాజు.దివ్యాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు షఫీ.జై భీమ్ సేన బికేస్ ఆనంద్.సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు సుగామంచి శ్రీనివాసులు.ఎమ్మార్పీఎస్ చిన్న ఆంజనేయులు.ఆశ్రయ అనాథాశ్రమం కృష్ణారెడ్డి.లెప్రసి సంఘం రామచంద్ర రెడ్డి.క్రిస్టియన్ మైనార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభాకర్. ఉరుముల సంఘం ఉరుముల రాము.కళాకారులు తరిమెల రాజు, వెంకటేష్. జేఏసీ నాయకులు భీమ్సేన రావు.సాకే గోవర్ధన్.రామకృష్ణ.నారాయణస్వామి.రాకెట్ల సూర్యనారాయణ పాల్గొన్నారు

## ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారి స్ఫూర్తితో కల్వర్ట్ ల నిర్మాణం





అనంతపురం అర్బన్,(కదిలించే వార్త) మే 08: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 4 విధానం ఆదర్శంతో, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్ఫూర్తితో 42వ డివిజన్ టిడిపి నాయకుడు ఓంకా రెడ్డి తన సొంత నిధులతో 42వ డివిజన్ షోరూమ్ వెనుక భాగం) నందు రెండు కల్వర్టులను నిర్మించడం జరిగింది. గత కొంతకాలంగా ఈ కల్వర్టులు



శిథిలావస్థకు చేరుకోవడంతో డివిజన్ ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. విద్యార్థులు, వయోవృద్ధులు రోడ్డు దాటడానికి కూడా అనేక ఇబ్బందులు పడేవారు. ఈ విషయం గమనించిన టిడిపి నాయకుడు ఓంకార్ రెడ్డి తన సొంత నిధులు 60 వేల రూపాయలతో పాత కల్వర్టుల స్థానంలో నూతనంగా రెండు కల్వర్టులను నిర్మించడం జరిగింది. ఈ సందర్భంగా ఓంకార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు %ా%4 విధానం ఆదర్శంతో, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్ఫూర్తితో తాను కల్వర్టుల నిర్మాణం చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 42 డివిజన్ బోయ రాము, భూత్ ఇన్చార్జులు రామాంజనేయులు, బోయ శ్రీనివాసులు, మెడికల్ బాబా, డిఎం భాష, చంద్రమౌళి నాయుడు డివిజన్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన పోతులయ్య కుటుంబానికి టిడిపి పార్టీ వారికి అండగా ఉంటుందని హామీ ఇచ్చిన బండారు శ్రావణి



నార్పల (కదిలించే వార్త) మే 08: నార్పల మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు పోతులయ్య అనారోగ్య కారణంగా మృతి చెందారు.



విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పోతులయ్య భౌతిక కాయానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మృతి చెందిన పోతులయ్య కుటుంబానికి టిడిపి పార్టీ వారికి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

## ఎర్రచందనం అక్రమ రవాణా కేసులో ఇద్దరు ముద్దాయిలకు 5 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష.

### ఒక్కొక్కరికి 6 లక్షల రూపాయల జరిమానా.

### తిరుపతి జిల్లా ఆర్ఎస్ఎస్, ఏ.డి.జె కోర్టు తీర్పు వెలువరింపు.




అన్నమయ్య జిల్లా (కదిలించే వార్త) మే 08: గుడ్ ట్రయల్ మానిటరింగ్ వ్యవస్థ బలోపేతం. అన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు ఐపియస్ గారి పర్యవేక్షణలో జిల్లా పోలీసులు ఎర్రచందనం అక్రమ రవాణా ముద్దాయిలకు కఠిన శిక్షల కై గట్టి చర్యలు చేపట్టారు. జరిగిన విషయం.. పీలేరు పోలీస్ స్టేషన్ పరిధిలోని జాండ్ల గ్రామం పచ్చారమాకులపల్లి తండా దగ్గర కారులో ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను అప్పటి పీలేరు పోలీస్ స్టేషన్ ఎస్ఐ బి.ఎన్. సురేష్ గారు 3/6/2019 వ తేదీన పట్టుకుని పీలేరు 432/2022 లో బాగంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా తదుపరి దర్యాప్తు అధికారిగా బాధ్యతలు చేపట్టిన పీలేరు యస్ఐ కృష్ణయ్య గారు సమగ్ర నివేదికను కోర్టుకు సమర్పించారు. సదరు నివేదికను తిరుపతి ఆర్ఎస్ఎస్ స్పెషల్ కోర్టు 432/2022 గా స్వీకరించి విచారణ జరిపి సదరు ముద్దాయిలకు శిక్ష విధించారు.

### ముద్దాయిల వివరాలు

బుక్కే అమరేష్ నాయక్, తండ్రి సుబ్బన్న నాయక్, రంగారెడ్డి కాలనీ మదనపల్లి టౌన్ అన్నమయ్య జిల్లా. . చెన్నూరు నిరంజన్, తండ్రి పెంచలయ్య, మోతీ నగర్ మదనపల్లి టౌన్ అన్నమయ్య జిల్లా. అన్ని కోణాల్లో విచారించిన ఆర్ఎస్ఎస్ ఏడిజె కోర్టు తిరుపతి జిల్లా అడిషనల్ న్యాయమూర్తి శ్రీ.ఏ.నరసింహమూర్తి పైన తెలిపిన ఇద్దరు ముద్దాయిలకు 5 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, ఒక్కొక్కరికి 6 లక్షల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. ముద్దాయిలకు శిక్ష పడటంలో కృషి చేసిన స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ. బాలకృష్ణమ నాయుడు, అప్పటి దర్యాప్తు పోలీసు అధికారులను. సాక్ష్యులను సమయానికి హాజరు కోర్టుకు పరిచిన, కోర్టు అనుసంధానం హెడ్ కానిస్టేబుల్ (1382) కె. శ్రీనివాసులను అన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీ. వి.విద్యాసాగర్ నాయుడు ఐపియస్ గారు అభినందించారు. ఎర్రచందనం అక్రమ రవాణా చేసే వారికి కోర్టు తీర్పు ఒక గుణపాఠం కావాలని జిల్లా ఎస్పీ శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు ఐపియస్ పేర్కొన్నారు.

## వివాహ మహోత్సవానికి హాజరైన ఉమామహేశ్వర నాయుడు





కళ్యాణదుర్గం (కదిలించే వార్త) మే 08: అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మున్సిపాలిటీ పరిధిలోని దొడగట్ట గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యురాలు కౌసల్య ఆహ్వానం మేరకు వారి కుమారుడు ఆదర్శ వెడ్స్ లక్ష్మీ శ్రావణి వివాహ వేడుకలకు కర్ణాటక ప్రాంతంలోనీ అలుకూరు శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం లో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కళ్యాణదుర్గం నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మాదినేని ఉమామహేశ్వర నాయుడు మరియు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడగట్ట నారాయణ జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి తలారి సత్తి, మాజీ వాల్మీకి డైరెక్టర్ పాలక్షి,మొద్దులు వెంకటేశులు,వేలూరు అనిల్, భరత్, అశోక్,వెంకటనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## పహల్గాం బాధిత మహిళలపై సోషల్ మీడియాలో ట్రోల్స్ చేస్తున్నవారిని శిక్షించాలి



అనంతపురం(కదిలించే వార్త) మే 08: అనంతపురం ఎన్జీ హెూమ్ లో పహల్గాం బాధిత మహిళలపై సోషల్ మీడియాలో ట్రోల్స్ చేస్తున్నవారిని శిక్షించాలని ఐద్వా రాష్ట్ర కోశాధికారి సావిత్రి డిమాండ్ చేశారు. కశ్మీర్ ఉగ్రదాడిలో ఆత్మీ యులను కోల్పోయిన హమాన్సీ నర్వాల్, ఆరతి మీనన్లపై సోషల్ మీడియాలో వికృత పోస్టులను ఆపాలని పలు మహిళ సంఘాలు డిమాండ్ చేశాయి. అఖిల భారత ప్రజాతంత్ర మహిళ సంఘం ఐద్వా ఆధ్వర్యంలో బుధవారం ఎన్జీఓ హెూమ్లో నిర్వహించిన సమావేశంలో ఐ ఎమ్ ఎమ్ మహబూబ్ బాషా మాట్లాడుతూ వికృత పోస్టింగ్లు ఆపాలన్నారు పహల్గం ఉగ్ర దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబ సభ్యులకు పార్టీలు అతీతంగా ప్రజా సంఘాలు అండగా ఉండాలన్నారు ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు మహిళ సంఘా లు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రా కేబినెట్ తీసుకున్న కీలక నిర్ణయాలు ఇవే..

ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన గురువారం సచివాలయంలో జరిగిన ఈ-క్యాబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖామాత్యులు కొలుసు పార్థసారధి మీడియాకు వెల్లడించారు.

### ఉగ్రవాదంపై ప్రధానమంత్రికి మద్దతు:

ఉగ్రవాదాన్ని అరికట్టేందుకు దేశ ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోదీ నేతృత్వంలో కొనసాగుతున్న ఆపరేషన్ సింధూర్‌కు మంత్రి మండలి సంఘీభావాన్ని ప్రకటించింది. సిందూర్ అనే పేరుతో అందరి సెంటిమెంట్‌ను టచ్ చేశారని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు పేర్లు పెట్టే సమయంలో అందరికీ దగ్గరయ్యేలా పేర్లు పెట్టాలని సీఎం చంద్రబాబు సూచించారు.

### అమృత్-2.0 పరిష్కారం:

రాష్ట్రంలోని పురపాలక సంస్థల్లో 281 పనులు కన్సెషనరీ హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (%జనూావీ%) కింద చేపట్టేందుకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. జలవనరుల శాఖలో “జలహారతి కార్పొరేషన్” పేరుతో ప్రత్యేక సంస్థను ఏర్పాటు చేస్తూ మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

# సీలింగ్ ఫ్యాన్ మొరాయిస్తోందా.. జెట్ స్పీడ్ లో తిరగాలంటే ఈ టిప్స్ ట్రై చేయండి



చలికాలంలో ఒక్క నెంబర్ ఫ్యాన్ స్పీడ్ కే చలి తట్టుకోలేం. అదే ఎండాకాలం వచ్చిందంటే ఫుల్ స్పీడ్ లో పెట్టినా గాలి ఆడదు. దీంతో సమ్మర్ సీజన్ మొత్తం చెమటలతోనే గడిచిపోతుంది. అయితే, ఈ సీలింగ్ ఫ్యాన్ ను ఒక్కసారి ముందే చెక్ చేసుకుంటే ఈ బాధలు తప్పుతాయి. మీ ఫ్యాన్ స్పీడ్ ను పెంచేందుకు ఈ టిప్స్ ట్రై చేస్తే సూపర్ ఫాస్ట్ గా తిరుగుతుంది. వేసవి వేడిలో సీలింగ్ ఫ్యాన్ నెమ్మదిగా తిరిగితే చల్లని గాలి అందక ఇబ్బంది పడతాం. అయితే, కొన్ని సులభమైన చిట్కాలతో ఫ్యాన్ వేగాన్ని పెంచి, గదిని చల్లగా మార్చవచ్చు. మీ ఫ్యాన్‌ను సూపర్ స్పీడ్‌తో తిరిగేలా చేసేయొచ్చు. అందుకు ఈ 8 టిప్స్ పనిచేస్తాయి. వీటిని సరిచేస్తే ఎంత పాత ఫ్యాన్ అయినా సూపర్ స్పీడ్ తో తిరగాల్సిందే. అవేంటో చూసేద్దాం..

ఫ్యాన్ శుభ్రం చేయడం

ఫ్యాన్ రెక్కలపై దుమ్ము, ధూళి పేరుకుపోతే గాలి ప్రవాహం తగ్గుతుంది. ఫలితంగా, ఫ్యాన్ నెమ్మదిగా తిరుగుతుంది. ఈ సమస్యను పరిష్కరించడానికి, ఫ్యాన్‌ను ఆపి, రెక్కలను తడి గుడ్డతో తుడవాలి. రెక్కల రెండు వైపులా శుభ్రం చేయడం ముఖ్యం. అలాగే, ఫ్యాన్ మోటార్ దగ్గర ఉండే బేరింగ్‌లను కూడా శుభ్రపరచాలి. దీనివల్ల రాపిడి తగ్గి, ఫ్యాన్ సాఫీగా తిరుగుతుంది. ప్రతి 15 రోజులకు ఒకసారి ఫ్యాన్‌ను శుభ్రం చేస్తే మంచి ఫలితాలు కనిపిస్తాయి.

కెపాసిటర్ పరిశీలన

సీలింగ్ ఫ్యాన్ వేగాన్ని నియంత్రించే ముఖ్యమైన భాగం కెపాసిటర్. ఇది మోటార్‌కు అవసరమైన శక్తిని అందిస్తుంది. కెపాసిటర్ పాడైతే, ఫ్యాన్ నెమ్మదిగా తిరుగుతుంది లేదా పూర్తిగా ఆగిపోతుంది. కెపాసిటర్ సమస్యను గుర్తించడానికి, ఫ్యాన్ హమ్ చేస్తుందా లేదా చేతితో రెక్కలను తిప్పాల్సి వస్తుందా అని చూడాలి. అలాంటి సంకేతాలు కనిపిస్తే, ఎలక్ట్రీషియన్ సహాయంతో కెపాసిటర్‌ను మార్చాలి. కొత్త కెపాసిటర్ కొనేటప్పుడు, పాత కెపాసిటర్‌తో సమానమైన వోల్టేజ్, కెపాసిటెన్స్ ఉన్నది ఎంచుకోవాలి.

బేరింగ్‌లకు లూబ్రికేషన్

ఫ్యాన్ మోటార్‌లోని బేరింగ్‌లు సాఫీగా తిరగడానికి సహాయపడతాయి. కాలక్రమేణా, ఈ బేరింగ్‌లు దుమ్ము, ధూళితో నిండి, రాపిడి పెరుగుతుంది. ఫలితంగా, ఫ్యాన్ వేగం తగ్గుతుంది. ఈ సమస్యను పరిష్కరించడానికి, బేరింగ్‌లను శుభ్రపరిచి, లూబ్రికేటింగ్ ఆయిల్ వేయాలి. లూబ్రికేషన్ వల్ల రాపిడి తగ్గి, ఫ్యాన్ వేగవంతంగా తిరుగుతుంది. అయితే, బేరింగ్‌లు పూర్తిగా దెబ్బతిన్నట్లయితే, వాటిని మార్చడం మంచిది.

వోల్టేజ్ సరిచూసుకోవడం

ఫ్యాన్ వేగం వోల్టేజ్‌పై ఆధారపడి ఉంటుంది. ఇంట్లో వోల్టేజ్ తక్కువగా ఉంటే, ఫ్యాన్ నెమ్మదిగా తిరుగుతుంది. ఈ సమస్యను పరిష్కరించడానికి, ఇంటి వైరింగ్‌ను ఎలక్ట్రీషియన్‌తో చెక్ చేయించాలి. అవసరమైతే, వోల్టేజ్ స్టెబిలైజర్ ఉపయోగించడం మంచిది. సరైన వోల్టేజ్ అందితే, ఫ్యాన్ గరిష్ట వేగంతో తిరుగుతుంది.

రిమోట్ కంట్రోల్ సమస్యలు

రిమోట్ కంట్రోల్ ఉన్న ఫ్యాన్‌లలో, రిమోట్ సిగ్నల్ ఇబ్బందులు లేదా బ్యాటరీ సమస్యల వల్ల వేగం తగ్గవచ్చు. రిమోట్ బ్యాటరీలను మార్చి, ఫ్యాన్‌కు ఎలాంటి అడ్డంకులు లేకుండా ఉపయోగించాలి. అలాగే, రిమోట్ సరిగ్గా పనిచేస్తుందో లేదో చెక్ చేయాలి. సమస్య కొనసాగితే, రిమోట్‌ను రీసెట్ చేయడం లేదా మార్చడం అవసరం.

మోటార్ సమస్యలు

ఫ్యాన్ మోటార్‌లో దుమ్ము, ధూళి చేరడం వల్ల కూడా వేగం తగ్గవచ్చు. మోటార్‌ను శుభ్రపరిచి, లూబ్రికేషన్ చేస్తే సమస్య తొలగవచ్చు. అయితే, మోటార్ పూర్తిగా దెబ్బతిన్నట్లయితే, దానిని మార్చడం లేదా కొత్త ఫ్యాన్ కొనడం మంచిది. మోటార్ పరిమాణం ఫ్యాన్ రెక్కలకు సరిపడినది కాకపోతే కూడా వేగం తగ్గుతుంది. అందుకే, ఫ్యాన్ కొనేటప్పుడు మోటార్ సామర్థ్యాన్ని చెక్ చేయాలి.

ఫ్యాన్ రెక్కల సమతుల్యత

ఫ్యాన్ రెక్కలు సమతుల్యంగా లేకపోతే, ఫ్యాన్ నెమ్మదిగా తిరుగుతుంది. రెక్కలు వంగిపోయాయా లేదా సరిగ్గా బిగించలేదా అని చూడాలి. అవసరమైతే, రెక్కలను సరిచేయడం లేదా మార్చడం మంచిది. సరైన పరిమాణంలో, బరువులో ఉన్న రెక్కలు ఫ్యాన్ వేగాన్ని పెంచుతాయి.

కొత్త ఫ్యాన్ కొనుగోలు

పై దశలన్నీ పాటించినా ఫ్యాన్ వేగం పెరగకపోతే, కొత్త ఫ్యాన్ కొనడం మంచిది. సాధారణంగా, సీలింగ్ ఫ్యాన్ 10-20 సంవత్సరాలు పనిచేస్తుంది. దాని జీవితకాలం ముగిస్తే, కొత్త ఫ్యాన్‌తో మంచి గాలి ప్రవాహాన్ని పొందవచ్చు. కొత్త ఫ్యాన్ కొనేటప్పుడు, గది పరిమాణానికి తగిన రెక్కల పరిమాణం, మోటార్ సామర్థ్యం, శక్తి సామర్థ్యం గలది ఎంచుకోవాలి.

## 11నెలల్లో 250కోట్లు రూపాయల

# సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం అందించారు

అది ముఖ్యమంత్రి చంద్రబాబుకి

పేదల ఆరోగ్యం పట్ల స్పందన

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీలో ఎమ్మెల్యే దగ్గుపాటి

11మందికి 13.34లక్షల రూపాయల

చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

అనంతకు 100టీఎంసీల నీరు తీసుకురావాలన్నదే

ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యం

గత ప్రభుత్వంలో హంద్రీనీవా ప్రాజెక్టు

కోసం తట్టెడు మట్టి తీసింది లేదు



అనంతపురం అర్బన్, **(కదిలించే వార్త) మే 08:** కేవలం 11నెలల్లో 250 కోట్ల రూపాయలు పేదల ఆరోగ్యం కోసం సీఎంఆర్ఎఫ్ ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు అందించిన సాయమని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. తన క్యాంప్ కార్యాలయంలో ఆయన ఇవాళ ఆయన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. మొత్తం 11మందికి 13.34 లక్షల రూపాయల చెక్కులను అందజేశారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు



ఎమ్మెల్యేకి, ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి గతంలో ఎప్పుడూ లేని విధంగా ఈ 11నెలల కాలంలోనే కోటిన్నర లక్షల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసినట్టు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పేదల ఆరోగ్యం విషయంలో చాలా ఉదారంగా స్పందిస్తున్నారని.. అందుకే ఇప్పటికే 250కోట్ల రూపాయల సీఎంఆర్ఎఫ్ కింద సాయం అందించారన్నారు. గత ప్రభుత్వంలో తమ పార్టీ వారికే సీఎంఆర్ఎఫ్ సాయం అరకొరగా ఉండేదన్నారు. అలాగే ఆరోగ్య శ్రీ బిల్లులు కూడా చెల్లించకుండా నిర్లక్ష్యం వహించారన్నారు. ఇప్పుడు ఆ బిల్లులన్నీ ముఖ్యమంత్రి చెల్లించి పేదలకు వైద్యం అందేలా చూస్తున్నారన్నారు. ఎవరికైనా అత్యవసర సమయాల్లో ఎల్ఓసీ ద్వారా కూడా సాయం చేస్తున్నారన్నారు. మరోవైపు ముఖ్యమంత్రి చంద్రబాబుకు అనంతపురం జిల్లా అంటే ప్రత్యేక అభిమానం అని అందుకే ప్రాజెక్టుల విషయంలో ప్రత్యేకంగా దృష్టి సారించారన్నారు. శుక్రవారం రోజు హంద్రీనీవా కాలువ వెడల్పు పనులను పరిశీలిస్తున్నట్టు చెప్పారు. గతంలో శ్రీశైలం నుంచి 50టీఎంసీలు నీరు వచ్చేదని ఇప్పుడు వంద టీఎంసీలు తీసుకురావాలని కాలువను డబుల్ చేస్తున్నారన్నారు. అలాగే జీడిపల్లి నుంచి లైనింగ్ చేస్తూ అన్ని ప్రాంతాలకు నీరు అందేలా చూస్తున్నారన్నారు. గత ఐదేళ్లలో హంద్రీనీవా ప్రాజెక్టు విషయంలో కనీసం తట్టెడు మట్టి కూడా ఎత్తలేదని దగ్గుపాటి విమర్శలు చేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే పింఛన్ల పెంపు, మెగా డీఎస్సీ, అన్న క్యాంటీన్ల ప్రారంభం వంటివి చేశారన్నారు. గాంధీ జయంతి లోపు అనంతపురంలోని డంపింగ్ యార్డులో చెత్త లేకుండా చేస్తామని.. అలాగే డంపింగ్ యార్డుకు స్థల సేకరణ కూడా పూర్తైందన్నారు. దాదాపు 3లక్షల టన్నుల చెత్త క్లియర్ చేయాల్సి ఉందన్నారు. మరువ వంక, నడిమి వంక ప్రొటెక్షన్ వాల్స్ నిర్మాణం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు కూడా త్వరలో ప్రారంభిస్తామన్నారు. అమృత్ స్కీం కింద 85కోట్ల పీఏబీఆర్ నుంచి తాగునీరు అందించే పనులు వేగంగా సాగుతున్నాయని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భవాని రవికుమార్, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, కార్పొరేటర్ బాలాంజనేయులు, పలు కార్పొరేషన్ డైరెక్టర్లు పోతుల లక్ష్మీనరసింహులు, పరమేశ్వర్, కొండన్న, మాజీ కార్పొరేటర్ వడ్డే సరళ, టిడిపి మైనారిటీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, దత్తాత్రేయాల కమిటీ చైర్మన్ రాయల్ మధు, మైనార్టీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి జేయం బాషా,బీసీ సెల్ నగర అధ్యక్షుడు గోపాల్ గౌడ్, టిడిపి నాయకులు నారాయణస్వామి యాదవ్, ఈడిగ నాగభూషణం టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### 1.పార్టీలకతీతంగా ముఖ్యమంత్రి చంద్రబాబు సాయం చేస్తున్నారు..మారుతి ప్రకాష్, అనంతపురం



రేపు ఆరోగ్యం బాగాలేక ఆపరేషన్ చేశారు. రూ. 2.82 లక్షల వరకు ఖర్చు వచ్చింది. ఇందు కోసం అప్పు చేశాను. గతంలో వైసిపి పార్టీ నగర అనంతపురం నగర యువజన అధ్యక్షుడిగా పనిచేశాను. ఇలాంటి సమయంలో నాకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా సహాయం అందుతుందని ఊహించలేదు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో గొప్ప హృదయంతో స్పందించి... నాకు రూ. 1.02 లక్షల రూపాయల సాయం సాయం చేశారు. అలాంటి పేదల విషయంలో పార్టీలు కూడా చూడకుండా సాయం చేస్తున్న దేవుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు. ఆయనకు ఎప్పటికీ రుణపడి ఉంటాం....

### 2.ముఖ్యమంత్రి సాయాన్ని జీవితంలో మరువలేం..రజియా, 5వ రోడ్డు

నా కుమారుడికి బోన్ ఇన్ఫెక్షన్ తో ఎంతో ఇబ్బందులు పడ్డాం. ఆరోగ్యశ్రీ వర్తించక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్సలు తీసుకున్నాం. ఇందుకు రూ.1.30లక్షలు ఖర్చైంది. అప్పులు చేశాం. ఇలాంటి సమయంలో సీఎంఆర్ఎఫ్ ద్వారా మాకు సాయం అందించారు. కష్టకాలంలో 55వేలు సాయం అందింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అందించిన ఈ సాయాన్ని ఎప్పటికీ మరువలేం. ఎమ్మెల్యే దగ్గుపాటికి కూడా మా కృతజ్ఞతలు.


### 3.మనసున్న వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబు.. భాగ్యలక్ష్మి

నా భర్త సూర్యప్రకాష్ కి హార్ట్ స్ట్రోక్ వచ్చింది. సమస్య చాలా కష్టంగా ఉందని చెప్పారు. బెంగళూరుకి తీసుకెళ్లాం. అక్కడ ఆపరేషన్ చేశారు. అయినా ఆయన చనిపోయారు. కానీ మాకు 4లక్షల రూపాయల వరకు ఖర్చు వచ్చింది. మా పిల్లలు ఆర్థికంగా ఇబ్బంది పడ్డారు. ఇలాంటి సమయంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ద్వారా సీఎంఆర్ఎఫ్ కోసం దరఖాస్తు చేశాం. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో మంచి మనసుతో స్పందించి.. రూ.1.41లక్షలు అందించారు. ఈ సాయాన్ని ఎప్పటికీ మరువలేం. ముఖ్యమంత్రి కి జీవితాంతం రుణపడి ఉంటాం.

### 4.సీఎం గారు మిమ్మల్ని ఎప్పటికీ మరువలేం.. నదీమ్, మున్నానగర్

మా నాన్న షేక్ రహీం గారికి బ్రెయిన్ ట్యూమర్ వచ్చింది. చాలా క్లిష్టమైన పరిస్థితుల్లో సర్జరీ చేశారు. అయినా మా నన్నని బ్రతికించుకోలేకపోయాం. ఇందుకోసం రూ.4.50లక్షలు ఖర్చైంది. చాలా అప్పులు చేశాం. ఇలాంటి పరిస్థితుల్లో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారి ద్వారా సీఎంఆర్ఎఫ్ కోసం దరఖాస్తు చేసుకున్నాం. ముఖ్యమంత్రి చంద్రబాబు గారు రూ.1.58లక్షలు అందించారు. ఆయన ఎంతో గొప్ప హృదయమున్న వ్యక్తి. పేదల ఆరోగ్యం విషయంలో ఆయన స్పందిస్తున్న తీరు చాలా బాగుంది. సీఎం గారిని ఎప్పటికీ మరువలేం.

### 5.ముఖ్యమంత్రి చంద్రబాబు చేయకుంటే అప్పుల్లో మునిగిపోయేవాడిని.. చీమల నగేష్



నా కుమారుడు చీమల రాఘవకు రోడ్డు ప్రమాదం జరిగింది. ప్రాణాపాయ స్థితిలో ఆసుపత్రిలో చేర్చాం. దాదాపు రూ.9.50లక్షలు ఖర్చైంది. ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వద్దకు వెళ్లాం. వెంటనే ఆయన స్పందించి.. సీఎంఆర్ఎఫ్ కోసం పంపించారు. చంద్రబాబు మా బాధల్ని అర్థం చేసుకుని.. రూ.3.17లక్షలు సాయం అందించారు. ఇంత సాయం చేస్తారని నేను ఊహించలేదు. ముఖ్యమంత్రి సాయం చేయకపోయి ఉంటే.. అప్పుల్లో ఉండేవాడిని. ఎప్పటికీ ఆయన రుణం తీర్చుకోలేను...

# జీవితాన్ని నాశనం చేసే ఒకే ఒక్క అలవాటు

## ఈ విషయాలపై సెల్ఫ్ కంట్రోల్ మీకుందా



సెల్ఫ్ కంట్రోల్ అనేది జీవితంలో అన్ని అంశాల్లో సమతుల్యతను తెస్తుంది. ఆరోగ్యం, మానసిక శాంతి, సామాజిక సంబంధాలు, విజయం కోసం కంట్రోల్ కీలకం. చిన్న మార్పులతో ఈ అలవాటును పెంపొందించుకోవడం దీర్ఘకాల సంతోషాన్ని అందిస్తుంది. ఒక్కసారి జీవితంపై ఈ పట్టు సాధించగలిగితే మీ లైఫ్ లో ఎన్నో మార్పులు చూడగలుగుతారు. ఇదే మీకు విజయాన్ని మరింత చేరువ చేస్తుంది. జీవితంలో ఆరోగ్యం, సంతోషం, విజయం సాధించడానికి అన్ని అంశాల్లో సెల్ఫ్ కంట్రోల్ అవసరమని నిపుణులు చెప్తున్నారు. నియంత్రణ లేని అలవాట్లు మీకుంటే అవి మీకు కొత్త సమస్యలను తెచ్చిపెడతాయని, సక్సెస్ నుంచి మరింత దూరం చేస్తాయని అంటున్నారు. మరి ఆ సెల్ఫ్ కంట్రోల్ పాటించాల్సిన విషయాలేంటో మీరూ తెలుసుకోండి.

### సెల్ఫ్ కంట్రోల్ ఎందుకు అవసరం..

సెల్ఫ్ కంట్రోల్ అంటే స్వీయ నియంత్రణ జీవన శైలిని సమతుల్యంగా ఉంచుతుంది. ఆహారం, వ్యాయామం, పని, వినోదం వంటి విషయాల్లో అతిగా చేయడం శారీరక, మానసిక ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. ఉదాహరణకు, అతిగా ఆహారం తీసుకోవడం ఊబకాయానికి, అతిగా పని చేయడం ఒత్తిడికి దారితీస్తుంది. ఏ విషయంలోనైనా కంట్రోల్‌తో ఉండటం దీర్ఘకాల శ్రేయస్సును అందిస్తుంది.

### శారీరక ఆరోగ్యంపై ప్రభావం

ఆహారంలో సెల్ఫ్ కంట్రోల్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. కేలరీలు, చక్కెర, కొవ్వు పదార్థాలను సమతుల్యంగా తీసుకోవడం బరువు నిర్వహణకు సహాయపడుతుంది. మద్యం, ధూమపానం వంటి అలవాట్లను నియంత్రించడం గుండె ఆరోగ్యం, కాలేయ పనితీరును కాపాడుతుంది. కంట్రోల్‌తో వ్యాయామం చేయడం శరీర దృఢత్వాన్ని పెంచుతుంది.

### మానసిక శాంతికి దోహదం

సెల్ఫ్ కంట్రోల్ మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది. అతిగా ఆలోచించడం, పని ఒత్తిడి, సామాజిక మాధ్యమ వినియోగం మనసును అలసిపోయేలా చేస్తాయి. సమయాన్ని సమర్థవంతంగా నిర్వహించడం, విశ్రాంతికి ప్రాధాన్యం ఇవ్వడం మానసిక స్థిరత్వాన్ని అందిస్తుంది. ధ్యానం, యోగా వంటి అభ్యాసాలు మనసును శాంతపరుస్తాయి.


### సామాజిక సంబంధాల్లో కంట్రోల్

మాటలు, ప్రవర్తనలో కంట్రోల్‌తో ఉండటం సంబంధాలను బలపరుస్తుంది. అతిగా విమర్శించడం, ఆగ్రహం చూపడం సంబంధాలను దెబ్బతీస్తుంది. ఓపిక, సానుభూతితో సమతుల్యంగా వ్యవహరించడం గౌరవాన్ని సంపాదిస్తుంది. ఇతరులతో సమయం గడపడంలో కూడా కంట్రోల్ అవసరం.

### ఆచరణలో తీసుకోవలసిన స్టెప్స్

సెల్ఫ్ కంట్రోల్‌ను అలవాటు చేసుకోవడానికి చిన్న దశలు వేయండి. ఆహార భాగాలను నియంత్రించండి. పని, విశ్రాంతి కోసం సమయం కేటాయించండి. రోజువారీ లక్ష్యాలను వాస్తవికంగా నిర్దేశించండి. అతిగా ఖర్చు చేయడం, సమయం వృథా చేయడం తగ్గించండి. కంట్రోల్‌తో జీవన శైలిని సమతుల్యం చేయండి.

## గ్యాస్ అసిడిటీతో ఇబ్బంది పడుతున్నారా ఉపశమనం కోసం ఈ యోగాసనాలు చేయండి



గ్యాస్, అసిడిటీ, మలబద్ధకం వంటి సమస్యలు ఈ రోజుల్లో చాలా సాధారణ ఆరోగ్య సమస్యలుగా మారాయి. దీనికి కారణం అనారోగ్యకరమైన జీవనశైలి, తప్పుడు ఆహారపు అలవాట్లు. అటువంటి పరిస్థితిలో కడుపు సంబంధిత సమస్యల నుంచి నివారణకు కొన్ని యోగా ఆసనాలు కూడా చేయవచ్చు. అవి ఏంటంటే.. నేటి బిజీ జీవనశైలిలో ప్రజలకు వ్యాయామం చేయడానికి చాలా తక్కువ సమయం దొరుకుతుంది. అంతేకాదు బయటి ఆహారం ఎక్కువగా తినడం, చెడు జీవనశైలి కారణంగా చాలా మందికి కడుపులో గ్యాస్, ఆమ్లత్వం లేదా మలబద్ధకం వంటి సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు. అటువంటి పరిస్థితిలో ఇటువంటి సమస్యల నుంచి బయటపడేందుకు బాధితులు రకరకాల మందులు తీసుకుంటారు. అనేక రకాల వంటింటి చిట్కాలను ట్రై చేస్తారు. అయితే ఎన్ని చేసినా కూడా ఒకొక్కసారి పెద్దగా ప్రభావం చూపించదు. మీరు కూడా ఈ కడుపు సంబంధిత సమస్యలతో బాధపడుతుంటే క్రమం తప్పకుండా యోగా సాధన చేయవచ్చు. ఇందుకు కొన్ని ఆసనాలు ఉన్నాయి.. వీటిని సాధన చేయడం వల్ల గ్యాస్, ఆమ్లత్వం, మలబద్ధకం వంటి సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. దీని గురించి యోగా నిపుణుల సలహా తెలుసుకుందాం. వజ్రాసనం, నౌకాసనం, అర్ధ మత్స్యేంద్రాసనం, పవనముక్తాసనం, భుజంగాసనం ద్వారా గ్యాస్, అసిడిటీ, మలబద్ధకం వంటి కడుపు సంబంధిత సమస్యల నుంచి ఉపశమనం పొందవచ్చని యోగా నిపుణుడు డాక్టర్ సంపూర్ణ తెలిపారు. మీరు ఈ యోగాసనాలను ప్రతిరోజూ ఉదయం ఖాళీ కడుపుతో క్రమం తప్పకుండా సాధన చేయాలి. కపాలభాతి, భస్త్రికా వంటి ప్రాణాయామం కూడా చాలా ప్రభావవంతంగా ఉంటాయి.

### పూర్వీకుల మేధస్సుకి చిహ్నం ఈ 8 శివాలయాలు.. ఒకే రేఖాంశంపై నిర్మాణం

**నౌకాసనం:** నౌకాసన చేయడానికి ముందుగా యోగా మ్యాట్ మీద మీ వీపుపై పడుకుని, మీ చేతులను మీ తొడల దగ్గర నేలపై ఉంచండి. శరీరాన్ని నిటారుగా .. వదులుగా ఉంచండి. దీని తరువాత శ్వాస తీసుకుంటూ, మీ తల, కాళ్ళు , మొత్తం శరీరాన్ని 30 నుండి 45 డిగ్రీల వరకు పైకి ఎత్తండి. శరీరాన్ని పడవ భంగిమలోకి తీసుకురావడానికి ప్రయత్నించండి. మీ పాదాల చీలమండలను మీ కళ్ళకు అనుగుణంగా తీసుకురండి. ఈ %ఎ%- ఆకారపు ఆకారంలో దాదాపు 20 నుంచి 30 సెకన్లు ఉండండి. నెమ్మదిగా గాలి వదిలి మీ సాధారణ స్థితికి తిరిగి చేరుకోండి.

**అర్ధ మత్స్యేంద్రాసనం:** అర్ధ మత్స్యేంద్రాసనము చేయడానికి ముందుగా యోగా మ్యాట్ మీద కూర్చోండి. దీని తరువాత కుడి కాలును వంచి, ఎడమ కాలు కింద ఉంచండి. దీని తరువాత ఎడమ కాలును వంచి కుడి కాలు వైపు ఉంచండి. కుడి చేతితో ఎడమ కాలు మోకాలిని పట్టుకుని, ఎడమ చేతిని వెనుకకు ఉంచాలి. మీ మెడను మీ ఎడమ భుజం వైపుకు వంచండి. ఈ స్థితిలో కొన్ని సెకన్ల పాటు ఉండి, ఆపై మరొక వైపు పునరావృతం చేయండి.

**వజ్రాసనము**: వజ్రాసనం జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. దీనిని చేయడానికి యోగా మ్యాట్ మీద మోకాళ్లపై కూర్చోండి. దీని తరువాత రెండు పాదాల బొటనవేళ్లను కలిపి, మడమలు పిరుదుల బయటి భాగాన్ని తాకే విధంగా కూర్చోవాలి. మెడ, వీపు, తలను నిటారుగా ఉంచండి. ఇప్పుడు మీ రెండు చేతులను మోకాళ్లపై ఉంచండి. సౌకర్యవంతమైన స్థితిలో కూర్చోండి. దీని తరువాత నెమ్మదిగా గాలి పీల్చుకుని, వదలండి. మొదట్లో ఈ స్థితిలో 15 నుంచి 20 నిమిషాలు కూర్చుని, క్రమంగా సమయాన్ని పెంచుకోండి.

**పవన్ముక్తాసనం:** పవనముక్తసనం జీర్ణక్రియను మెరుగుపరచడంలో కూడా సహాయపడుతుంది. గ్యాస్ సమస్య నుంచి ఉపశమనం కలిగిస్తుంది. ఈ యోగాసనం చేయడానికి యోగా మ్యాట్‌పై నేరుగా పడుకోండి. దీని తరువాత, శ్వాస తీసుకుంటూ కాళ్ళను 90 డిగ్రీల వరకు పెంచండి. ఇప్పుడు గాలి వదులుతూ మీ కాళ్ళను వంచండి. మీ మోకాళ్ళను మీ ఛాతీ వరకు తీసుకురావడానికి ప్రయత్నించండి. దీని తరువాత అరచేతితో మోకాళ్ళను పట్టుకోండి. దీని తరువాత మీ తల పైకెత్తి, మీ నుదిటిని మీ మోకాళ్లకు తాకండి. ఇప్పుడు సాధారణంగా శ్వాస తీసుకోండి. ఈ స్థితిలో కొన్ని సెకన్ల పాటు ఉన్న తర్వాత, మొదట తలను, తరువాత పాదాలను నేలపై ఉంచి తిరిగి మొదటి స్థానానికి వెళ్ళండి.

**భుజంగాసనము:** భుజంగాసనం జీర్ణక్రియకు ప్రయోజనకరంగా ఉండటమే కాదు కడుపు కొవ్వును తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. ఈ ఆసనం వేయడానికి యోగా మ్యాట్ బోర్లా పడుకొని రెండు కాళ్ళు దగ్గరగా ఉంచి నేలమీద ఆనించాలి. రెండు చేతులను ఛాతీకి దగ్గరగా నేలమీద ఉంచాలి. కొద్దిగా శ్వాస పీల్చి, తలపైకి ఎత్తి నడుమును వెనుకకు వీలైనంత వరకు వంచాలి.. ఆకాశం వైపు చూస్తున్నట్లుగా మీ మెడను వెనక్కి వంచండి. ఈ స్థితిలో కొన్ని సెకన్ల పాటు ఉండి, ఆపై నెమ్మదిగా మునుపటి స్థానానికి తిరిగి రండి.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur . ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell : 6303427710